PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 135 | విజయవాడ, ఆదివారం 17 డిసెంబర్ 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 17 December 2023 | Rs

ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

- రాష్ట్ర వ్యాప్తంగా సాల్జీకి ఘన నివాళి
- నేడు అంత్యక్రియలు

● లోపలి పేజీలో.. ●

6

భారత మహిళల రికార్డు

- ఇంగ్లండ్‌తో ఏకైక టెస్ట్‌లో 347 పరుగుల తేడాతో గెలుపు

విద్యుత్ సంస్థల్లో కొత్త సర్వీస్ రూల్స్

- పాత వివాదం మరోసారి తెరపైకి
- ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలు వర్తింపు
- ప్రభుత్వానికి సిపిడిసిఎల్ సిఎండి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ నియామకాల్లో కొత్త నిబంధనలు తీసుకురానున్నట్లు తెలిసింది. గతంలో పక్కన పెట్టిన నూతన సర్వీస్-2021 రూల్స్‌ను ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎపిసిపిడిసిఎల్) మరలా తెరపైకి తీసుకొచ్చింది. వీటికి ఆమోదం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల లేఖ రాసింది. కొత్త సర్వీస్ రూల్స్ ప్రకారమే నియామకాలు చేపట్టాలని లేఖలో పేర్కొంది. ఈ నిబంధనలు ఉద్యోగుల మధ్య విభేదాలు సృష్టించే విధంగా ఉన్నాయని, వేతనాలు తగ్గించేలా ప్రతిపాదనలు చేశారని విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు.

ఇప్పటి వరకు విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇతర నిబంధనలు విడిగా ఉన్నాయి. పిఆర్‌సి విద్యుత్ ఉద్యోగులకు నాలుగేళ్లకొక్కసారి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకొకసారి ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని నియమ, నిబంధనలతో పాటు వేతనాలూ వారికి వర్తించే విధంగా రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. అదే విధంగా పిఆర్‌సి ఇక నుంచి ఐదేళ్లకొకసారి వర్తింప జేసేలా నిబంధనలు తీసుకొచ్చింది. ప్రస్తుతం విద్యుత్ సంస్థల్లో డిప్లొమా అర్హతతో టెక్నీషియన్, జూనియర్ లైన్‌మెన్ పోస్టుల్లో 5వస్థాయిలో అభ్యర్థుల నియామకం జరుగుతోంది. ఏడేళ్ల తరువాత జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా వీరికి పదోన్నతి ఉంటుంది. ఈ పోస్టును ఇప్పుడు జూనియర్ ఇంజనీర్ గ్రేడ్-2 పేరుతో కారుణ్య నియామకం ద్వారా గానీ, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో గానీ నియమిస్తుంది. ఈ పోస్టులకు జూనియర్ ఇంజనీర్ గ్రేడ్-1 పదోన్నతి ఉంటుంది. అదేవిధంగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎఇఇ) పోస్టులను డిగ్రీ, బిటెక్ అభ్యర్థులతో నియామకం ఉంటుంది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్, ఎగ్జిక్యూటివ్ సూపరింటెండెంట్ చీఫ్ ఇంజనీర్లుగా పదోన్నతి పొందుతారు. కొత్త రూల్స్ ప్రకారం ఎఇఇ పోస్టులను అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్-2గా మార్చింది. పదోన్నతి ద్వారా వీరు అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్-1, మేనేజర్, జనరల్ మేనేజర్, చీఫ్ జనరల్ మేనేజర్లు అవుతారు. 2022 జనవరి 7వ తేదీన బాలినేని శ్రీనివాసరెడ్డి విద్యుత్ శాఖమంత్రిగా ఉన్న సమయంలో కృష్ణపట్నం ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంతో పాటు సర్వీస్ రూల్స్ అంశంపై కూడా విద్యుత్ ఉద్యోగుల జెఎసితో చర్చించారు. ఆ సమయంలోనే ఉద్యోగుల జెఎసి ఈ రూల్స్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. దీంతో బాలినేని కొత్త సర్వీస్ రూల్స్‌ను అమలు చేయొద్దని వీటిని పక్కన పెట్టాలని డిస్కంలకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పుడు వీటిని ఆమోదించాలని సిపిడిసిఎల్ ప్రభుత్వానికి లేఖ రాసింది.

ఇంజనీర్లను విభజించొద్దు: ఎపిఎస్ఈబిఎఇఇ

కొత్త రెగ్యులేషన్స్ ప్రవేశపెట్టి ఇంజనీర్లను విభజించి సమస్యలను సృష్టించాలని చూస్తే సహించబోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న పద్ధతిలోనే నియామకాలు జరపాలని ఎంవిఆర్ ఆర్‌టిపిపిలో శనివారం జరిగిన అసోసియేషన్ సమావేశం డిమాండ్ చేసింది. జెన్‌కోలో 450, డిస్కమ్‌లలో 400, డిస్కమ్‌లో 350 చొప్పున ఎఇఇ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని త్వరగా భర్తీ చేయాలని డిమాండ్ చేసింది.

మాల్టా నౌక హైజాకింగ్‌కు యత్నం

- అడ్డుకున్న భారత నావికాదళం

న్యూఢిల్లీ : అరేబియా సముద్రంలో 18మంది సిబ్బందితో ప్రయాణిస్తున్న మాల్టా నౌకను హైజాక్ చేయడానికి జరిగిన ప్రయత్నాన్ని భారత నావికాదళం శనివారం అడ్డుకుంది. ఆ ప్రాంతంలో నిఘా కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న సముద్ర జలాల నావికాదళ గస్తీ బృందం మెరుపు వేగంతో స్పందించింది. గస్తీ కార్యకలాపాల్లో నిమగ్నమై అడెన్ జలసంధిలో మోహరించిన యుద్ధ నౌకను వెంటనే రంగంలోకి దింపి మాల్టా నౌక ఎంవి రూయెన్ ఎక్కడుందో కనుగొని, సహాయపడింది. సాయం కావాలంటూ మాల్టా నౌక నుండి అందిన విజ్ఞప్తితో భారత నావికాదళం వేగంగా స్పందించి వారిని కాపాడింది. 14వ తేదీన హైజాకింగ్ ప్రయత్నం జరిగింది. 15న భారత నావికా దళం తన బలగాలను సంఘటన జరిగిన ప్రాంతానికి పంపిందని అధికారులు తెలిపారు. నావికాదళానికి చెందిన విమానం హైజాక్ అయిన నౌకపై తిరుగుతూ ఆ నౌక కదలికల ను ఎప్పటికప్పుడు కనిపెడుతోందని, ప్రస్తుతం ఆ నౌక సోమాలియా తీర ప్రాంతం దిశగా వెళుతోందని పేర్కొంది. ఒక్కసారిగా తలెత్తిన పరిస్థితికి భారత నావికాదళం అత్యంత వేగంగా స్పందించిందని నావికాదళ ప్రతినిధి తెలిపారు. అంతర్జాతీయ భాగస్వాములు, మిత్రదేశాలతో కలిసి ఈ ప్రాంత భద్రతకు హామీ కల్పిస్తూ భారత నావికాదళం తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని సంబంధిత అధికారి తెలిపారు.

అనంతపురంలో వేప ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా?

వి శ్రీనివాసరావు ప్రశ్న

ప్రజాశక్తి- అరకులోయ రూరల్ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా? అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు ఆందోళనలు, సమ్మెల బాటపట్టినా సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి నిర్బంధం ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. శనివారం అరకులోయలోని గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్లే అంగన్‌వాడీలు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఐదు రోజులుగా వారు సమ్మె చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం, రాష్ట్రంలో నిధులు లేవని చెప్పి తప్పించుకోవడం సరికాదని చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఈ ప్రభుత్వానికీ తగిన గుణపాఠం తప్పదన్నారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచకుండా చర్చలు ఎవరి కోసమని ప్రశ్నించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు, వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు పూనుకోవడం తగదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్న చర్యలు మానుకోవాలన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన వెంటనే అంగన్‌వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి ఉంటే, సమ్మె వరకూ పరిస్థితి వచ్చేది కాదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. సమ్మెకు దిగిన తరువాత 'సమ్మె చేయకండి... ఎన్నికల తరువాత ఆలోచిద్దాం' అని చెప్పడం సరికాదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కంటే జీతం ఎక్కువ ఇస్తామని ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీనే నేడు అంగన్‌వాడీలు నెరవేర్చాలని అడుగుతున్నారని, గొంతెమ్మ కోరికలేవీ కోరడం లేదని వివరించారు. గత ప్రభుత్వం పెంచిన వేతనాలను ఈ ప్రభుత్వం పెంచినట్టు గొప్పలు చెప్పడం తగదని పేర్కొన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు తలుచుకుంటే ఈ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదన్న విషయం గుర్తెరగాలన్నారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగులు ధర్నాలు, సమ్మెలకు వెళ్లకముందే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జిఒ నెంబర్ 3పై మౌనం ఎందుకు?

జిఒ నెంబర్ 3పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఆ జిఒ రద్దుతో గిరిజన ప్రాంత నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. తుపాను కారణంగా గిరిజన ప్రాంతంలో వరి, రాజ్మా, రాగులు, సామలు, వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీనిపై గ్రామాల్లో అధికారులు సర్వే చేసి అంచనా కట్టి పంట నష్టపరిహారం ఇవ్వాల్సి ఉన్నా ఆ ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం దారుణమన్నారు. ఏజెన్సీలో స్పెషల్ డిఎస్‌సి తీస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ఒక్క నోటిఫికేషనూ ఇవ్వలేదన్నారు. దీంతో, డిగ్రీ, పిజిలు, బిఇడి చదివిన లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కరువైందని తెలిపారు. మాతృభాష వలంటీర్లకు ఐదు వేల రూపాయలు ఇచ్చి వారితో వెట్టి చాకిరీ చేయించుకున్నారన్నారు. తక్షణమే వారిని పర్మినెంట్ చేసి ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు, హైవే రోడ్డు నిర్మాణం వల్ల గిరిజనుల భూములకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. గ్రామ సభల తీర్మానం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదానీని, కాంట్రాక్టర్లను పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, అనంతగిరి జడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు, నాయకులు చిన్నయ్యపడాల్, వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మహేష్ కుమవత్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

పార్లమెంట్ ఘటనలో ఆరో నిందితుడు అరెస్టు

న్యూఢిల్లీ : పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం కేసులో సహ కుట్రదారుడు, ఆరో నిందితుడైన మహేష్ కుమవత్‌ను ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. మైసూరు, గురుగావ్, ఢిల్లీల్లో నిందితుడు పలు సమావేశాల్లో పాల్గొన్నాడని, తమ డిమాండ్లు నెరవేరేలా చూసేందుకు పార్లమెంట్‌లో అరాచకత్వాన్ని సృష్టించేందుకు రెండేళ్లుగా కుట్ర పన్నుతున్నాడని పోలీసులు ఆరోపించారు. ఘటనలో ఉపయోగించిన ఎలక్ట్రానిక్ పరికరాలను ధ్వంసం చేశారని తెలిపారు. అదనపు సెషన్స్ న్యాయమూర్తి (ప్రత్యేక న్యాయమూర్తి ఎన్ఐఎ) హర్‌దీప్ కౌర్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అఖండ్ ప్రతాప్ సింగ్ ఈ వాదనలు చేశారు. మహేష్‌ను 15 రోజుల కస్టడీకి కోరగా, కోర్టు ఏడు రోజులు రిమాండ్‌కు పంపింది. రాజధాని నుండి పారిపోయిన లలిత్ ఝాకు మహేష్, ఆయన కజిన్ కైలాష్ ఆశ్రయం ఇచ్చారని పోలీసులు తెలిపారు.

ఆరోగ్యశ్రీ కోసం ఇంటింటికి మహిళా పోలీసులు!

- 18న కార్డుల పంపిణీ ప్రారంభించనున్న సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నూతన కార్డులను మంజూరు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం , దీనికోసం గ్రామ, వార్డు సచివాలయాల్లోని మహిళా పోలీసులను ఇంటింటికి పంపాలని నిర్ణయించింది. ఆరోగ్య సిబ్బందితో కలిసి వారు ఇంటింటికి వెళ్లనున్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ బ్రోచర్లను పంపిణీ చేయడం, నూతన లబ్ధిదారులను గుర్తించడం, కొత్త కార్డులను ఇవ్వడంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష గురించి అవగాహన కల్పించనున్నారు. దిశ యాప్ తరహాలో రూపొందించిన ఆరోగ్యశ్రీ యాప్‌ను కూడా ఇంటిలో ఒకరి మొబైల్ నెంబర్‌కు డౌన్‌లోడ్ చేయాల్సిఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే కొత్త కార్డులనుకూడా జారీ చేయాలని నిర్ణయించింది. ఇంటింటికి వెడుతున్న మహిళాపోలీసులు వీటిపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఇంటి యజమాని ఇకెవైసి తీసుకునే బాధ్యతను వాలంటీర్లకు అప్పగించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల గురించి కూడా వీరు ప్రచారం చేయనున్నారు. నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేది మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్‌బికె భవన్‌లలో ప్రత్యేకంగా స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు లబ్ధిదారులను సమీకరించాలని ప్రభుత్వం పేర్కొంది. అదేవిధంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించింది. స్థానిక శాసనసభ్యులు 19 వ తేది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఒకటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 01.01.2024 నుంచి కొనసాగించాలని, వారంలో మండలానికి ఒక వారంలో ఆరోగ్య శిభిరాలు నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొంది. గ్రామాలు, వార్డుల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించడం 6నెలల వ్యవధిలోనే పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య శిబిరాలు ఏ గ్రామంలో ఏర్పాటు చేయాలనుకుంటే ఆయా గ్రామ వార్డు సచివాలయానికి మూడు రోజులు ముందు సమాచారాన్ని ప్రభుత్వం పంపనుంది. గ్రామ పంచాయతీ సెక్రటరీలు వీటి నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించనున్నారు.

ప్రార్థనా స్థలాల పునరుద్ధరణ ఇలాగేనా?

- మణిపూర్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : హింసాకాండలో ధ్వంసమైన ప్రార్థనా స్థలాల పునరుద్ధరణలో మణిపూర్ ప్రభుత్వ అలసత్వంపై సుప్రీం సీరియస్ అయింది. వాటి పునరుద్ధరణకు ఏం చర్యలు తీసుకున్నారో జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ ముందు చెప్పాలని ఆదేశించింది. ఘర్షణల సమయంలో నాశనమైన లేదా ధ్వంసమైన ప్రార్థనా స్థలాలను గుర్తించామని చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్‌కు ప్రభుత్వం తెలిపింది. మతంతో సంబంధం లేకుండా దెబ్బతిన్న అన్ని ప్రార్థనా స్థలాల వివరాలను రెండు వారాల్లో కమిటీకి అందజేయాలని బెంచ్ ప్రభుత్వాన్ని శుక్రవారం కోరింది. మెయితి క్రిస్టియన్ చర్చిల కౌన్సిల్ తరపున హఫీజా అమ్మది మాట్లాడుతూ, క్రిస్మస్‌కు క్రైస్తవులందరూ చర్చిల వేడుకల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మణిపూర్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించాలని కోరారు. రిలీఫ్ కేంప్‌ల్లో వుండే వారు క్రిస్మస్ సంబరాల్లో పాల్గొనేలా చూస్తామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యాభాటి కోర్టుకు హామీ ఇచ్చారు.

మీడియాపై అదాని, అంబాని గుత్తాధిపత్యం

- అంతకంతకూ పెట్టుబడుల విస్తరణ
- తాజాగా 'ఐఎఎన్ఎస్' అదాని వశం
- డిస్నీ ఇండియా కొనుగోలుకు అంబాని కసరత్తు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితులుగా పేరొందిన అదానీ గ్రూపు అధినేత గౌతమ్, రిలయన్స్ గ్రూపు సంస్థల అధినేత ముకేష్ అంబానీ ప్రసార మాధ్యమాలు, మీడియా రంగాలపై పట్టు బిగిస్తున్నారు. జాతీయ స్థాయి వార్తా సంస్థలను, వార్తా ఏజెన్సీలను, వినోద పరిశ్రమలనూ ఒక్కొటొక్కటిగా స్వాధీనం చేసుకుంటూ గుత్తాధిపత్యం సాగిస్తున్నారు. తాజాగా ఐఎఎన్ఎస్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ న్యూస్ ఎజెన్సీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసి అదానీ గ్రూపు స్వాధీనం చేసుకుంది. ఇదే విషయాన్ని అదాని ఎంటర్‌ప్రైజెస్ శనివారం రెగ్యులేటరీ సంస్థలకు వెల్లడించింది. గతేడాది మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియాను కొనుగోలు చేసి మీడియా రంగంలోకి ప్రవేశించిన అదాని.. ఇటీవల ఎన్‌డిటివిని ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎన్‌డిటివిలోని 65 శాతం మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. ఇప్పుడు అదాని గ్రూపు సంస్థల్లో ఒక్కటైన ఎఎంజి మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా ఐఎఎన్ఎస్‌లో 50.5 శాతం వాటాను కొనుగోలు చేసింది. కాగా.. ఎంత మొత్తానికి ఈ వాటాను స్వాధీనం చేసుకున్నారనేది వెల్లడించకపోవడం గమనార్హం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐఎఎన్ఎస్ ఆదాయం రూ.11.86 కోట్లుగా నమోదయ్యింది.

మరోవైపు డిస్నీ ఇండియాను స్వాధీనం చేసుకోవడానికి ముకేష్ అంబానికి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ వేగంగా కసరత్తు చేస్తోంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, డిస్నీ హాట్‌స్టార్ ఇండియా సంస్థల విలీనంపై వచ్చే ఏడాది జనవరి నాటికీ ప్రకటన వెలువడే వీలుంది. ఒప్పందం ఖరారు అయితే డీస్నిలో రిలయన్స్ వాటా 51 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం డిస్నీకి చెందిన స్టార్ ఇండియాకు 77 న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్లు ఉండగా..వయాకామ్‌కు 38 ఛానళ్లు ఉన్నాయి. డిస్నీకి డిస్నీ హాట్‌స్టార్, రిలయన్స్‌కు జియో సినిమా స్ట్రీమింగ్ వేదికలు ఉన్న విషయం తెలిసిందే.

అవార్డు విజేతలతో డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజలకు మరింత చేరువ కండి

- పోలీసులకు డిజిపి పిలుపు
- డిస్క్ అవార్డుల ప్రదానం
- డిజిపి రాజేంద్రనాద్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మరింతగా ప్రజలకు చేరువ కావాలని డిజిపి రాజేంద్రనాద్ రెడ్డి పోలీసులకు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన శాంతిభద్రతల విభాగంలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీసులకు డిస్క్ అవార్డులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డులు మరింత మెరుగైన సేవలందించేందుకు దోహదపడతాయని చెప్పారు. గత ఏడాది జూన్ నుండి ప్రవేశపెట్టిన శిక్షల ఆధారిత పోలీస్ విధానం సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి యూనిట్ అధికారి అత్యంత ముఖ్యమైన ఐదు లేక ఆరు కేసులును స్వయంగా పర్యవేక్షించాలని, కోర్టుల్లో జరుగుతున్న విచారణకు కూడా బాధ్యత వహించాల్సిఉందని చెప్పారు. ఫలితంగా గత సంవత్సరం గుర్తించిన 165 కేసుల్లో నూరుశాతం శిక్షలు పడినట్లు చెప్పారు. అవినీతి నిరోదక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, అక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటిలిజెన్స్, ఏపిఎస్‌పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే వారికి కూడా డిస్క్ అవార్డులను అందిస్తామని చెప్పారు. తాజా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 65 మందికి డిజిపి అవార్డులను అందచేశారు. 15 మంది ఎస్పీలకు గోల్డ్ మెడల్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐసిఎస్‌ల వరకు సిల్వర్ మెడల్, 5 మంది డిఎస్పీలు, ఏఎస్ఐలకు బ్రోంజ్ మెడల్‌ను అందచేశారు.

స్టీల్‌ప్లాంట్ బొగ్గు కొనుగోలులో అవకతవకలు

- సిబిఐతో విచారణ జరపాలి : సిపిఎం

● లోపలి పేజీలో.. ●

మళ్లీ మెట్రో రైలు 'రాజకీయం'!

- నష్ట అంచనాల్లేకుండా జనవరిలో శంకుస్థాపనా?
- మొత్తం ప్రాజెక్టు విలువ రూ.14,309 కోట్లు

తక్షణమే మద్దతు ధరల చట్టం

- ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ డిమాండ్
- సమగ్ర పంటల బీమా అమలు చేయాలి
- రెండో రోజు కొనసాగిన సమావేశాలు

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో మాట్లాడుతున్న ఎఐకెఎస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తక్షణమే పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని ఎఐకెఎస్ జాతాయ కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. కర్నూలులోని ఎన్.శంకరయ్య నగర్ వేదికగా జరుగుతున్న కౌన్సిల్ సమావేశాలు రెండవరోజైన శనివారం మొత్తం నాలుగు తీర్మానాలను ఆమోదించారు. మద్దతు ధరల చట్టంతో పాటు, సమగ్ర పంటల బీమా అమలు చేయాలని, ఎరువులపై రాయితీలు కొనసాగించాలని, విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలని ఈ తీర్మానాలలో కౌన్సిల్ డిమాండ్ చేసింది. సమావేశంలో చర్చల వివరాలను ఎఐకెఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు టి.సాగర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మోడీ ప్రభుత్వ హయంలో ఇప్పటివరకు లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా రుణమాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ విముక్తి చట్టం తేవాలని సమావేశం డిమాండ్ చేసినట్లు తెలిపారు. విద్యుత్ సవరణ బిల్లులో భాగంగా ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడుతున్నారని, విద్యుత్ సవరణ బిల్లు ప్రజలందరికీ నష్టమేనని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తుపానులు, అడవి జంతువులు, కరువుల వల్ల పంటలు నష్టపోతున్నాయని చెప్పారు. ఈ వైపరీత్యాల నుండి ఆదుకునే పేరిట అమలులోకి తీసుకువచ్చిన పిఎం ఫసల్ బీమా యోజన కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేలా, రైతులకు నష్టం తెచ్చేలా ఉందని అన్నారు. రైతులకు ఉపయోగకరమైన పంటల బీమా చట్టాన్ని

మిగతా 2లో

వైసిపి పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

- శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం గత నాలుగున్నరేళ్ల పాలనలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్ విమర్శించారు. 'నాడు-నేడు' పేరుతో పాఠశాలల్ని ప్రయోగశాలలుగా మార్చారని వాపోయారు. పాఠశాలల విలీనం తదితర కారణాలతో 7.85 లక్షల విద్యార్థుల్ని విద్యకు గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 5 వేలుగా ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలను 9,600కు పెంచారని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రోత్సాహక పురస్కారాలు ఇవ్వడం నిలిపివేశారని తెలిపారు. కేంద్ర ఉన్నత విద్యాశాఖ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రంలోని విద్యాసంస్థల ప్రమాణాలు దిగజారాయని పేర్కొన్నారు. ట్యాబ్‌ల ముసుగులో రూ.221 కోట్లు, చిక్కీల కొనుగోళ్లల్లో రూ.200 కోట్లు దోచేశారని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలను వైసిపి కేంద్రాలుగా మార్చారని విమర్శించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

మూడు రాజధానుల పేరుతో 'అమరావతి ధ్వంసం'

- మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర రాజధాని అమరావతిని వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేసి నాలుగేళ్లు అయ్యిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది? అనే ప్రశ్నకు సమాధానం లేకుండా చేసి..రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవ్వులపాల్జేశారని ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతిని పూర్తిచేయకుండా మూడు రాజధానులంటూ రాష్ట్రం పరువు తీశారని తీవ్రంగా విమర్శించారు.

యోగేష్ గుప్తా బెయిల్ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపి టిడ్కో) అవకతవకలకు సంబంధించి తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితుడు యోగేష్ గుప్తా కోరగా, హైకోర్టు నిరాకరించింది. టిడ్కో కుంభకోణంపై ఇప్పటి వరకు కేసు నమోదు కానప్పుడు బెయిల్ ఎలా ఇస్తామని ప్రశ్నించింది. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం ఏమిటని అడిగింది. బెయిల్ మంజూరు చేయలేమని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు శుక్రవారం తీర్పు చెప్పారు. పిటిషన్‌ను డిస్మిస్ చేశారు.

ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

• రాష్ట్ర వ్యాప్తంగా సాబ్జీకి ఘన నివాళి • సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీల శ్రద్ధాంజలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికనేత ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతికి యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నివాళులర్పించారు. సమ్మె శిబిరాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అల్లూరి జిల్లా అరకులోయలోని ఆదివాసీ గిరిజన సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళ్లర్పించారు. సాబ్జీ మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర పాల్గొన్నారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోని పలుచోట్ల సాబ్జీ సంతాప సభలు జరిగాయి. పలుచోట్ల అంగన్‌వాడీలు శ్రద్ధాంజలి ఘటించారు.

కాకినాడ సుందరయ్య భవనంలో నిర్వహించిన సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు పాల్గొని, మాట్లాడారు. మండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల, కార్మికుల వాణిని సాబ్జీ బలంగా వినిపించారన్నారు. యుటిఎఫ్ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సాబ్జీ చిత్రపటానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్నాడు జిల్లా పెద్దకొరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నివాళులర్పించారు. ఏలూరులోని స్థానిక పవర్‌పేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. సాబ్జీ జీవితాన్ని, ఉద్యమాల్లో ఆయన చేసిన కృషిని, ఆయన లేని లోటుని వివరిస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగరాజు

సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు

పాట పాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. ఉద్యమబాటలో నడుస్తూ సాబ్జీ తన తుదిశ్వాస వదలడం అందరి హృదయాలను కలచివేసిందన్నారు. ఆగిరిపల్లి, భీమడోలు, చింతలపూడి, ద్వారకా తిరుమల, పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల సిపిఎం, యుటిఎఫ్ ఆధ్వర్యాన సంతాప సభలు నిర్వహించారు. అంగన్‌వాడీలు తమ సమ్మె శిబిరాల వద్ద కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు.

తిరుపతిలో అంగన్‌వాడీ కార్యకర్తలు నివాళులు అర్పించారు. నెల్లూరు జిల్లాలో యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలిపారు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సాబ్జీ చిత్ర పటానికి నివాళులర్పించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు, బేతంచెర్ల, ఆత్మకూరు, నంద్యాల, ఆళ్లగడ్డలోని అంగన్‌వాడీ దీక్షా శిబిరాల వద్ద సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు సంఘాల ఆధ్వర్యంలో నివాళుల ర్పించారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సాబ్జీ చిత్రపటానికి జోహార్లు అర్పించారు.

సిఐటియు రాష్ట్ర కమిటీ నివాళి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి సిఐటియు రాష్ట్ర కమిటీ ఘన నివాళులర్పించింది. యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నాడు సాబ్జీ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.

ఉపాధ్యాయ, ప్రజా ఉద్యమాల్లో సాబ్జి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, ఆఫీస్ బేరర్లు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ, పి అజయ్‌కుమార్, కెఆర్‌కె మూర్తి, కె ఉమామహేశ్వరరావు, ఆర్‌వి నర్సింహారావు, దయ రమాదేవి, నర్సింహులు, అంజి, ఎన్ వీణ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ బొగ్గు కొనుగోలులో అవకతవకలు

- సిబిఐతో విచారణ జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో తాజాగా జరిగిన బొగ్గు కొనుగోలు వ్యవహారంలో రూ.వందల కోట్లు అవకతవకలు చోటుచేసుకున్నాయని, వీటిపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ చేత విచారణ చేయించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. విశాఖలోని ఎన్‌పిఆర్ భవన్‌లో సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్‌తో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. స్టీల్ యాజమాన్యం అంతర్జాతీయంగా టెండర్లు పిలిచి ఏటా 2.7 లక్షల మెట్రిక్ టన్నుల కొకింగ్ కోల్‌ను కొనుగోలు చేసేదన్నారు. ప్రస్తుతం ఈ పద్ధతికి స్వస్తిపలికి ఆల్ప్స్ (ఎఎల్‌పిఎస్), మహీంద్ర స్ట్రిప్స్, మరో రెండు కంపెనీలను తెరమీదకు తీసుకొచ్చి రూ.వందల కోట్లు గోల్‌మాల్ చేశారని విమర్శించారు. ఈ బోగస్ కంపెనీల ద్వారా లక్షల టన్నుల నాసిరకం కొకింగ్ కోల్‌ను అత్యధిక ధరకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న కొకింగ్ కోల్ ధర కన్నా 30 శాతం అధికంగా ధర చెల్లిస్తూ దిగుమతి చేసుకుంటున్నారని, ఈ సంస్థల ద్వారా సరఫరా అయిన కోల్ నాసిరకమైందని ప్లాంట్‌లో ఉన్న క్వాలిటీ కంట్రోల్, థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా వాటిని లెక్కచేయకుండా కొనుగోలు చేశారని తెలిపారు. రూ.800 కోట్ల ఈ వ్యాపారంలో రూ.200 కోట్లు నేరుగా ప్రయివేటు సంస్థలకు చెల్లింపులు చేశారని, మిగతా రూ.600 కోట్లకు సంబంధించి తక్కువ ధరకు బొగ్గుకు బదులుగా స్టీల్‌ను ఆయా సంస్థలకు ప్లాంట్ యాజమాన్యం సరఫరా చేస్తుందని అన్నారు.

ఈ స్టీల్‌ను తిరిగి ఆ సంస్థలు అత్యధిక ధరలకు కంపెనీలకు అమ్ముకుంటాయని, తద్వారా ప్లాంట్‌కు కోట్ల రూపాయల నష్టం తెచ్చి దెబ్బతీయాలనే కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టర్ కమర్షియల్ ఆధ్వర్యాన జరగాల్సిన ఈ వ్యవహారాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్‌కు బాధ్యతలు ఇచ్చేసి స్టీల్‌యాజమాన్యం భారీ అవినీతికి తెరతీసిందన్నారు. రెండేళ్లుగా బ్లాస్ట్ ఫర్నేస్ 3ను నిలిపివేసి ఉత్పత్తికి తీవ్ర నష్టం చేస్తున్నా కేంద్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం సమగ్ర దర్యాప్తు చేయించని పక్షంలో తమ పార్టీ ఈ కుంభకోణంపై సిబిఐ, విజిలెన్స్‌కు నేరుగా ఫిర్యాదులు చేయనుందని తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సత్యానంద్

'ఉక్కు' ధూం ధాం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు గాజువాకలో తలపెట్టిన ఉక్కు ధూంధాం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సినీరంగ ప్రముఖులు సత్యానంద్ శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యానంద్ మాట్లాడుతూ కళాకారులు, నటులు, రచయితలు అందరూ ఒకే వేదికపై ఇలా గళమెత్తడం అభినందనీయమన్నారు. జానపద కళారూపాలు, డప్పులు, కోలాటాలు, తప్పెట గుళ్ళు, విచిత్ర వేషాలు, ఏకపాత్రాభినయాలు, డ్యాన్సులతో సాగే ఈ ధూంధాంను జయప్రదం చేయాలని కోరారు. ఉక్కు పరిరక్షణ పోరాటంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.చంటి, సీనియర్ నాయకులు వై.అప్పారావు పాల్గొన్నారు. ధూంధాం పూర్తి వివరాల కోసం 9100550706 నెంబర్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

పట్టుదలతో విజయం సాధించాలి

• గ్రూప్ 1 అభ్యర్థులకు ఐఆర్ఎస్ రామకృష్ణ సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నవారు పట్టుదలతో విజయం సాధించాలని స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్‌శాఖ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. హరప్పన్ సివిల్ సొసైటీ సహకారంతో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్, కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం ఆధ్వర్యాన శనివారం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా మెటీరియల్ పంపిణీ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విద్య, ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలకు హాజరవ్వాలని సూచించారు. తన అనుభవాలను పంచుకున్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పుస్తకాల అధ్యయనంతో పాటు పత్రికల్లో వచ్చే సంపాదకీయాలను తప్పకుండా చదవాలన్నారు. సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్స్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారందరూ విజయం సాధించాలని కోరారు. జిఆర్‌కె పోలవరం కళాసమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఉద్యోగాలు సాధించాలని, సేవా దృక్పథంతో ఉండాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా పనిచేస్తూ కెవిపిఎస్ ఇలాంటి బహుముఖ కార్యక్రమాలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత రాజ్యాంగం, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కరిస్టు బిళ్లా సంజీవయ్య, కంచర్ల అంబేద్కర్, సిద్ధార్థ ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ మన్నం రాజారావు, నాయకులు జి నటరాజు, కండెల్లి సురేంద్ర, లంకలపల్లి రజనీష్‌బాబు, నాగరాజు, నారాయణరెడ్డి, అంకమ్మరాజు, మాన్విషిణి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్1 అభ్యర్థులకు మెటీరియల్ అందజేస్తున్న రామకృష్ణ, లక్ష్మణరావు, తదితరులు

ఉద్యమ నేత సాబ్జీకి నేడు అంత్యక్రియలు

- ప్రజల సందర్శనార్థం ఏలూరు ఇండోర్‌స్టేడియంలో భౌతికకాయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ప్రజా ఉద్యమనేత షేక్ సాబ్జీ భౌతికకాయానికి ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం ఏలూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఉండి మండలం చెరుకువాడ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదంలో సాబ్జీ మృతిచెందిన విషయం విదితమే. భీమవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని ఏలూరు ఆశ్రం ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. సాబ్జీ కుమార్తె ఆసిఫా అమెరికా నుంచి ఆదివారం ఉదయం రానుండటంతో అంత్యక్రియలకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేశారు. ఉదయం పదిగంటలకు ఆశ్రం ఆస్పత్రి నుంచి నేరుగా సాబ్జీ భౌతికకాయాన్ని ఏలూరులోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయానికి తరలిస్తారు. అక్కడ కొద్దిసేపు ఉంచి, అనంతరం ప్రజల సందర్శనార్థం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియానికి తీసుకెళ్తారు. అంతిమ వీడ్కోలులో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటు సిపిఎం నాయకులు, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కె.లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమణ్యం, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, సిఐటియు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు పలు ప్రజాసంఘాలకు చెందిన నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించనున్నారు. సాయంత్రం మూడు గంటలకు సంతాపసభ నిర్వహించనున్నారు. ప్రభుత్వ లాంఛనలతో అంత్యక్రియలు నిర్వహించాలని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ఉత్తర్వులు జారీచేయడంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

ఫీజు కట్టలేదని గెంటివేత

- నెల్లూరులో నర్సింగ్ కాలేజీ విద్యార్థినుల ఆందోళన

ప్రజాశక్తి-కావలి (నెల్లూరు)

కాలేజీ ఫీజులు కట్టలేదని విద్యార్థినులను బయటకు గెంటివేసిన ఘటన శనివారం నెల్లూరు జిల్లా కావలిలోని శ్రీ సాయి నర్సింగ్ కళాశాలలో చోటుచేసుకుంది. దీంతో విద్యార్థులు కాలేజీ ముందు ఆందోళన చేపట్టారు. విద్యార్థినులు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 50 మంది విద్యార్థినులు జిఎన్‌ఎం ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే స్కాలర్‌షిప్‌తో మాకు పనిలేదని కాలేజీ, హాస్టల్ ఫీజులు కడితేనే ఉండాలని, లేకుంటే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని 30 మంది విద్యార్థినులను బయటకు తరిమేశారు. కాలేజీలో చేర్చుకునే ముందు ఒక రకంగా, ఇప్పుడు ఒక రకంగా చెప్పి యాజమాన్యం తమను వేధిస్తోందని విద్యార్థినులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నపళంగా మమ్మల్ని గెంటేస్తే తమ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. జనవరిలో ఎగ్జామ్స్ ఉన్నాయని, ఎగ్జామ్ ఫీజు కడతామన్నా యాజమాన్యం కట్టించుకోకుండా బయటికి పంపించడంతో కాలేజీ ముందు విద్యార్థులు నిరసనకు దిగారు. సమాచారం తెలుసుకున్న అధికారులు యాజమాన్యంతో మాట్లాడారు. విద్యార్థినుల నుంచి పరీక్ష ఫీజు కట్టించుకోవాలని, వారికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ప్రభుత్వానికి తాము తెలియజేస్తామని అధికారులు యాజమాన్యానికి నచ్చచెప్పండంతో అందుకు వారు అంగీకరించారు. దీంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

ఇఎల్ సరెండర్‌పై సందిగ్ధం

- సచివాలయ ఉద్యోగుల్లో చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఎర్నడ్ లీవ్స్(ఇఎల్స్) సరెండర్ చేసే అంశంపై సందిగ్ధం కొనసాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి 30 ఇఎల్స్ ఉండనుండగా అందులో15 సెలవులు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది, మిగిలిన 15 సెలవులు సరెండర్ చేసి నగదు తీసుకునే అవకాశం ఉద్యోగులకు ఉంది. సరెండర్ చేయకుండా నిల్వ చేసుకుంటే ఉద్యోగ విరమణ సమయంలో ఆ మేరకు నగదు తీసుకోవచ్చు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులనే చెబుతున్నప్పటికీ ఇంతవరకు ఈ అవకాశం కల్పించకపోవడం చర్చనీయాంశంగా మారింది. వీరు రెగ్యులరై రెండేళ్లు అవుతున్న సంగతి తెలిసిందే. అయినా ఇఎల్స్‌ను సరెండర్ చేసే అవకాశాన్ని ఇవ్వకపోవడాన్ని తప్పుపడుతున్నారు. ఇప్పటి వరకు డిడిఓ లాగిన్‌లో ఆప్షన్ ఎనేబుల్ చేయని విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. తమకు రావాల్సిన ఆర్థిక అంశాలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని, అదే సమయంలో తమపై పనిభారం మోపుతోందని అంటున్నారు. ఇప్పటికే బిఎల్‌ఓ బాధ్యతలు అదనంగా అప్పగించారని, అది చాలదన్నట్లు ఇప్పుడు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను చూడమంటున్నారని చెబుతున్నారు. నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఇవ్వని విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్లు ఇప్పట్లో లేనట్లేనా?

గ్రామ, వార్డు సచివాలయశాఖలో కీలకంగా వ్యవహరించే వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్లు ప్రశ్నార్థకంగా మారాయి. సచివాలయాల్లో పనిచేసే కొన్ని విభాగాలకు ప్రమోషన్ ఛానెల్ తీసుకొచ్చిన ప్రభుత్వం వెల్ఫేర్ అసిస్టెంట్ల విషయంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుందో అర్థంకావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న కౌన్సిల్ కమిటీ సభ్యులు

పోరాడి పరిష్కరించుకుంటున్నాం

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యుల ఉద్యమానుభవాలు

ప్రజాశక్తి- కర్నూలు, అనంతపురం ప్రతినిధులు

పోరాటాలతో ముందుకు సాగుతున్నామని పలు రాష్ట్రాలకు చెందిన ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. రైతుల సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరించుకుంటున్నామని చెప్పారు. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా పలు రాష్ట్రాల ఎఐకెఎస్ కౌన్సిల్ సభ్యులు తమ ఉద్యమానుభవాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు.

మూడు చారిత్రాత్మక పోరాటాలు

మహారాష్ట్రలో మూడు చారిత్రాత్మక పోరాటాలు 2016 నుంచి సాగాయి. వీటి ద్వారా రైతులు ఫలితాలు సాధించగలిగారు. ఇది వారిలో స్ఫూర్తినివ్వడమే కాకుండా సమస్యలపై సమిష్టిగా కదలాలన్న విశ్వాసాన్ని కల్పించింది. మహారాష్ట్రలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న సమయంలో రైతుల రుణాలు మాఫీ చేయాలని, కనీస మద్దతు ధర కల్పించాలని, గిరిజనులకు హక్కు పట్టాలివ్వాలన్న ప్రధాన డిమాండ్లపై 2018లో నాసిక్ నుంచి ముంబయికి లాంగ్‌మార్చు నిర్వహించాం. ఇందులో పెద్ద ఎత్తున రైతులు భాగస్వాములై ప్రభుత్వం ముందు తమ డిమాండ్లను ఉంచారు. ఈ పోరాటానికి దేశ ప్రజల మద్దతు కూడా పెద్ద ఎత్తున లభించింది. దీంతో, ప్రభుత్వం ముందుకొచ్చి చర్చలు జరిపింది. ఇదే డిమాండ్లపై మరోమారు లాంగ్‌మార్చు చేపట్టగా ప్రభుత్వం దిగొచ్చి రూ.24 వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. గిరిజనులు హక్కు పట్టాలను ఈ పోరాటం ద్వారా పొందగలిగారు. తాజాగా పాల ధరలపైనా రైతు ఉద్యమం రాష్ట్రంలో నడుస్తోంది. పాడి రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. అంతర్జాతీయం ధర పెరిగినప్పుడు కంపెనీలు ఆ ధరలు చెల్లించడం లేదు. పడిపోయినప్పుడు మాత్రం ధరను అమాంతం తగ్గించేస్తున్నాయి. దీంతో, రైతులు నష్టపోతున్నారు. దీనిపై రైతులు ఇప్పుడు ఆందోళన చేపట్టారు. ధర తగ్గినప్పుడు ప్రభుత్వం రైతులకు ఇన్‌సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీనికోసం అకోల్ నుంచి లోని వరకు 70 కిలోమీటర్ల పాదయాత్ర ఇటీవల నిర్వహించారు. 70 కిలోమీటర్లు సాగిన ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు. దీనికి ప్రభుత్వం కొంత వరకు దిగొచ్చింది. ధర స్థిరీకరణపై పోరాడుతున్న రైతులతో చర్చలు జరుపుతోంది. డిమాండ్లను అంగీకరించే దిశగా సానుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. మూడు ప్రధాన పోరాటాల ద్వారా అక్కడి రైతులు విజయాలను అందుకున్నట్టు అవుతుంది. ఈ మూడు ఉదాహరణలు రైతులు సమిష్టిగా పోరాడితే సమస్యలకు పరిష్కరించుకునేందుకు వీలుంటుందని చాటి చెబుతున్నాయి.

- డాక్టర్ అజిత్ నౌలే,
మహారాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి

రైతులకు అండగా ఎల్‌డిఎఫ్

ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల కంటే భిన్నంగా రైతులకు అండగా నిలుస్తున్నది కేరళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం. రైతు ప్రభుత్వమని మాటల్లో కాకుండా చేతల్లో చూపుతోంది. ఇది చేస్తూనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతులకు మరింత మేలు చేయాలని అక్కడి రైతు సంఘంగా మేము కోరుతున్నాం. వరి ధాన్యానికి కిలోకు రూ.21.20 మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కిలోకు రూ.28.20 చెల్లించి సేకరిస్తోంది. కిలో వరి ధాన్యంపై ఏడు రూపాయలకుపైగా అదనంగా ఇస్తోంది. అయితే, ఇది చాలదు. రూ.30లు కనీస మద్దతు ధర వరికి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి రైతు సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నాం. పాడి రైతులకు కూడా కేరళ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పట్టణ ప్రాంతాల్లోని పాడి రైతులకు ఏడాదికి రూ.34 వేల అదనంగా చెల్లిస్తోంది. దీన్ని గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలని కోరుతున్నాం. పాడి రైతును కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం కిందకు తీసుకొచ్చి వేతనం చెల్లించాలని కోరుతున్నాం. పాడి ఉంటే దాన్ని చూసుకోవడానికి ఒక మనిషి అవసరమవుతాడు కాబట్టి ఆ రైతుకు పనిదినం కింద కూలి చెల్లించాలని సూచిస్తున్నాం. కేరళలో అత్యధికంగా పండే పంట రబ్బరు. మన దేశ ఉత్పత్తిలో ఇక్కడే 85 శాతం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌తో ధర ముడిపడి ఉంది. ధరలో నిలకడలేదు. ధర పడిపోయినప్పుడు కొంతవరకు ఆదుకునే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం వరి, కొబ్బరికి కొంతవరకైనా ఇన్సెంటివ్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

-వల్సిన్ పలోనీ,
కేరళ కర్షక సంఘం కార్యదర్శి

పంటల బీమాపై పెద్ద పోరాటం నడుస్తోంది

పంటల బీమాపై పెద్ద ఎత్తున పోరాటాలు నడుస్తున్నాయి. బీమా కంపెనీలు రైతులతో ప్రీమియం కట్టించుకుంటున్నాయి. కానీ, పరిహారం ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. గతేడాది ఇదే రకంగా ప్రయత్నిస్తే పోరాడాము. మళ్లీ నాలుగు మాసాలుగా సుదీర్ఘ పోరాటం నడుస్తోంది. వేలాది మంది రైతులు ఈ పోరాటంలో భాగస్వాములై ఉన్నారు. దీంతో, కంపెనీలు, అధికార యంత్రాంగం దిగిరాక తప్పలేదు. బకాయిపడిన బీమాను చెల్లిస్తామని హామీ ఇచ్చాయి. అది సాధించుకునే వరకు ఈ పోరాటం ఆగదు. విద్యుత్, నీటి పారుదల సమస్యలపైనా రైతు సంఘం ఆధ్వర్యాన సుదీర్ఘ పోరాటాలు రాష్ట్రంలో నడుస్తున్నాయి. దీనికి రైతుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. తద్వారా ప్రజా పునాదిని పెంచుకో గలిగాం. అసెంబ్లీ ఎన్నికల్లో 16 చోట్ల రైతు సంఘం నాయకులు పోటీ చేశారు. అంతకు మునుపు రెండు చోట్ల రైతు సంఘం నాయకులు ఎమ్మెల్యేగానూ గెలుపొందారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా మంచి ఓట్లే వచ్చినప్పటికీ విజయం సాధించలేకపోయాం. రెండు చోట్ల స్వల్ప ఓట్లతో రైతు సంఘం నాయకులు ఓటమి చెందారు. పోరాటాల్లో రైతులు భాగస్వామ్యులవుతుండడమే కాకుండా మద్దతూ ఇస్తున్నారు. అంతకుమునుపు చేసిన పోరాటాల ఫలితంగానే విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు వెనుకడుగు వేశాయి.

- చగన్‌లాల్ చౌదరి,
రాజస్థాన్ రైతు సంఘం కార్యదర్శి

తక్షణమే మద్దతు ధరల చట్టం

(మొదటిపేజీ తరువాయి)

తేవాలని సమావేశంలో తీర్మానించామని చెప్పారు.

సహజవనరులు కార్పొరేట్లకా...!

2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇవ్వాల్సిన భూములు ఇవ్వకుండా అటవీ సంరక్షణ చట్టానికి తూట్లు పొడిచేలా కేంద్రం వ్యవహరిస్తోంద న్నారు. సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టానికి వ్యతిరేకంగా అన్ని సంఘాలతో కలిసి పోరాడాలని నిర్ణయించామని చెప్పారు. ఎగుమతులు, దిగుమతుల విషయంలో రైతాంగానికి ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. కేంద్రం తన వైఖరి మార్చుకోకపోతే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ మేరకు రాజకీయ నిర్ణయం తీసుకునేలా రైతులను సన్నద్ధం చేస్తామని, దీనికోసం సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ సమావేశంలో 29 రాష్ట్రాల కౌన్సిల్ కమిటీ సభ్యులు మాట్లాడారని, కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎలా రైతులకు నష్టం చేస్తున్నాయో, వాటిపై ఎలా పోరాడుతున్నారో వివరించారని తెలిపారు. ఎరువుల ధరలు నాలుగున్నర రెట్లు పెంచుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అశాస్త్రీయంగా వెనకేసుకువస్తున్న గో ఆధారిత వ్యవసాయాన్ని అమలులోకి తెచ్చేందుకే ధరలు పెంచుతున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోవడం ఖాయమన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం లాక్కునే ప్రయత్నానికి కౌన్సిల్ తీవ్ర వ్యతిరేకత తెలియజేసిందన్నారు. పతంజలి, అదానీ ద్వారా పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని ప్రభుత్వం చెబుతోందని, అది దేశానికి నష్టమని కౌన్సిల్ అభిప్రాయపడిందని చెప్పారు. పాడి రైతులకు ఇస్తామన్న బోనస్ ఇవ్వకపోగా, పాల సేకరణ పేరుతో ప్రయివేటు కంపెనీలకు కేంద్రాలను లీజుకు ఇస్తున్నారన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దానిపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కరువు మండలాలను తక్కువగా ప్రకటించారని, ప్రకటించిన మండలాల్లోనూ కరువు సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని పంటలకూ ఎకరాకు రూ.6,800 నష్టపరిహారం ఇవ్వాలనడం సరైంది కాదని తెలిపారు. ఈ విషయంపై ఈ నెల 21న రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన సచివాలయాలు, మండల స్థాయిల్లో ఆందోళనలు చేపట్టనున్నామని, ఈ ధర్నాల్లో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

ఎయిర్ పోర్ట్‌లో శ్రీవాణి టికెట్స్ నిలిపివేత

ప్రజాశక్తి- తిరుమల

రేణిగుంట విమానాశ్రయంలోని శ్రీవాణి (శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం) దర్శన టికెట్ కౌంటర్ మార్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది. డిసెంబరు 16 నుంచి తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో టికెట్ల జారీ చేయ నున్నట్లు తెలిపింది. దేశ విదేశాల నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే విమాన ప్రయాణికుల సౌకర్యార్థం రేణిగుంట విమానాశ్రయంలో ప్రతి రోజు 100 ఆఫ్‌లైన్ శ్రీవాణి టికెట్లను టిటిడి జారీ చేస్తోంది. విమానాశ్రయంలో శ్రీవాణి టికెట్ల జారీకి అనుమతి లేని కారణంగా డిసెంబరు 16 నుంచి తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో జారీ చేయనున్నారు. ప్రతిరోజు 100 టికెట్లను బోర్డింగ్ పాస్‌తో యధావిధిగా శ్రీవాణి దర్శన ఆఫ్‌లైన్ టికెట్లను ఇవ్వడం జరుగుతుందని టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది.

వడ్డేశ్వరంలో ఓటు కోసం నాగేంద్రబాబు దరఖాస్తు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదెల నాగేంద్రబాబు శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లి ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ సచివాలయంలో కొత్త ఓటు చేర్పింపు కోసం ఫారం -6 దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తన ఓటును రద్దు చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో ఓటు కోసం దరఖాస్తు చేశారు. నాగబాబు ఇచ్చిన ఇంటి చిరునామాలో డోర్ నెంబర్ విచారణ చేయగా, ఆ ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో బిఎల్ఓ ఆ ఇంటి పక్కన ఉన్న ఇంటి వారికి సమాచారం ఇచ్చి, కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న నాగబాబును తమ వద్ద హాజరు కావాలని నోటీసు ఇచ్చారు.

ఎన్నికల విధులకు 982 మంది !

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల నిర్వహణకోసం తాత్కాలిక పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అధ్వర్యంలో పనిచేసేందుకు మొత్తం 982 మందిని నియమించనున్నారు. మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎన్నికల విధులకు అవసరమయ్యే సిబ్బంది నియామకానికి సంబంధించి ఇప్పటికే సాధారణ పరిపాలనశాఖ (ఎన్నికలు) ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. గత శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ ఈ విషయం చర్చించి జిఎడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు వెలువడేవీలుంది.

మళ్లీ మెట్రో రైలు 'రాజకీయం'!

- నష్ట అంచనాల్లేకుండా జనవరిలో శంకుస్థాపనా?
- మొత్తం ప్రాజెక్టు విలువ రూ.14,309 కోట్లు
- 20:20 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది
- 60 శాతం బిడ్డింగ్ దక్కించుకున్న సంస్థదే!
- కేంద్ర సహకారంపై అనుమానాలు
- రాష్ట్రంపై మరింత ఆర్థిక భారం

విశాఖలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ కార్యాలయం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

2024 ఎన్నికలు రానుండడంతో విశాఖ మెట్రో రైలు ప్రతిపాదనను కేంద్ర, రాష్ట్ర పాలకులు మళ్లీ తెరపైకి తెచ్చారు. అయితే, ఇది తెల్లఏనుగు అని, ప్రభుత్వాల ఖజానాలను మింగుతుందని అధికారంలోకి రాక ముందు ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయనే తాజా కేబినెట్ సమావేశంలో ఇదే ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 2017లో విశాఖ మెట్రో రైలు 144 కిలోమీటర్లకయ్యే ఖర్చు రూ.35 వేల కోట్లుగా అంచనా వేశారు. డిపిఆర్‌లో ఎస్సెల్ ఇన్‌ఫ్రా కన్సార్టియంకు అప్పగించాలని నాటి ప్రభుత్వం చూసింది. నిర్మాణం ప్రారంభమైతే ఎక్కడెక్కడ భవనాలు, ప్రాంతాలకు నష్టం కలుగనుందో ఇంతవరకూ ఎలాంటి అంచనాలు, నివేదికలూ లేవని రైల్వే, ఎంఎల్‌టిఎన్ ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. దీనిపై ఇంత ఖర్చా? అంత నష్టమా? అంటూ 2019లో అధికారంలో వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం 2020 డిసెంబరు 30న దీన్ని రద్దు చేసింది. తాజాగా విశాఖ మెట్రోకు రూ.14,309 కోట్లతో ప్రతిపాదనను జగన్ ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంట్లో, చెరో 20 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని పేర్కొంది.

కేంద్రం సాయం చేస్తుందా?

కేంద్రం వాటా రూ.2,861 కోట్లు కాగా, 60 శాతం అంటే రూ.8,585 కోట్లు మేర పిపిపిలోకి ప్రభుత్వం వెళ్లనుంది. అమరావతి నిర్మాణానికే ఒక్క రూపాయి కూడా సాయం అందించని, రైల్వే జోన్ విషయాన్ని కూడా సాగదీస్తూ వస్తున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ మెట్రోకు సహకరిస్తుందా? అంటూ మెట్రో రైలు నిర్మాణంలో కీలకపాత్ర పోషించగల, గతంలో మెట్రో ప్రాజెక్టు భేటీల్లో పాల్గొన్న రైల్వే నిపుణులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ నుంచి మెట్రో రైల్ లైను వెళు_న్నప్పుడు కింద ఉన్న భవనాలకు జరిగే నష్టం, పగుళ్లు వంటివి ఎలా నివారిస్తారన్న అంచనాలు సైతం ఇంతవరకూ డిపిఆర్‌లో లేవని వీరు చెబుతున్నారు.

మరోవైపు మూడు రాజధానుల వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉంది. సుమారు రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ఏ ప్రయివేట్ సంస్థ ముందుకొస్తుంది. ఒకవేళ పిపిపిలో ఏదో ఒక బిడ్డరు వచ్చినా మెట్రో ధరల మోత మోగించకుండా ఉంటారా? అన్నవి సమాధానం లేని ప్రశ్నలుగా మిగిలిపోతాయి. వాస్తవానికి మెట్రో ప్రాజెక్టు పూర్తికి ఎనిమిదేళ్లు కనీస సమయం పడుతుంది. 2024 ఎన్నికల్లో రాజకీయ లబ్ధికే జగన్ ప్రభుత్వం కేంద్రంతో కూడబలుక్కుని మెట్రో రైలంటూ ఎన్నికల కూత పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విశాఖకు మెట్రో అర్హత లేదా?

ఏనాడో విశాఖలో మెట్రో లైన్లు పడాలి అంటూ రైల్వే ఇంజనీరింగ్, సాంకేతిక నిపుణులు తాజాగా చెబుతున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా అర్బన్ సిటీల్లో జన సాంద్రత పెరుగుతున్న క్రమంలో ట్రాఫిక్ భారం నుంచి బయటపడేందుకు నగరంలోని ఒక చివర నుంచి మరో చివరకు కనెక్టివిటీ ఇచ్చేందుకు మెట్రోల అవసరం ఉంటుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. విశాఖకు కూడా ఆ అవసరం ఉందన్నది మెట్రో, రైల్వే నిపుణులు చెబుతున్నారు.

ప్రస్తుత విశాఖ నగరంలో 27 లక్షల జనాభా ఉంది. తాజా మెట్రో నిర్మాణ ప్రతిపాదనలు ఉన్న శివారు ప్రాంతాలతో కలిపితే 41 లక్షలు జనాభా ఉంటుంది. స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్‌కు 34.40 కిలోమీటర్లు, 29 స్టేషన్లుగా, గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసుకు 5.07 కిలోమీటర్లు ఆరు స్టేషన్లుగా, తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరుకు 6.75 కిలోమీటర్లు ఏడు స్టేషన్లుగా, కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు 30.67 కిలోమీటర్లు 12 స్టేషన్లుగా వెరసి నాలుగు కారిడార్లు, మొత్తం 76.90 కిలోమీటర్లుగా మెట్రో నడకను నిర్ణయించారు.

మంగళగిరిలో దీక్షలు ప్రారంభించి మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

నివాస స్థలాలకు ఇంటి పట్టాలివ్వాలి

- ఎంటిఎంసి కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

ప్రభుత్వ భూముల్లోనూ, కొండ పోరంబోకు భూముల్లోనూ ఇళ్లు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు, ఇంటి స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎంటిఎంసి కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పేదలు శనివారం రిలే దీక్షలు చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్-ఎస్.చంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గాన్ని అధికార వైసిపి నట్టేట ముంచిందని, స్థానిక సంస్థలకు, మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా కార్పొరేషన్ చేసి అభివృద్ధి జరగకుండా నివారించిందని విమర్శించారు. అమరావతి రాజధానిని విచ్ఛిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజవర్గంలో 50 ఏళ్లకుపైగా 25 వేల మంది పేదలు అనేక రకాల భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నప్పటికీ పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించకపోతే పరిపాలన వ్యవస్థను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఎం రవి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు ప్రసంగించారు.

అధిక ఆదాయమే లక్ష్యం

- రేపు కీలకశాఖలతో సమీక్ష

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాధ్యమైనంత ఎక్కువగా ఆదాయాన్ని పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా కొత్త ఆదాయ వనరులను గుర్తించాలని నిర్ణయించింది. దీనికోసమే సోమవారం (18వ తేది) వివిధ ఆదాయ వనరుల శాఖలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నప్పటికీ ఆదాయాన్ని పెంచే అంశాలకే అజెండా పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీలో ముందుగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయంపై చర్చించనున్నారు. ఎంత ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో ప్రతిపాదించారు, చివరికి ఎంత ఆదాయం లభించిందన్నది తేల్చనున్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎంత ఆదాయం వచ్చే అవకాశాలుంటాయన్నదానిపై చర్చించనున్నారు. ఇప్పటికే ఉన్న వనరులు కాకుండా ఆదాయాన్ని పెంచుకునేందుగాను కొత్త వనరులు ఎలా అన్న కోణంలో కీలకంగా చర్చ జరగనుంది. ఈ మేరకు నూతన వనరులను గుర్తించి సమావేశానికి రావాలంటే శాఖలకు సూచనలు వెళ్లాయి. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యేనాటికే ఎన్నికల షెడ్యూల్ వచ్చేస్తుండడంతో, కొత్త పన్నులు, సెస్‌ల పెంపు, సేవా రుసుముల ద్వారా అదనపు ఆదాయం వంటి అంశాలపైనా దృష్టి సారించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. కాగా ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని మరింతగా పెంచాలని కూడా నిర్ణయించారు. దీనికోసం లూప్‌హోల్స్‌ను అధిగమించడం, పాత బకాయిలను వసూలు చేయడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. దీనికోసం ఆదాయ వనరుల శాఖల్లో ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలను మరింత పటిష్టపరిచేందుకు ఆలోచన చేయాలని అన్ని శాఖలకు దిశా నిర్దేశం చేయనున్నారు.

వృద్ధుడు సజీవ దహనం

ప్రజాశక్తి-వేపాడ (విజయనగరం జిల్లా)



విజయనగరం జిల్లా వేపాడ మండలంలో వృద్ధుడు సజీవ దహనమయ్యారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బొద్దాం గ్రామానికి చెందిన సిమ్మ నాగమయ్య (72) కొంతకాలంగా పక్షవాతంతో మంచం పట్టారు. ఇంటికి సమీపంలోని పశువుల పాకలో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి చలి ఎక్కువగా ఉండడంతో కుమార్తె ఆయన మంచం కింద కుంపటి పెట్టింది. ఈ నేపథ్యంలో మంచంపై ఉన్న దుప్పటి కుంపటిలో పడడంతో మంటలు చెలరేగాయి. దీంతో పాకకు నిప్పంటుకుని కాలి పోయింది. ఆ సమయంలో పాకలో ఉన్న పశువులు బయటకు పారిపోయాయి. పక్షవాతంతో కదల్లేని స్థితిలో ఉన్న నాగమయ్య మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. నాగమయ్య భార్య సన్యాసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శృంగవరపుకోట సిహెచ్‌సికి తరలించారు.

రెండు పెళ్లి బస్సులు ఢీ

- ఒకరు మృతి
- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ముద్దనూరు (వైఎస్ఆర్)

ముందు వెళ్తున్న పెళ్లి బస్సును రెండో పెళ్లి బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరో 15మంది స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన వైఎస్ఆర్ జిల్లా ముద్దనూరు మండలంలో శనివారం చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు.. వీరపునాయునిపల్లి మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన అబ్బాయికి, కొండాపురం మండలం ముచ్చుమర్రికి చెందిన అమ్మాయికి వివాహం నిశ్చయమైంది. పెళ్లి కుమార్తె బంధువులందరూ మూడు ప్రయివేట్ బస్సుల్లో శనివారం ఉదయం వీరపునాయునిపల్లి మండలం సంగమేశ్వర ఆలయానికి బయలు దేరారు. బస్సులు ముద్దనూరు మండలంలోని కడప - తాడిపత్రి ప్రధాన రహదారి, చింతకుంట గ్రామ సమీపానికి రాగానే రెండవ బస్సు అదుపుతప్పి ముందు వెళ్తున్న బస్సును ఢీకొంది. ఈ సంఘటనలో ముందు వెళు_న్న బస్సులో వెనుక సీటులో కూర్చున్న పెళ్లికుమార్తె చిన్నాన్న కొండు నాగసుబ్బారెడ్డి (44) అక్కడికక్కడే మృతిచెందారు. పద్మజ, రామిరెడ్డి, రామాంజులరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. నాగసుబ్బారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రికి, తీవ్రంగా గాయపడిన వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి, స్వల్పంగా గాయపడిన 15 మందిని ముద్దనూరు ఆస్పత్రికి పోలీసులు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేష్‌బాబు తెలిపారు.

తిరుపతిలో జరిగిన బాలోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి

విశాఖలో దేశభక్తి గీతానికి డ్యాన్సులు చేస్తున్న చిన్నారులు

ప్రతిభాపాటవాల వెలికితీతకు బాలోత్సవాలు దోహదం

- బాలోత్సవాల్లో పలువురు వక్తలు
- తిరుపతిలో ప్రారంభం.. విశాఖలో ముగింపు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ/ ఎంవిపి.కాలనీ (ఎంవిపి.కాలనీ)

విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు బాలోత్సవాలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. పిల్లలను ప్రోత్సహించేందుకు, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు విశాఖ, తిరుపతిలో శనివారం బాలోత్సవాలు నిర్వహించారు.

తిరుపతిలోని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ రోటరీక్లబ్ సౌజన్యంతో తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో పిల్లల పండుగ-2 శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, కార్పొరేషన్ మేయర్ డాక్టరు శిరీషా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తిరుపతి బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం అధ్యక్షతన జరిగిన సభలో భూమన మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నెహ్రూ వేదిక వద్ద చిత్రలేఖనం, గోపికృష్ణ వేదికపై శాస్త్రీయ కళా ప్రదర్శనలు, గురుజాడ వేదికపై దేశభక్తి గీతాలాపన, అన్నమయ్య వేదికపై జానపద నృత్యప్రదర్శనలు, బళ్ళారి రాఘవ వేదికపై ఏకపాత్రాభినయం వంటి వాటితోపాటు పలు అనేక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం అధ్యక్షులు నడ్డా నారాయణ, కార్యదర్శి మల్లారపు నాగార్జున, కార్పొరేటర్ గీత, ఎస్‌పిజెఎన్ఎంహెచ్ స్కూల్ హెచ్ఎం మునిశేఖర్, ఎంఈవోలు బాస్కర్ నాయక్, బాలాజీ, బండి మధుసూధనరెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

విశాఖ నగరంలోని సెయింట్ ఆంథోనీ స్కూలులో మూడు రోజులుగా జరుగుతున్న విశాఖ బాలోత్సవం శనివారంతో ముగిసింది. చివరి రోజు మట్టి బొమ్మల తయారీతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నాలుగు వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బృంద, సోలో నృత్యాలు ఆకట్టుకున్నాయి. అకడమిక్ ఈవెంట్స్‌లో భాగంగా క్విజ్, తెలుగులో మాట్లాడడం, మంట లేని వంటలు వంటి అంశాలపై పోటీలు జరిగాయి. ఈ బాలోత్సవంలో విశాఖ నగరానికి చెందిన 130 పాఠశాలల నుంచి సుమారు ఆరు వేల మంది పాల్గొన్నారు. ముగింపు వేడుకలో సెయింట్ ఆంథోని స్కూలు నిర్వాహకులు రత్న కుమార్, జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ రమేష్ కుమార్, అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్టీ వివిఎస్.పద్మనాభరాజు, సామాజిక కార్యకర్త డాక్టర్ కె.రమాప్రభ తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

బిసి 'బి'లోకి యాదవులు

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి, మునగపాక, అనకాపల్లి విలేకరి

యాదవులను బిసి - బిలో చేర్చే విషయం ఆలోచిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. దామాషా ప్రకారం వారికి రాజకీయ అవకాశాలు కల్పిస్తామని, కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో శనివారం నిర్వహించిన యువగళం పాదయాత్ర 224వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జివిఎంసి 82వ వార్డులో యాదవుల సామాజిక తరగతుల వారితో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ.. యాదవ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, గొర్రెల, మేకల పెంపకందార్లకు ఇచ్చే సబ్సిడీలు, సంక్షేమ పథకాలను సిఎం జగన్ రద్దు చేశారని విమర్శించారు. టిడిపి హయాంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ.278 కోట్లు ఖర్చు చేశామని గుర్తు చేశారు. గొర్రెలు, మేకల కొనుగోలుకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్సహించామని తెలిపారు. అనకాపల్లి ప్రాంతంలో రూ.100 కోట్లతో ప్రారంభించిన పనులను జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, నాయకులు చింతకాయల విజయ్, ప్రగడ నాగేశ్వర రావు, సుందరపు విజయ్‌కుమార్, బుద్ధ నాగదీశ్వరరావు, పీలా గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఉన్న మునగపాక - అనకాపల్లి రోడ్డులో పాదయాత్ర చేస్తున్న లోకేష్

బెల్లంపై ఆంక్షలు తొలగిస్తాం

మునగపాక ప్రాంతంలో బెల్లం తయారీ రైతులతో లోకేష్ మాట్లాడారు. నల్లబెల్లంపై ప్రభుత్వం ఆంక్షలు విధించి, వ్యాపారులను వేధిస్తుండడంతో బెల్లం కొనుగోలుతో పాటు ధర కూడా తగ్గిందని రైతులు వివరించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ.. విశాఖ ఏజెన్సీలో ప్రభుత్వ పెద్దల అండతో గంజాయి సాగు జోరుగా సాగుతోందని ఆరోపించారు. బెల్లం తయారీదారులు, వ్యాపారులపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛగా విక్రయాలకు అవకాశం కల్పిస్తామన్నారు. చెరుకు రైతులకు సహకారం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

పలు ఆపిల్ ఉత్పత్తులతో రిస్క్

న్యూఢిల్లీ : కొన్ని ఆపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలున్నాయని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ అయినా కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఐఫోన్, యాపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు పేర్కొంది. దీంతో వినియోగదారుల సమాచారాన్ని హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని తెలిపింది. వినియోగదారులు వెంటనే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఒఎస్, ఐప్యాడ్ ఓఎస్ 17.2 కంటే ముందు వెర్షన్లు, ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఒఎస్ సోనోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, ఆపిల్ టివి ఒఎస్ 17.2, యాపిల్ వాచ్ ఒఎస్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో లోపాలున్నాయని పేర్కొంది.

దూసుకెళ్తున్న పిఎస్‌యుల షేర్లు

- దిగ్గజ కార్పొరేట్ల కంటే మెరుగు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డ్ గరిష్టాలను చేరగా.. ఆ క్రమంలోనే పిఎస్‌యుల స్టాక్స్‌కు డిమాండ్ నెలకొంది. డిసెంబర్ 15 నాటికి సెన్సెక్స్ 71,000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. మార్కెట్ల ర్యాలీలో టాటా, అంబానీ, ఆదానీ కంపెనీల కంటే ప్రభుత్వ రంగ సంస్థలు ప్రధాన పాత్ర పోషించడం విశేషం. ముఖ్యంగా సెన్సెక్స్ 60వేల పాయింట్ల నుంచి 70వేల పాయింట్లకు మధ్యన ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ప్రభుత్వ రంగ సంస్థల మార్కెట్ విలువ రెట్టింపు అయ్యింది. ఈ మధ్యకాలంలో పిఎస్‌యుల మార్కెట్ విలువ రెట్టింపై డిసెంబర్ 14 నాటికి రూ.46.4 లక్షల కోట్లకు చేరింది. వీటి విలువ 129 శాతం ఎగిసింది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల విలువ 46.9 శాతం పెరిగి రూ.14.37 లక్షల కోట్లను చేరింది ముకేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ సంపద 10.3 శాతం పెరిగి రూ.18.61 లక్షల కోట్లుగా నమోదయ్యింది. టాటా గ్రూప్ సంస్థలు విలువ 33.7 శాతం వృద్ధితో రూ.27.40 లక్షల కోట్లకు ఎగబాకింది. వీటిలో అన్నింటికంటే అధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ విలువ విలువ రూ.5.78 లక్షల కోట్లకు చేరుకుంది. తర్వాత స్థానంలో రూ.5.5 లక్షల కోట్లతో ఎల్ఐసి నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్‌గ్రిడ్ సంస్థలున్నాయి. గడిచిన ఒక్క నెలలోనే ఎల్ఐసి షేర్ 30 శాతం పెరిగి రూ.800 చేరువలో నమోదయ్యింది. ఈ ఏడాదిలో ఇదే గరిష్ట స్థాయి కావడం విశేషం. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 969.55 పాయింట్లు లేదా 1.37 శాతం పెరిగి 71,484కు చేరింది. ఐటి, పిఎస్‌యు స్టాక్స్ ప్రధాన మద్దతును అందించాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 274 పాయింట్లు లాభపడి 21,457 గరిష్ట స్థాయి వద్ద ముగిసింది.

ఎంజి మోటార్‌కు ఎన్ఇసిఎ అవార్డ్

న్యూఢిల్లీ : ఎంజి మోటార్ ఇండియాకు నేషనల్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ (ఎన్ఇసిఎ) 2023 లభించింది. వాహన పరిశ్రమలో ఇంధన సామర్థ్యం వినిమయంలో మెరుగైన ప్రగతిని కనబర్చినందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అవార్డును పొందినట్లు తెలిపింది. విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ అవార్డును ఎంజి మోటార్ ఇండియా తరుపున ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బిజూ బాలేంద్రన్‌కు ఇంధన శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ అందజేశారు. తమ ఉత్పత్తులపై కార్బన్‌డైఆక్సైడ్ ఉద్గారాలను 36 శాతం మేర తగ్గించేలా తమ బ్రాండ్ కృషి చేసిందని ఆ సంస్థ పేర్కొంది.

వచ్చే వారంలో ఐపిఒకు 11 సంస్థలు

ముంబయి : స్టాక్ మార్కెట్ల ద్వారా నిధులు నవీకరించడానికి కంపెనీలు వరుస కడుతున్నాయి. వచ్చే వారం ఏకంగా 11 కంపెనీలు ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నాయి. వీటిలో ముత్తూట్ మైక్రోఫిన్, మోతీసన్స్ జువెలర్స్, హ్యాపీ ఫోర్జింగ్స్, సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్, ముఫ్తీ జీన్స్, అజాద్ ఇంజినీరింగ్ తదితర సంస్థలున్నాయి. ఆయా సంస్థలు తొలిసారి స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కానున్నాయి. ఎస్ఎంఇ సెగ్మెంట్‌లోనూ నాలుగు కంపెనీలు ఇష్యూకు రానున్నాయి. ముత్తూట్ పప్పాచాన్ గ్రూప్‌నకు చెందిన ముత్తూట్ మైక్రోఫిన్ రూ.960 కోట్ల నిధుల కోసం డిసెంబర్ 18న ఐపిఒకు వస్తోంది. ఐపిఒలో విక్రయిస్తున్న షేర్లను క్యూఐబిలకు 55 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, ఎన్ఐఐలకు 15 శాతం చొప్పున కేటాయించారు. ఆటోమొబైల్ రంగంలో విడిభాగాల తయారు చేసే హ్యాపీ ఫోర్జింగ్స్ లిమిటెడ్ ఇష్యూ డిసెంబర్ 19న ప్రారంభం కానుంది. ముఫ్తీ జీన్స్ తయారీ సంస్థ క్రెడో బ్రాండ్స్ మార్కెటింగ్ లిమిటెడ్ డిసెంబర్ 19న ఐపిఒకు వస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఇంజినీరింగ్, ఏరోస్పేస్ విడిభాగాల తయారీ సంస్థ అజాద్ ఇంజినీరింగ్ ఇష్యూ డిసెంబర్ 20న ప్రారంభమై 22 ముగియనుంది. ఈ ఐపిఒ ద్వారా రూ.740 కోట్లు సమీకరించాలని ఆ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ముంబయికి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ డిసెంబర్ 18న ఇష్యూకు వస్తోంది.

వివాహితను హత్య చేసిన ప్రియుడు

- ఆపై తానూ ఆత్మహత్య

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

వివాహితను ప్రియుడు హత్య చేసి ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కర్నూలులోని ఉడ్‌ల్యాండ్ లాడ్జిలో శనివారం వెలుగుచూసింది. సిఐ మురళీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నంద్యాల జిల్లా నందికొట్కూరు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సలువాది విజయ్‌కుమార్ (30), హైదరాబాద్‌కు చెందిన ముస్లిమ్ మహిళను ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొద్ది రోజుల తర్వాత తన భార్యకు బంధువైన రుక్సానా (40)తో విజయ్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. శుక్రవారం నగరంలోని ఉడ్‌ల్యాండ్ లాడ్జిలో విజయ్‌కుమార్ ఓ రూమ్‌ను అద్దెకు తీసుకున్నాడు. రాత్రి తొమ్మిది గంటలకు రూమ్ ఖాళీ చేస్తానని లాడ్జీ సిబ్బందికి తెలిపాడు. ఆ రూమ్‌కు వచ్చిన రుక్సానాను కత్తితో పొడిచి ప్రియుడు హత్య చేశాడు. ఆపై తాను కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఏడు, ఎనిమిది గంటలకు ఒకసారి గది తలుపులు తట్టినా..ఎలాంటి స్పందనా రాకపోవడంతో లాడ్జీ సిబ్బంది మిన్నకుండిపోయారు. శనివారం ఉదయం మళ్లీ తలుపు కొట్టినా ఎటువంటి స్పందన లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందజేశారు. మూడో పట్టణ సిఐ డి.మురళీధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. రూమ్ తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. ఇరువురు రక్తపు మడుగులో బెడ్‌పై విగత జీవులుగా పడి ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రియురాలును ప్రియుడు ఎందుకు హత్య చేశాడు అనే విషయం దర్యాప్తులో తేలుతుందని సిఐ తెలిపారు. రుక్సానాకు ఇద్దరు మగ పిల్లలు, కూతురు ఉన్నారు. మృతురాలి చిన్న కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సంపాదకీయం

స్విచ్ ఆఫ్!!

'నా అనురాగాలకు చిరునామా/ నా అనుబంధాలకు నిలయం/ అమ్మనాన్నలు కొలువుండే దేవాలయం/ అన్న చెల్లి అక్కా తమ్ముళ్ల అల్లరి కేకల అలజడులను ఓపికతో సహించే ఆటస్థలం/ ఇంటి నుంచి మొదలైన అనుబంధాలు విశ్వజనీనమై వర్ధిల్లజేసే శాశ్వత ఆనందానికి కేంద్రం నా కుటుంబం/ తరిగిపోని అనుబంధాలకు/ బలాన్నిచ్చేదే నా కుటుంబం' అంటుంది చిన్నారి కవయిత్రి గౌతమి. సామాజిక జీవనంలో అత్యంత ప్రధానమైనది కుటుంబం. మనిషి జీవితంలోని బంధాలు మొత్తం కుటుంబంతో ముడిపడి వుంటాయి. ఆ అనుబంధాలకు ఎక్కడైనా చిన్న అవాంతరం ఏర్పడినా ఆ కుటుంబంలోని వ్యక్తులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాంకేతికత మన దైనందిన జీవితాల్లో కాదనలేని ఒక భాగంగా మారింది. అది మన జీవితాల్లోకి చొచ్చుకొని వచ్చిన విధానం కుటుంబంలోని వ్యక్తుల భావోద్వేగాలను ప్రభావితం చేస్తున్నది. ప్రత్యేకించి తల్లిదండ్రులు తమ స్మార్ట్‌ఫోన్లతో మునిగిపోవడంతో...తల్లిదండ్రులు-పిల్లల మధ్య బంధం దెబ్బతింటున్నది. దీంతో పిల్లలు ఒంటరిగా ఫీలవుతున్నారు. న్యూనతాభావానికి గురవుతున్నారు. తమ ఇంట్లో, తమ కుటుంబ సభ్యుల మధ్యనే తాను ఒంటరిని అన్న భావనకు లోనవుతున్నారు. సాధారణంగా స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వాడకూడదని, స్క్రీన్ ఎక్కువ సేపు చూడడం కళ్లకు మంచిదికాదని చిన్నారులకు బుద్ధులు చెప్పే తల్లిదండ్రులే ఫోన్లకు అతుక్కుపోతుంటారు. పిల్లలైనా, పెద్దలైనా ఫోన్లకు బానిసలైతే ఇక అంతేసంగతులు అని ఇప్పటికే పలు అధ్యయనాలు హెచ్చరించాయి.

సెలవులు గడపడానికి ముగ్గురు సభ్యుల కుటుంబం ప్రయాణ ఏర్పాట్లు చేసుకుంటూ వుంటుంది. వారి చిన్న పాప ఉత్సాహంగా తన బట్టలు సర్దుకుంటూ...మనం వెళ్లేచోట నాకిష్టమైన స్విమ్మింగ్‌పూల్ వుంటుందా? అని అడుగుతుంది. తండ్రి ఫోన్ చూసుకుంటూ పాప మాటలను పట్టించుకోడు. నీకు ఇష్టమైనవన్నీ వుంటాయి అంటూ...అప్పుడే వచ్చిన ఫోన్ కాల్ మాట్లాడుతూ బయటకు వెళతాడు. అయితే, నాకు బీచ్ ఇష్టం అంటుంది తల్లి. పాప బాగా నిరుత్సాహపడుతుంది. నాకు నిజానికి స్విమ్మింగ్‌పూల్ కంటే విమానం ఇష్టం. అక్కడ నాన్న ఫోన్ మోగదు కదా... అందుకే విమానం నాకు ఇష్టం అంటుంది పాప. తల్లిదండ్రులిద్దరూ అవాక్కవుతారు. తన ప్రవర్తనతో పాప ఎంత ఫీలవుతున్నదో గ్రహించిన తండ్రి... విమానంలోని అనౌన్సర్ మాదిరిగా నటిస్తూ...'విమానం బయలుదేరడానికి సిద్ధంగా వుంది. దయచేసి మీ సెల్‌ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయండి' అంటూ తన సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేస్తాడు. పాపను ఉత్సాహపరిచే సన్నివేశం హృదయాన్ని తాకుతుంది. ఎఫ్‌సిబి ఇండియా రూపొందించిన ఈ స్విచ్ ఆఫ్ వీడియో బాగా ట్రెండ్ అవుతోంది. 'మానవ సంబంధాలపై స్మార్ట్‌ఫోన్ల ప్రభావం-2023' పేరుతో వివో-సైబర్ మీడియా రీసెర్చ్' వారు నిర్వహించిన సర్వేలో విస్తుగొలిపే నిజాలు వెల్లడయ్యాయి. స్మార్ట్‌ఫోన్‌ల వాడకం వల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య పెద్ద అగాధం ఏర్పడుతోంది. 77 శాతం మంది తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్ వినియోగంపై పిల్లలు ఫిర్యాదు చేస్తున్నారు. 93 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో సంబంధాల పట్ల అపరాధభావానికి గురవుతున్నారు. ఫోన్ వాడుతున్న సమయంలో పిల్లలు ఏదైనా అడిగితే 74 శాతం మంది తల్లిదండ్రులు చిరాకు పడుతున్నారని ఈ అధ్యయనం వెల్లడించింది. దీంతో పిల్లల మనసు నొచ్చుకుంటోంది. 91 శాతం మంది పిల్లలు తమ తల్లిదండ్రుల స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల మునుపెన్నడూ లేనంత ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. తద్వారా తల్లిదండ్రులు పిల్లల మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయి.

ఈ చేదు నిజాలను తల్లిదండ్రులకు తెలియపర్చి, రోజులో కొంత సమయం స్మార్‌ఫోన్‌లను స్విచ్‌ఆఫ్ చేసి కుటుంబంతో గడపాలని ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వీవో స్విచ్‌ఆఫ్' పేరుతో ఒక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ నెల 20న రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు తమ స్మార్ట్‌ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి, ఆ సమయాన్ని తమ కుటుంబాలతో గడపాలని కోరింది. నిజమే...తమ సమయమంతా స్మార్ట్‌ఫోన్లతో గడిపేవారు పెద్దలైనా, పిల్లలైనా ఆలోచించాల్సిన విషయం ఇది. పిల్లలకు చెప్పడమే కాదు...పెద్దలు కూడా ఆచరించాలి. పెద్దలు, పిల్లలు తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి కుటుంబంతో గడిపేందుకు కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. అది కొద్ది సమయమే అయినా...వ్యక్తుల మధ్య బంధాలను స్మార్ట్‌ఫోన్ నెట్‌వర్క్‌ల కంటే బలమైన అనుబంధంగా మార్చుతుంది.

మహనీయుల మాట

కార్మిక వర్గం విజ్ఞానం, తెలివితేటలు గడించినప్పుడు మాత్రమే...వారు తమ స్వంత రాజకీయ, పారిశ్రామిక స్వాతంత్ర్య సమస్యను పరిష్కరించుకోగలుగుతారు.

- లీనా మార్రో లెవిస్,
అమెరికా సోషలిస్టు పార్టీ నాయకురాలు.

తీవ్ర మతతత్వం దిశలో మోడీ సర్కార్

ప్రస్తుతం



తెలకపల్లి రవి

పంచతంత్రమంటూ మీడియా నామకరణం చేసిన అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి మార్కు రాజకీయ వ్యూహాలు మరింత తీవ్రమవడం యాదృచ్ఛికం కాదు. గెలిచిన మూడు రాష్ట్రాల్లోనూ బిసి, ఎస్‌టి, బ్రాహ్మణ ముఖ్యమంత్రులను ఎంపిక చేసి తన తరహా సామాజిక తంత్రం అమలు ఒక వైపు, మూల సిద్ధాంతమైన మౌలిక హిందూత్వ రాజకీయాలు మరో వైపు జోడు వ్యూహాలుగా పరిగెత్తించాలని మోడీ, అమిత్ షా, నడ్డా త్రయం హడావుడి పెంచింది. వాస్తవానికి శాసనసభ ఎన్నికల పోరాటంలోనే హిందూత్వ అస్త్రాన్ని గరిష్టంగా ఉపయోగించడం దేశ ప్రజలు గమనించారు. అదే సమయంలో ఆ రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థిగా వున్న కాంగ్రెస్ ఆశించిన మేరకు విశాల లౌకిక వేదిక ఏర్పాటు చేయలేకపోవడం బిజెపి వ్యూహాలకు తోడైంది. ఆఖరుకు తప్పక గెలుస్తామన్న చత్తీస్‌గఢ్ కూడా కాంగ్రెస్ చేజార్చుకుంది. అయితే ఈ విజయాల ప్రభావాన్ని ఆ రాష్ట్రాలకే పరిమితం చేయడం పొరబాటవుతుంది. దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినా బిజెపి మూలపీఠాల్లాంటి కీలకమైన పెద్ద రాష్ట్రాలను కాపాడుకోవడం మోడీ బృందానికి కొమ్ములు తెచ్చింది. ఈ స్వల్ప కాలంలో వరుసగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఈ బృందం ఎంత పకడ్బందీగా రాజకీయం నడిపేది తెలుస్తుంది. ఎన్నికల ప్రచారంలోనే బిజెపి నేతలు అయోధ్యకు ఉచిత బస్సులు, ఉచిత దర్శనం వాగ్దానం చేశారు. ఇప్పుడు ఆలయ సంప్రోక్షణ సందడి సాగుతున్నది. ఆలయాన్ని గురించి నిరంతర వార్తలు నిండిపోతున్నాయి. వచ్చిన విరాళాలలో రూ.300 కోట్లు మిగిలాయంటూ హిందూత్వ కూటమి వనరుల సమృద్ధిని చెప్పకనే చెబుతున్నారు. మరోవైపున ఇదే సమయంలో కాశ్మీర్‌లో ఆక్రమిత కాశ్మీర్ విముక్తి గురించి లోక్‌సభలో చర్చ తెచ్చి నాటి పుల్వామా, సర్జికల్ స్ట్రయిక్స్ తరహా వాతావరణానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినా బిజెపి మూలపీఠాల్లాంటి కీలకమైన పెద్ద రాష్ట్రాలను కాపాడుకోవడం మోడీ బృందానికి కొమ్ములు తెచ్చింది. ఈ స్వల్ప కాలంలో వరుసగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఈ బృందం ఎంత పకడ్బందీగా రాజకీయం నడిపేది తెలుస్తుంది. ఎన్నికల ప్రచారంలోనే బిజెపి నేతలు అయోధ్యకు ఉచిత బస్సులు, ఉచిత దర్శనం వాగ్దానం చేశారు. ఇప్పుడు ఆలయ సంప్రోక్షణ సందడి సాగుతున్నది. ఆలయాన్ని గురించి నిరంతర వార్తలు నిండిపోతున్నాయి. వచ్చిన విరాళాలలో రూ.300 కోట్లు మిగిలాయంటూ హిందూత్వ కూటమి వనరుల సమృద్ధిని చెప్పకనే చెబుతున్నారు. మరోవైపున ఇదే సమయంలో కాశ్మీర్‌లో ఆక్రమిత కాశ్మీర్ విముక్తి గురించి లోక్‌సభలో చర్చ తెచ్చి నాటి పుల్వామా, సర్జికల్ స్ట్రయిక్స్ తరహా వాతావరణానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

కాశ్మీర్ తీర్పు, నెహ్రూపై దాడి

2019 లోక్‌సభ ఎన్నికల తరుణంలో అయోధ్య తీర్పు వచ్చినట్టుగా 2024 ఎన్నికల తరుణంలోనే సుప్రీంకోర్టులో ఆర్టికల్ 370 రద్దు తీర్పు రావడం కూడా వారికి బాగా కలసి వచ్చినట్టు చెప్పాలి. స్వయంగా దేశ ప్రధాని ఆ తీర్పు వచ్చిన రోజునే దేశంలోని అన్ని భాషల పత్రికల్లోనూ దాన్ని స్వాగతిస్తూ వ్యాసం రాయడమే దీనికి నిదర్శనం. చారిత్రాత్మకమైనదేదో జరిగినట్టు సాధించినట్టు చూపించడమే ఆ వ్యాసం లక్ష్యం. మీడియా వాడకం ఏ స్థాయిలో వుందో దీన్ని బట్టి విదితం. నిజానికి కాశ్మీర్‌పై తీర్పు రాష్ట్రాల హక్కులపై గొడ్డలిపెట్టు లాంటిది. ఇప్పుడు ఏ రాష్ట్రాన్నయినా కేంద్ర పాలితం చేసేందుకు, విడగొట్టేందుకు కేంద్రానికి ఏకపక్ష అధికారం సంక్రమించినట్టే. ఇప్పటి వరకూ కనీసం ఆ రాష్ట్ర శాసనసభకు తెలియపర్చాలన్న నిబంధనైనా వుండేది. భవిష్యత్తులో ఆ శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టిన సమయంలోనే రాష్ట్రాల విభజన ప్రతిపత్తి మార్పు చేయొచ్చన్నమాట. సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధమైన ఈ తీర్పు బిజెపి కోరుకునే కేంద్రీకృత ఆధిపత్యానికి చాలా అవసరం. కాశ్మీర్‌పై సభలో ఆమోదించిన శాసనం సుప్రీంలో వచ్చిన తీర్పు కలగలిపి తామేదో దేశం కోసం గొప్ప విజయం సాధించినట్టు చెప్పుకోవడం తదుపరి వ్యూహంగా వుండబోతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ ఛానళ్లలోనూ ఆవిధమైన చర్చ మొదలైంది కూడా, ఎవరైనా ఇందుకు భిన్నంగా ఆ తీర్పు లోతుపాతులు కాశ్మీర్ చరిత్ర పూర్వాపరాలు చెప్పబోతే వెంటనే వారు దేశద్రోహులు తదితర ముద్రలు సిద్ధం చేయబడ్డాయి. తన వ్యాసంతో మోడీ స్వయంగా అందుకు రంగం సిద్ధం చేశారు. తీర్పు రావడానికి ముందే...నెహ్రూ కాశ్మీర్‌కు ద్రోహం చేశాడని పార్లమెంటులో అమిత్ షా పెద్ద ప్రచారం ఎత్తుకున్నారు. వాస్తవానికి దేశ విభజన సమయంలో కాశ్మీర్ మన వైపునే వుండేలా చేయడంలో నెహ్రూ నుంచి షేక్ అబ్దుల్లా వరకూ ఎంత రాజనీతిని ప్రదర్శించారో దానంతటినీ తప్పుగా చిత్రించేందుకు చాలా పెద్ద ప్రయత్నం జరుగుతున్నది. మీడియా, సోషల్ మీడియాలో ఇందుకోసం టన్నుల కొద్ది విషం కుమ్మరిస్తున్నారు.

ఆలయాల రాజకీయం

హిందీ రాష్ట్రాల ఫలితాల తర్వాత మౌలిక హిందూత్వ ఎజెండా వేగం పెంచుతారని పరిశీలకులు సరిగానే ఊహించారు. ఇందుకు కాశ్మీర్ తీర్పుపై హడావుడి ఒకటైతే మందిరాల రాజకీయం మరొకటి. అయోధ్యకు యాత్రికుల తరలింపు దాని గురించి స్థానికంగా ప్రచారం రకరకాల రూపాల్లో భాగస్వాములను చేయడం జరుగుతున్నది. అందుకు దానమిచ్చిన దాతల వివరాలు చాలా ప్రముఖంగా ప్రచారమవుతున్నాయి. పలానా వారికి అక్కడ పూజల్లో స్థానం లభించిందనీ ఫలానా వారికి ఆహ్వానం వచ్చిందనీ ఏవేవో కథలు చలామణి అవుతున్నాయి. అయోధ్య కార్యక్రమంలో స్వయంగా ప్రధాని మోడీ పాల్గొనడంలో బహుముఖ రాజకీయముంది. ఈ లోగా యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆ ప్రాంతాలన్నిటా బుల్డోజర్ న్యాయం అంటూ రాజకీయ వ్యతిరేకులపై విరుచుకుపడుతూ విపరీత ప్రచారం పొందుతున్నారు. అయోధ్యకు తోడు కాశీ, మధుర కూడా సుప్రీం కోర్టును చేరాయి. వారణాసిలో జ్ఞానవాపి మసీదులో తవ్వకాలకు వివిధ రూపాల్లో అనుమతినిచ్చిన న్యాయ వ్యవస్థ ఇప్పుడు మధురలో కృష్ణ జన్మస్థానం పేరిట ఈద్గా మసీదులోనూ తవ్వకాలకు అనుమతినిచ్చింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పుడు మసీదును కృష్ణ జన్మభూమి శిథిలాల మీద కట్టారా లేదా అని తేల్చేందుకు ఈ తవ్వకాలు దారితీస్తాయంటున్నారు. హైకోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టుకు వెళ్తే సాంకేతిక కారణాలతో స్టే ఇవ్వడానికి నిరాకరించింది. వారణాసి విషయంలో గతంలోనే వివాదం పరాకాష్టకు చేరింది. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ముందుకు తెచ్చిన మూడు ప్రార్థనా మందిరాల వివాదాలు మోడీ పాలనా కాలంలోనే మాట్లాడుకున్నట్టు ఒకే విధమైన ముగింపునకు దారి తీయడంలో ఆశ్చర్యం లేదు. ప్రత్యక్షంగా చేయలేనిది పరోక్షంగానూ చేయరాదన్నది న్యాయసూత్రాల్లో ముఖ్యమైనది. అయితే ఈ సూత్రాన్ని తలకిందులు చేయడంలో ఈ సర్కారు ఆరితేరింది. అందుకే తన వ్యూహాన్ని అటూ ఇటూ తిప్పి అమలు చేస్తుంది. అందుకు అన్ని వ్యవస్థలను దుర్వినియోగపరుస్తుంది. దానికి మతం నమ్మకం ముద్ర వేస్తుంది. కేరళ లోని శబరిమలైలో గతంలో మహిళలను అనుమతించే విషయమై దుమారం లేవనెత్తేందుకు దుస్తంత్రాలు పన్ని విఫలమైన పరివార్ ఇప్పుడు మరో విధంగా వివాదం రగిలించేందుకు తంటాలు పడుతున్నది. భక్తుల సదుపాయాల లోపమంటూ పినరయి విజయన్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది. హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి ఆలయ రాజకీయాలు, ఎ.పి లో టిటిడిపై లేనిపోని వివాదాలు అన్నీ ఈ మత వ్యూహాలలో భాగంగానే చూడవలసి వుంటుంది. తమిళనాడులో సనాతన ధర్మం వివాదం ఒకటైతే పూజారుల నియామకం మంత్రుల వ్యాఖ్యానాలు ఏదో ఒక సాకుతో మతపరమైన ఉద్రిక్తత పెంచడం పరిపాటిగా మారింది. రాజకీయంగా చొరబడలేని దక్షిణాదిలో మతం కార్డు మరింత ఎక్కువగా ఉపయోగించడం ఒక ఎత్తుగడ. తెలంగాణలో ఓట్లు, సీట్లు పెరగడం ఒక ముందంజగా చెప్పుకుంటున్న బిజెపి త్వరలోనే మరోసారి కేంద్రీకరించబోతున్నది. తెలంగాణ బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత అయోధ్య రామమందిరంపై భక్తి ట్వీట్ పెట్టడం, కాంగ్రెస్ నాయకులు కొందరు తామూ రామమందిరానికి విరాళాలిచ్చామని గొప్పగా ప్రచారం చేసుకోవడం కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనా అన్న సందేహాలున్నాయి.

పార్లమెంటుపైనే దాడి

సరిగ్గా ఇలాంటి తరుణంలోనే పార్లమెంటులో ఆగంతకుల ప్రవేశం, పొగ వదలడం దేశాన్ని కలవరపరిచింది. మాట్లాడితే దేశ భద్రత, రక్షణ అనే బిజెపి అగ్రనేతలు ఈ విషయమై నిగూఢ నిశ్శబ్దం పాటిస్తున్నారు. ప్రధాని స్పందించలేదు. హోం మంత్రి సభలో సమగ్ర ప్రకటన చేయలేదు. ఆగంతకుడు సాగర్ శర్మ మైసూరు బిజెపి ఎం.పి ప్రతాప సింహ సిఫార్సుపైనే వారు లోపలకి వచ్చారని వివరాలు వెల్లడైనా అధికార పార్టీ అందుకు బాధ్యత తీసుకోలేదు. సాగర్ శర్మ ప్రతి కదలికనూ తాను పర్యవేక్షణలో వుంచానని చెప్పిన ఆ ఎం.పి అసలెలా ఎందుకు అనుమతినిచ్చారు? వారిని భద్రతా సిబ్బంది ఎందుకు ఆపలేకపోయారు? ఆ సమయంలోనే బయిట కూడా అలజడి ఎందుకు అనుమతించారు? వీటిలో వేటికీ జవాబు లేదు. వారు నియంతృత్వం నశించాలని నినాదమిచ్చారని నిరుద్యోగంపై నిరసన తెలిపారని కథనాలు వస్తున్నాయి. అవన్నీ ఒకటైతే అసలు వారికి అంత తేలిగ్గా అవకాశం ఎలా వచ్చింది? దీన్ని పారదర్శకంగా తేల్చకుండా ఇప్పుడు వారు కాంగ్రెస్ కమ్యూనిస్టు కూటమికి చెందిన వారని ఇప్పుడు పాట ఎత్తుకున్నారు. వారిని పంపింది బిజెపి ఎం.పి అయితే ఇతర పార్టీలను నిందించడం ఎలా కుదురుతుంది? ఏది ఎలా వున్నా రక్షణ కల్పించాల్సింది ప్రభుత్వం, భద్రతా విభాగం కదా? అత్యున్నతమైన పార్లమెంటులో ఇంత వైపరీత్యం జరిగితే బాధ్యత తీసుకుని ప్రకటన చేయని హోం మంత్రి టీవీ చర్చల్లో మాత్రం ప్రతిపక్షాలపై నిందలు గుప్పించారు. దీన్ని తీవ్ర ఉల్లంఘనగా తీసుకోవలసిన స్పీకర్ ఓం బిర్లా అంతా నేనే చేయిస్తానని నెత్తిన వేసుకుంటున్నారు. ఇవన్నీ కూడా బిజెపి బృహత్ వ్యూహంలో భాగాలుగా కనిపిస్తే చేయగలిగింది లేదు. రైతు ఉద్యమ సమయంలోనూ ఒక పంజాబీ నటుడు ఎర్రకోటపై ఏదో చేశాడని గగ్గోలు పెట్టారు, మరి తనను ఎందుకు అనుమతించారనే దానిపై జవాబు లేదు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు కూడా కాస్త ముందుగా ఫిబ్రవరిలోనే జరిపించాలనుకోవడం, దానికన్నా ముందే ఎన్నికల సంఘం నియామక సూత్రాలను కూడా రాజ్యాంగ సవరణ చేయడం అన్నీ రాజకీయ ఉద్దేశాలతో జరిగినవే. ప్రజా సంఘాలనూ ప్రతిపక్షాలనూ దేశ భద్రతకు ముప్పుగా చూపించడం, లౌకిక శక్తులపై మతపరమైన దుష్ప్రచారం చేయడం సంఘ పరివార్ వ్యూహంలో కీలకాంశాలుగా వున్నాయి. వారిని ఎదుర్కొనే మహాశక్తిగా తనను తాను చూపించుకోవడానికి పన్నిన పన్నాగాల్లో భాగాలుగా ఇవన్నీ కనిపిస్తే ఆశ్చర్యపోవలసింది లేదు. ఎన్నికల నాటికి ఇవి మరింత ముదరడం ఖాయం. అవకాశవాదంతో ఈ తరహా మత వ్యూహాలకు వంతపాడే పార్టీలకు మేలు కన్నా కీడే జరుగుతుంది. కాకపోతే ఈ క్రమంలో దేశ లౌకిక సంప్రదాయాలు, మత సామరస్యం పునాదులు దెబ్బ తినకుండా చూడటం పెద్ద సవాలు. ◆

వ్యాఖ్య

భీతిగొలిపే తీర్పు!

రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట్. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసనసభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్ధించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది.

రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దు, జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ఉన్న రక్షణలు తొలగించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా చీల్చడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, కార్యనిర్వాహక వ్యవస్థ అధికార దుర్వినియోగానికి రాజ్యాంగ న్యాయస్థానం ఎలా తలొగ్గిందో తెలియజేసే ఓ భయానకమైన తార్కాణంగా నిలిచిపోతుంది. ఈ ఘటన జరిగిన నాలుగేళ్ళకు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఒకే రోజున ఒకదాని తరువాత ఒకటి వరుసగా ఇచ్చిన మూడు తీర్పులు దీర్ఘకాలికంగా తీవ్ర పర్యవసానాలు కలుగజేసేవిగా వున్నాయి. పైగా, రాష్ట్రాల హక్కులు, సమాఖ్యవాద మూలాలపై దాడి చేసేవిగా ఉన్నాయి.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రాష్ట్రపతి పాలనలో ఉన్నప్పుడు 370వ అధికరణను రద్దు చేస్తూ జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వుల చెల్లుబాటును సమర్థించడం ద్వారా, జమ్మూ కాశ్మీర్ భారత యూనియన్‌లోకి విలీనమైనప్పుడు ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, వారికి తాజాగా తలపెట్టిన ద్రోహానికి సుప్రీం ఆమోదం తెలిపినట్లయింది. 370వ అధికరణను తాత్కాలిక మైనదని, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి అంతర్గత సార్వభౌమత్వం లేదని చెప్పడం ద్వారా అది ఈ పని చేసింది, అసలు జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇచ్చారనే ప్రశ్నను సర్వోన్నత న్యాయస్థానం దాటవేసింది. పైగా అటువంటి హోదా లేదా ప్రతిపత్తి తాత్కాలికం కాదని, కాశ్మీర్ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన అధికారిక సంస్థలు ఇచ్చిన పవిత్రమైన హామీలో భాగమేనన్న అంశాన్ని కోర్టు విస్మరించడం విస్తుగొలుపుతోంది. జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రతినిధుల సమ్మతితోనే ఈ ప్రత్యేకహోదా అనేది జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రతినిధులతో చర్చించి అందరి సమ్మతితో రూపుదిద్దుకున్నదే ఈ ఆర్టికల్ 370. ఇది జమ్మూకాశ్మీర్ ప్రత్యేక స్వయం ప్రతిపత్తికి రాజ్యాంగపరమైన హామీని ఇస్తున్నది.

ఆర్టికల్ 370 అనేది జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించేందుకు ఉద్దేశించినదనే అంశాన్ని పట్టించుకోకుండా, కేంద్రానికి, జమ్మూ కాశ్మీర్‌కు మధ్య రాజ్యాంగ సమగ్రతను పెంపొందించేందుకు ఉద్దేశించబడిందంటూ త్రిసభ్య ధర్మాసనం తరపున ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెలువరించడం చాలా విడ్డూరంగా ఉంది. 370(1) కింద అధికారాన్ని రాష్ట్రపతి వినియోగించుకోవడమంటే రాజ్యాంగ సమగ్రత ప్రక్రియ సవ్యంగా సాగుతుండడంగా ధర్మాసనం పేర్కొనడం మరీ అతిశయంగా ఉంది. 370వ అధికరణ చరిత్రలోకి ఒక్కసారి తొంగి చూస్తే ఆర్టికల్ 370ని నీరుగార్చేందుకు పదే పదే యత్నాలు జరిగాయి. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వ నిరాకరించడం, రాష్ట్రాల అధికారాలను అంతకంతకూ హరించుకుంటూ పోతున్నది. రాష్ట్రపతి పాలన కింద కేంద్రం స్వయంగా నియమించిన గవర్నర్ ద్వారా వివిధ సందర్భాల్లో అది ఈ తంతును నిరాఘాటంగా సాగించింది.

ఈ తీర్పులోని మరీ దారుణమైన తర్కం ఏమిటంటే '370(3) అధికరణ కింద రాష్ట్రపతి జారీ చేసిన డిక్లరేషన్ సమగ్రత క్రమానికి పతాక సన్నివేశం'గా పేర్కొనడం. పైగా అది సరైన అధికార వినియోగం అని చెప్పడం.

నిపుణులైన న్యాయమూర్తులు చేసిన ఈ వాదన 371వ అధికరణలో కొన్ని ఈశాన్య రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాలకు కల్పించిన ప్రత్యేక హక్కులు లేదా అంశాలు కూడా జమ్మూ కాశ్మీర్‌కు వర్తించవని చెప్పడమే. జమ్మూ కాశ్మీర్‌కు ప్రజాసా వ్యామ్యాన్ని, స్వయంప్రతిపత్తిని దశాబ్దాలుగా నిరాకరించడానికి ఇంతకన్నా మెరుగైన సమర్ధన మరొకటి లేదేమో! జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీని శాసనసభగా పునర్ నిర్వచించడానికి 367వ అధికరణ సవరణను అధికారానికి లోబడనిదిగా కోర్టు పేర్కొన్నప్పటికీ, ఇది 370వ అధికరణను రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన నోటిఫికేషన్ చెల్లుబాటును ప్రభావితం చేయదని తీర్పు మరలా పేర్కొంది. ఈ తీర్పులోని మరో ప్రమాదకరమైన అంశమేమంటే, మోడీ ప్రభుత్వ నిరంకుశ, ఏకపక్ష చర్యలను సమర్ధించడమే. సమాఖ్యవాదం తాలూకు పరిమితమైన అంశాలను, రాజ్యాంగంలో పేర్కొన్న రాష్ట్రాల హక్కులను హరించివేసేందుకు మోడీ చర్యలు ఉద్దేశించబడ్డాయి. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడానికి దారి తీసిన, 2019లో పార్లమెంట్ ఆమోదించిన జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం చెల్లుబాటుపై అభిప్రాయం చెప్పడానికి సుప్రీం కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగంలోని 3వ అధికరణ చెల్లుబాటయ్యే రీతిలోనే ఉపయోగించారా లేదా, ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంత హోదాకు తగ్గించడానికి ఈ అధికరణను ఉపయోగించవచ్చా లేదా అన్నది ఇక్కడ విచారించాల్సిన అంశంగా వుంది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరించబడుతుందనే సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చినందున, ఈ విషయాన్ని విచారించాలనుకోవడం లేదంటూ కోర్టు పేర్కొనడం న్యాయపరమైన బాధ్యతలను దారుణంగా ఉల్లంఘించడమే. కేంద్రం ఇచ్చిన ఈ హామీ కేవలం హామీగానే వుంది తప్ప దీనికి నిర్దిష్టమైన కాల పరిమితి అంటూ ఏమీ లేదు. అదే సమయంలో, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంత ఏర్పాటు సమర్ధనీయమే అంటూ కోర్టు రూలింగ్ ఇచ్చింది. పైగా 2024 సెప్టెంబరు కల్లా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అంతేకానీ ఆ లోగా రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిర్దిష్టంగా పేర్కొనలేదు. రాజ్యాంగంలోని 3వ అధికరణ ప్రకారం, ఒక రాష్ట్రం సరిహద్దును మార్చడానికి లేదా మరో రాష్ట్రంతో విలీనం చేయడానికి లేదా కొత్త రాష్ట్రం ఏర్పడేందుకు ప్రతిపాదన ఏదైనా రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర శాసనసభకు అభిప్రాయ సేకరణ నిమిత్తం పంపాల్సి వుంటుంది. రాష్ట్ర శాసనసభ నుండి సమాధానం అందిన తర్వాత మాత్రమే పార్లమెంట్ ఆ విషయంలో శాసనం చేయగలదు. జమ్మూ కాశ్మీర్ విషయంలో 356వ అధికరణను ఉపయోగించి 2018 నవంబరులో రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు. అందువల్ల ఈ అంశంపై సంప్రదించాల్సిన రాష్ట్ర శాసనసభ లేదు.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

రాష్ట్రపతి పాలన హయాంలో, రాష్ట్ర వ్యవహారాలపై శాసనాలు చేయాల్సింది పార్లమెంట. అందువల్ల, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించే బిల్లుపై పార్లమెంట్ చర్చించి, ఆమోదించింది. ఇది, రాజ్యాంగంలోని 3వ అధికరణను బాహాటంగా ఉల్లంఘించడమే. రాష్ట్ర శాసనసభ అభిప్రాయానికి పార్లమెంట్ కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ రాష్ట్ర శాసనసభను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంది. పైగా, 3వ అధికరణ కింద, ఒక రాష్ట్రం ఉనికిలో లేకపోయినా చట్టం చేయవచ్చు అనే అంశాన్ని కోర్టు పరిష్కరించలేదన్నది ఇక్కడ ఒక మౌలిక అంశంగా ఉన్నది. లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం చెల్లుబాటు అవుతుందని కోర్టు సమర్ధించడం భవిష్యత్తులో ఇలాంటి ప్రక్రియలకు మార్గం సుగమం చేస్తుంది. పార్లమెంట్‌లో అత్యధిక మెజారిటీ వున్న పాలక పార్టీ ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం వల్ల తలెత్తిన పరిస్థితులను ఉపయోగించుకుని ఆ రాష్ట్రంలో ఒక భాగాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడం ద్వారా ఆ రాష్ట్ర హోదాను కించపరిచేలా పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించవచ్చు.

కేంద్రం ఏకపక్షంగా తీసుకున్న చర్యకు ఆమోద ముద్ర వేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్యవాద సూత్రాలకు, కేంద్ర రాష్ట్ర సంబంధాలకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుంది. భారత ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టినపుడు, కార్యనిర్వాహక (ప్రభుత్వ) కోర్టుగా సుప్రీం కోర్టు మారదనే అభిప్రాయం వుండేది. కానీ, దురదృష్టవశాత్తూ, ఆ ఆశ ఇప్పుడు సన్నగిల్లుతోంది.

/ 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం/

కవిత్వం

యుద్ధం.. యుద్ధం..

యుద్ధం ఇదొక వినాశనం
ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసే
హానికరమైన ఆలోచన!
రష్యా ఉక్రెయిన్ యుద్ధమైన
పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధమైన
కోల్పోయింది మాత్రం
ప్రపంచ యువతరమే!!
ఇదొక మానవ విధ్వంసం!
ఒక భవిష్యత్తు విచ్ఛిన్నం!
రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో
ధ్వంసం అయిపోయిన
నగరాలు ఒకవైపు!
పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధంలో
అగ్నివృక్షాల మధ్య
దగ్ధమైన గాజా
మహానగరం మరొకవైపు!!
ఇది గాజా భవిష్యత్తు భావితరాన్ని
బొంద పెట్టింది!
తల్లులు పిల్లలు మహిళలు వృద్ధులు
యుద్ధ మారణకాండలో
మసైపోయారు!
మత నిర్మాణంలో మానవత్వం
మసైపోయింది!!
నీచ రాజకీయ మూఢత్వంలో
ఊపిరివదులుతున్న పాలస్తీనా వాసులు!!
ఈ యుద్ధాలు సృష్టించే
అశాంతి మనకొద్దు!
ఈ యుద్ధాలు మనకొద్దు!
శాంతితో సహనంతో కూడిన
ప్రజా సంబంధాలు మనకు కావాలి!
ప్రపంచ దేశాల మధ్య శాంతి కావాలి
ప్రజలకు ప్రశాంతత కావాలి!!

- పూసపాటి వేదాద్రి
సెల్ : 9912197694
★

ధరలో కోత..రైతుకు వాత

- రంగుమారిన ధాన్యం కొనుగోలుకు ఆదేశాలివ్వని ప్రభుత్వం
- అయినకాడికి అమ్ముకుంటున్న అన్నదాత
- కిలోల లెక్కన కోత విధిస్తున్న వ్యాపారులు
- రబీ పనుల నేపథ్యంలో వేగంగా మాసూళ్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రంగుమారిన ధాన్యం అమ్మకాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అధికారికంగా ఇప్పటి వరకూ ఎటువంటి ఆదేశాలూ విడుదల చేయలేదు. దీంతో తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని రైతులు అయినకాడికి తెగనమ్ముకుంటున్న పరిస్థితి జిల్లాల్లోనూ నెలకొంది. కేజీల లెక్కన కోత విధిస్తున్నప్పటికీ దిక్కులేని పరిస్థితుల్లో రైతులు ధాన్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారు. దీంతో కనీసంగా లెక్కించినా ఎకరాకు రూ.ఐదువేల వరకూ నష్టపోతున్నట్లు రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు ఖరీఫ్ సాగు చేపట్టారు. తుపాను వచ్చేనాటికి దాదాపు లక్షా 60 వేల ఎకరాల్లో రైతులు మాసూళ్లు పూర్తి చేశారు. ఇంకా రెండు లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు కోత కోయలేదు. తుపాను దెబ్బకు మాసూళ్లు చేసిన ధాన్యపు రాశులు తడిచి ముద్దవ్వగా, మాసూలు చేయని పొలాలు నేలనంటి నీటిలో నానిపోయాయి. దీంతో ధాన్యం రంగుమారి, మొలకలు వచ్చాయి. తుపాను వెళ్లిపోయి వారాలు గడుస్తున్నా రంగుమారిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆదేశాలు విడుదల చేయలేదు. రంగుమారిన ధాన్యానికి సంబంధించి శాంపిల్ సేకరణపై కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. రైతులతో కనీసం మాట్లాడకుండా మండలానికి ఒక ధాన్యం శాంపిల్ తీసుకుని వెళ్లిపోయారు. రబీ సాగుకు సంబంధించి ఇప్పటికే నారుమడులు ఆలస్యమయ్యాయి. దీంతో వెంటనే నారుమడులు వేసేందుకు రైతులు హైరానా పడుతున్నారు. ఈ క్రమంలో ఖరీఫ్ మాసూళ్లు వేగంగా చేస్తున్నారు. అయితే రంగుమారిన ధాన్యం కొనుగోలు చేయపోవడంతో రైతులకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. దీంతో ఆఫ్‌లైన్‌లో మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తుండటంతో అయినకాడికి అమ్ముకుంటున్నారు. తేమ 17 శాతంకంటే ఎక్కువ ఉంటే బస్తాకు కిలో ధాన్యం తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో బస్తాకు నాలుగైదు కిలోలు రైతులు నష్టపోతున్నారు. రంగుమారిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు ఎంత చెబితే అంతన్నట్లు పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం రంగుమారిన ధాన్యం ఎక్కువగా వస్తోంది. కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దెబ్బతిన్న రైతులను ఆదుకోవడం అంటే ఇదేనా అంటూ అన్నదాత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

17 శాతం తేమ వచ్చినా కొనుగోళ్లు ఆలస్యమే

రైతుభరోసా కేంద్రంలో తేమ 17 శాతమే వచ్చినప్పటికీ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం లేదు. మరో రెండు రోజులు ఆరబెట్టాలంటూ రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. ధాన్యం సంచుల్లో పట్టిన తర్వాత కూడా ధాన్యం తీసుకెళ్లకుండా రోజుల తరబడి ధాన్యం కళ్లాల్లోనే ఉంచుతున్నారు. గడిచిన రెండు రోజులుగా వాతావరణం మబ్బుగా ఉంటుంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే తుపాను కోలుకోలేని దెబ్బతీసింది. వర్షం కురిసి ఉన్న ధాన్యం కూడా తడిస్తే ఏం చేయాలంటూ రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రంగుమారిన ధాన్యం కొనుగోలుకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు.

ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ ఫేస్‌బుక్ పేజ్ హ్యాక్

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ తన ఫేస్‌బుక్ పేజ్ హ్యాక్ అయిందని ప్రకటించారు. గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో తన ఫేస్‌బుక్ పేజీ యాక్సెస్‌లో లేదని ఆమె తెలిపారు. ఈ మేరకు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

నంద్యాలలో ఘోర ప్రమాదం

- ఆటో డ్రైవర్, ప్రయాణికుడు మృతి
- వ్యాన్‌లో ఏడు గేదెలు మృతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం రైతునగరం వెళ్లే దారిలో నూనెపల్లె ఫ్లైఓవర్ దిగగానే ట్రిబుల్ ఆర్ కిచెన్ హోటల్ ఎదురుగా శనివారం డిసిఎం వ్యాన్, లారీ ఢీ కొనగా మధ్యలో ఆటో చిక్కుకొని ఇద్దరు మృతి చెందగా, మరో మహిళ, చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. డిసిఎం వ్యాన్‌లో ఉన్న ఏడు గేదెలు మృతి చెందాయి. రెండు భారీ వాహనాల మధ్యలో చిక్కుకున్న ఆటో నుజ్జునుజ్జయింది. స్థానికులు, ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ తెలిపిన వివరాల మేరకు... నంద్యాల పట్టణంలోకి మధ్యాహ్నం రెండు గంటలకు భారీ వాహనాలకు అనుమతి ఉంది. ఆ సమయంలో ఓ లారీ పట్టణంలోకి వెళ్లేందుకు డ్రైవరు తిప్పుకుంటుండగా నంద్యాల నుండి సంతలో పశువులను కొనుక్కొని రైతునగరం వైపునకు పోయేందుకు డిసిఎం వ్యాన్ డ్రైవర్ వేగంగా నూనెపల్లె బ్రిడ్జి మీద అతివేగంగా వచ్చాడు. దీంతో రైతునగరం నుండి బనగానపల్లెకు చెందిన ఆటో పట్టణంలోకి వస్తుండగా రెండు లారీల మధ్య చిక్కుకుని నుజ్జునుజ్జయింది. బనగానపల్లెకు చెందిన ఆటో యజమాని భాస్కర్ ఆటోలో గాజుల ఇక్బాల్ తన భార్యను నంద్యాలలోని లైఫ్ హాస్పిటల్‌లో చూపించేందుకు వచ్చాడు. ఆటో ప్రమాదంలో ఆటో యజమాని భాస్కర్, గాజుల ఇక్బాల్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఇక్బాల్ భార్య గాజుల ఆఫ్రిన్, ఆఫ్రిన్ కూతురు అక్సాలను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే డిసిఎం వ్యాన్‌లో ఉన్న ఏడు మూగజీవాలు సైతం అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి లో పనిచేయుటకు ఉద్యోగులు కావలెను

ప్రజాశక్తి పత్రిక **హెడ్ ఆఫీస్, కుంచనపల్లిలో** పనిచేయుటకు **అనువాదకులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, పేజీడిజైనర్లు, డి.టి.పి ఆపరేటర్లు(తెలుగు), హార్డ్‌వేర్ టెక్నీషియన్‌లు, ఆఫీస్ అటెండర్లు (male/female) కావలెను.** ఇంటర్/డిగ్రి కనీసం పాస్ అయి ఉండవలెను. పత్రికలలో పని చేసిన అనుభవం కల్గినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు నెం. **9494098968** ను సంప్రదించగలరు.

సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

- తహశీల్దార్ కార్యాలయం ముట్టడించిన అన్నదాతలు
- సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, బిజెపి నాయకుల మద్దతు

ప్రజాశక్తి-ఉరవకొండ

హంద్రీనీవా నీటిని జిబిసికి మళ్లించి ఆదుకోవాలని అధికారుల కాళ్లు పట్టుకున్నా కనికరించరా..? అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం అనంతపురం-బళ్లారి 42వ జాతీయ రహదారిపై బైఠాయించి విడపనకల్ మండలానికి చెందిన రైతులు రాస్తారోకో నిర్వహించారు. వీరికి సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రూ.లక్షలు పెట్టుబడు లు పెట్టి పంటలు సాగు చేస్తే నీళు లేక పంటలు ఎండిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చేతికి వచ్చే సమయంలో నీరందకపోతే ఎలా అని వాపోయారు. ఈసమయంలో కుటుంబాలతో కలిసి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వచ్చి సమస్య పరిష్కరించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని భీష్మించుకుని కూర్చున్నారు. జిబిసి కాలువ నీటిని నమ్ముకుని వేల ఎకరాల్లో మిరప, పత్తి, జొన్న, తదితర పంటలు వేశామన్నారు. ఇప్పుడు ఉన్నట్టుండి అర్ధాంతరంగా అధికారులు నీళ్లు నిలిపివేస్తే పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు రెండు గంటల నుంచి తహశీల్దార్ కార్యాలయం, జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తారోకో విరమించాలని కోరిన సిఐ, ఎస్ఐ కాళ్లపై పడి రైతులు వేడుకున్నారు. తర్వాత ఆలస్యంగా వచ్చిన తహశీల్దార్ ఈరమ్మ కారును అడ్డుకుని నిరసన తెలిపారు. ఇందుకు తహశీల్దార్ ఈరమ్మ స్పందిస్తూ సమస్యను జిల్లా అధికారులకు వివరించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు, బిజెపి నాయకులు నారాయణస్వామి, టిడిపి నాయకులు బీడీ చిన్నమారయ్య, హనుమంతు, తిమ్మరాజు, రాజేష్, నాగరాజు, జనసేన నాయకులు గోపాల్, చంద్రశేఖర్, వందలాదిమంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు చేసి చంద్రబాబులా వదిలేయం

- వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి
- భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేల బృందం

ప్రజాశక్తి-భోగాపురం

చంద్రబాబులా శంకుస్థాపనలు చేసి వదిలేయడం తమకు తెలీదని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ఉత్తరాంధ్రకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. అనంతరం విమానాశ్రయ ప్రాంతంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు వలె ఎన్నికల ముందు శంకుస్థాపనలు చేసి ఓట్లు దండుకోవడం తమకు తెలియదన్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ప్రతి ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉందని చెప్పారు. ఉత్తరాంధ్రలో అనేక ప్రాజెక్టులకు జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. 25 నుంచి 30 నెలల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి.. జిఎంఆర్ సంస్థకు సూచించారని వెల్లడించారు. అందుకు అనుగుణంగా వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతికి చోటు లేకుండా విమానాశ్రయ భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. కేవలం కావాలనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని కొట్టిపారేశారు. ముందుగా విమానాశ్రయ పనులను ఎమ్మెల్యేల బృందం పరిశీలించింది. రన్‌వే, టెర్మినల్, పరిపాలన విభాగం భవనాల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను జిఎంఆర్ సంస్థ ప్రతినిధి రామరాజు మ్యాప్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎం.వి.వి సత్యనారాయణ, ఎమ్మెల్యేలు ధర్మాన క్రిష్ణదాస్, బొత్స అప్పలనర్సయ్య, కళావతి, అదీప్‌రాజ్, కంబాల జోగులు, అలజంగి జోగారావు, ఆర్‌డిఒ సూర్యకళ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

జనవరి 23న శంబర సిరిమానోత్సవం

పార్వతీపురంరూరల్ : శంబర పోలమాంబ జాతరను రాష్ట్ర ఉత్సవంగా వచ్చే జనవరి 22, 23, 24న నిర్వహిస్తున్నట్టు ఆర్‌డిఒ కె.హేమలత తెలిపారు. 23న జాతర ప్రధాన ఘట్టం సిరిమానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శంబర జాతరపై శనివారం ఆర్‌డిఒ తన కార్యాలయంలో సమావేశం జరిగింది. జిల్లా దేవాదాయశాఖ అధికారి డివివి ప్రసాదరావు జాతర తేదీలను వివరించారు. ఈనెల 18న పెద్దమ్మ వారి చాటింపుతో ప్రారంభమై 2024 మార్చి 26 జరిగే చండి హోమం, మహాన్నదానంతో ఉత్సవాలు ముగుస్తా యన్నారు. జనవరి 22న తొలేళ్లు, 23న సిరిమానోత్సవం, 24న అనుపోత్సవం జరుగుతాయని చెప్పారు. జనవరి 30 నుండి మార్చి 26వరకు మారు జాతర పది వారాలు జరుగు తాయని వివరించారు. డీఎస్పీ జి.మురళీధర్ మాట్లాడుతూ నలుగురు డిఎస్‌పిలు, 12 మంది సిఐలు, 38 మంది ఎస్‌ఐలతో సహా మందిని గత ఏడాది బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో జిల్లా విపత్తు స్పందన అధికారి కె శ్రీనివాస బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి ఓ ప్రభాకరరావు, ప్రజా రవాణా డిపో మేనేజర్ ఇకెకె దుర్గ, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి వినోద్, సాలూరు తహశీల్దార్ ఆర్.బాలమురళి, మక్కువ ఎంపిడిఒ పి.దేవ కుమార్, ఇఒ వివి నారాయణ పాల్గొన్నారు.

भारत सरकार - भारत प्रभुत्वमु, मिनिस्ट्री

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
సత్యమేవ జయతే
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
R.P. No.138/2018 in O.A. No.755/2016

(1) **బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెంచుపేట బ్రాంచ్, తెనాలి వర్సెస్ శ్రీమతి తాళ్లూరి సరళ & ఇతరులు** మధ్యనున్న ఒ.ఎ. **నెం.755/2016 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **16.02.2018 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.31,79,983/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల డబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు)**, నెలవారి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి. నెం.138/2018** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) **శ్రీమతి తాళ్లూరి సరళ, భర్త: రమేష్ బాబు**, డి.నెం.1-73, ఇటుకంపాడు గ్రామం, పొన్నూరు మండలం, తెనాలి, గుంటూరు జిల్లా.
(CD-2) **మెస్సర్స్ శ్రీ హరి హర కోల్డ్ స్టోరేజ్** ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ ప్రొప్రయిటర్: శ్రీ చందు దశరథ రామయ్య, తండ్రి:లేటు వెంకటాద్రి, డి.నెం.5-198, బుర్రిపాలెం గ్రామం, తెనాలి మార్కెట్, గుంటూరు జిల్లా
(CD-3) **శ్రీ చందు దశరథ రామయ్య**, తండ్రి: లేటు వెంకటాద్రి, మెస్సర్స్ శ్రీ హరి హర కోల్డ్ స్టోరేజ్ ప్రొప్రయిటర్, డి.నెం.5-198, బుర్రిపాలెం గ్రామం, తెనాలి మార్కెట్, గుంటూరు జిల్లా.
(CD-4) **శ్రీమతి చందు సరస్వతి**, భర్త: దశరథ రామయ్య, డి.నెం.5-198, బుర్రిపాలెం గ్రామం, తెనాలి మార్కెట్, గుంటూరు జిల్లా.
(CD-5) **శ్రీ చందు కుమారస్వామి**, తండ్రి: దశరథ రామయ్య, డి.నెం.5-198,బుర్రిపాలెం గ్రామం, తెనాలి మార్కెట్, గుంటూరు జిల్లా
(CD-6) **శ్రీ చందు నాగలక్ష్మి**, తండ్రి: దశరథ రామయ్య, డి.నెం.5-198, బుర్రిపాలెం గ్రామం, తెనాలి మార్కెట్, గుంటూరు జిల్లా.

(3) **తేది 31.08.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 62,15,783.91** (తేది 31.08.2023 వరకు వడ్డీ లెక్కించడమైనది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 19-01-2024 సా॥ 4 గం.ల వరకు — వేలం తేది: 22-01-2024

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్	ఎ. 1.99 సెంట్లు వ్యవసాయ/పల్లం భూమి	రూ. 1,39,47,500/-	రూ. 13,94,750/-	రూ. 1,00,000/-	ఉ॥11.00 - మ॥ 12.00 గం.ల వరకు

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **బ్యాంక్ ఆఫ్ ఇండియా చెంచుపేట బ్రాంచ్** వారి Intermediary Inward Outward Remittance **అకౌంట్ నెం. 864690200000033, IFSC Code: BKID0008646** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిస్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **20.01.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసు కొనుటకు **శ్రీ కిషన్ దాన్వత్, బ్రాంచ్ హెడ్ (ఫోన్ నెం.9059929333, 08644-229244),** ఇ-మెయిల్ ఐడి: **Chenchupeta. Visakhapatnam@bankofindia.co.in & Vijayawada.Legal@bankofindia.co.in** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూలు (డాక్యుమెంట్ నెం.3597/2005, తేది: 04.07.2005 మరియు డాక్యుమెంట్ నెం. 405/2006 తేది 06.02.2006 ప్రకారం CDR-5 కు చెందిన ఆస్తి) :
గుంటూరు జిల్లా, తెనాలి-ఎస్.ఆర్.ఒ, తెనాలి మండలం, బుర్రిపాలెం గ్రామం & పంచాయతీ, డి.నెంలు. 242/1, 2 మరియు 243/3, రీసర్వే డి.నెం. 242/1 మరియు 2 నందు **ఎ. 1.99 సెంట్లు వ్యవసాయ/పల్లం భూమి: డాక్యుమెంట్ నెం. 3597/2005 గల ఎ. 1.4925 సెంట్లు ఆస్తికి హద్దులు:** తూర్పు: చావలూరి కెనాల్, దక్షిణం: రెడ్రోతు వెంకట సుబ్బయ్య యొక్క ఆస్తి, పడమర: వ్యవసాయ కాలువ & కోలపల్లి కోటేశ్వరరావు యొక్క ఆస్తి, ఉత్తరం: కొంతమేర వాలె గోపయ్య మరియు కొంతమేర శ్రీ కోలపల్లి కోటేశ్వరరావు ఆస్తి. **డాక్యుమెంట్ నెం. 405/2006 గల ఎ. 0-50 సెంట్లు ఆస్తికి హద్దులు:** తూర్పు: వాలె గోపయ్య మిగతా ఆస్తి, దక్షిణం: కోలపల్లి కోటేశ్వరరావు యొక్క ఆస్తి, పడమర: వ్యవసాయ కాలువ, ఉత్తరం: చందు నాగేశ్వరరావు యొక్క ఆస్తి.
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.01-12-2023 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రెంటచింతల బ్రాంచి, రెంటచింతల, పల్నాడు జిల్లా-522421.

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ బంగారు ఆభరణములు హామిపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను **ది.04.01.2024, గురువారం, సాయంత్రం 4-00 గంటలకు** బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

అకౌంట్ నెం.	అకౌంట్ పేరు & చిరునామా	స్థూలబరువు
047630100345788	అన్నపురెడ్డి రమణ, భర్త: చిన్నపిచ్చయ్య, డి.నెం.4-35, రెంటచింతల.	9.00 గ్రాములు

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 5.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** రిజర్వుధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది: 16.12.2023, ప్రదేశం: రెంటచింతల — **సం/- బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

बैंक ऑफ इंडिया Bank of India BOI
బాలానగర్ శాఖ, 7-4-194/5, గ్రౌండ్ ఫ్లోర్, శివ్ గణేష్ కాంప్లెక్స్, బాలానగర్, హైదరాబాద్-500011.

డిమాండ్ నోటీసు
షార్ఫెసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ పేర్కొన్న పార్టీలైన మీరందరికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు విడివిడిగా నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి అక్నాలెడ్జిమెంట్ అందలేవు. ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుతూ నోటీసును స్వీకరించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, చట్టం క్రింద కంటెంప్లేటెడ్‌గా వడ్డీ& ఖర్చులతో దీని బకాయిలను రియలైజ్‌చేయుటకు దిగువ పేర్కొన్న ఆస్తిపై బ్యాంకు ముందుకుసాగుతుంది. బ్యాంకుకు అందుబాటులోగల ఏవేని ఇతర అంశాలకు పక్షపాతంలేకుండా మీ చిరునామాకు ఈ నోటీసు పంపబడినదని పేర్కొనుట అవసరంలేదని భావిస్తున్నాము.

ఋణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా	ఎన్‌పిఏ తేదీ/ డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తాలు	ఆస్తుల వివరణ
1. శ్రీమతి ముఖె ఉషారాణి (ఋణగ్రహీత- తాకట్టుదారు) ఇ.నం.6-78, ఇందిరా కాలనీ, పెద్దపాడు మండలం, వసంతవాడ, ప.గోదావరి, ఆం.ప్ర.-534437. **శ్రీమతి ముఖె ఉషారాణి (ఋణగ్రహీత- తాకట్టుదారు)** ఫ్లాట్ నం.101, మొదటి అంతస్తు, ఇ.నం.49-416/513/101, ప్లాట్ నం.512 & 513, బి.కె.రెసిడెన్సీ, పద్మానగర్ ఫేజ్-2, ఖుత్బుల్లాపూర్ గ్రామం, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ-500055. **2. శ్రీ ముఖె శంకర్ రావు (సహ-ఋణగ్రహీత)** ఇ.నం.6-78, ఇందిరా కాలనీ, పెద్దపాడు మండలం, వసంతవాడ, ప.గోదావరి, ఆం.ప్ర.-534437. **శ్రీ ముఖె శంకర్ రావు (సహ-ఋణగ్రహీత)** ఫ్లాట్ నం.101, మొదటి అంతస్తు, ఇ.నం.49-416/513/101, ప్లాట్ నం.512 & 513, బి.కె.రెసిడెన్సీ, పద్మానగర్ ఫేజ్-2, ఖుత్బుల్లాపూర్ గ్రామం, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ-500055.	ఎన్‌పిఏ తేదీ: **28.10.2023,** డిమాండ్ నోటీసు తేది: **01.11.2023**	రూ. **46,51,880.03** పై.లు (నోటీసు తేదీ వరకు కాంట్రాక్చువల్ బకాయిలు) మరియు బ్యాంకుచేత వెచ్చించిన వ్యయాలు మరియు ఖర్చులు, చార్జీలన్ని మరియు నెలవారీతో 9.00% వార్షికంతో దానిపై చక్రవడ్డీతో తదుపరి వడ్డీతో.	**స్థిరాస్తుల తాకట్టు:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్‌ఎంసి సర్కిల్, మండలం పరిధిలో ఖుత్బుల్లాపూర్ గ్రామం యొక్క పద్మానగర్ ఫేజ్-2 వద్దగల బ్లాక్ నం.49 క్రింద కవరుచేయబడిన సర్వే నం.94లో 400చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నం. 93,94,96,99,107& 109 లో 400చ.గ.లు విస్తీర్ణం, ప్లాట్ నం.512 పై 800చ.గ.లకుగాను 33.33చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు "బి.కె.రెసిడెన్సీ" యొక్క భవన కాంప్లెక్స్ లో 1100చ.అ. (ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్‌తోసహా) నిర్మాణ ఏరియాతో ఇ.నం.49-416/6/513/101, మొదటి అంతస్తులో ఫ్లాట్ నం.101 వద్దగల స్థిరాస్తుల ఈక్విటేబుల్ తాకట్టు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నం.104. **ఎస్‌ఆర్‌ఓ ఖుత్బుల్లాపూర్ వద్ద పత్రం నం. 30183/2022 తేది: 07.11.2022** ఆధారంగా రిజిస్టరైన సేల్ డీడ్.

తేది: 16.12.2023, ప్రదేశం: హైదరాబాద్. — **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.**

హిందుజా లీలాండ్ ఫైనాన్స్
కార్పొరేట్ ఆఫీసు: 27ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యాండీ, చెన్నై-600032. సిఐఎన్: యు65993ఎంహెచ్2008పిఎల్‌సి384221.
బ్రాంచి ఆఫీసు: శ్రీ ఉదయ కుమార్ ఎన్, స్టేట్ ఆఫీస్-ఎల్ఎపి, 4వ అంతస్తు, శివ్‌రాజ్ కాంప్లెక్స్ 2, నం: 480, అన్నా శాలై, నందనం-600035 మొబైల్ నం.:9363542420.

స్వాధీనతా ప్రకటన
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, **2002** యొక్క సెక్షన్ **13(4)**తో చదువబడే, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ **2002** యొక్క రూల్ **8(2)** క్రింద.

ఏదైతే, హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్ఎల్ఎఫ్) యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఋణగ్రహీతలు మరియు సహ-ఋణగ్రహీతలు మొత్తాలను పూర్తిగా తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే ఆర్డినెన్స్ (ఇది ఆర్డినెన్స్‌కు మించినది కాదు దీనిని చట్టంగా పేర్కొనబడుతుంది) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై ఋణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సహ-ఋణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్ఎల్ఎఫ్) కు చెల్లింపులుచేయుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	ఫైల్ నం.లు	ఋణగ్రహీతలు& సహ-ఋణగ్రహీత పేరు& చిరునామా	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	బకాయి మొత్తాలు
1	APHOHY00505 & TNCPCOC000185	1. మెసర్స్ ధనలక్ష్మి టెక్స్‌ట్రేడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 2. మెసర్స్ కళానికేతన్ సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3. శ్రీ నాగభూషణం వేములూరు, 4. శ్రీమతి వేములూరి సువర్చలా	11.07.2023	12-12-2023	11.07.2023 నాటికి రూ. **6,66,20,673/-** (రూపాయలు ఆరు కోట్ల అరవై ఆరు లక్షల ఇరువై వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే)
		షెడ్యూలు ఆస్తి: కృష్ణా జిల్లా, ఎస్.ఆర్.ఒ.పటమట పరిధుల్లో మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో సిద్ధార్థ కాలేజి వెనుకవైపు టెక్నికల్ నగర్, 3వ లైన్ లో గల ఆర్.ఎస్.నం.18/2, ఓల్డ్ మున్సిపల్ వార్డు నం.32/1, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.30, పాత అసెస్మెంట్ నం.344422ఎ, 34422బి, ప్రస్తుత అసెస్మెంట్ నం.263103, డోర్ నం.60-6-6/1 లో 452.32చ.గ.లు లేదా 378.19మీ.ల విస్తీర్ణంతో నిర్మించిన, ఎ.ఆర్.సి.సి. రూఫ్డ్ బిల్డింగ్. **సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ 59.0అ.లు, దక్షిణం: 69.0అ.ల పి/ఓ పిన్నమనేని వేంకటేశ్వర రావు వైపు ఈ ఆస్తి యొక్క ప్రహారీగోడ, పడమర: 59.0అ.ల పి/ఓ కాట్రగడ్డ వీర రాఘవయ్య వైపు ఈ ఆస్తి యొక్క ప్రహారీగోడ, ఉత్తరం: మజేటి వెంకట రామకృష్ణ మోహన రావు ఆస్తి 69.0అ.లు.			
2	ATVJVI00926	1. మెసర్స్ ప్రాక్రిత్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2. శ్రీ కొల్లిపోటి వి. రాయుడు & 3. శ్రీమతి రమ్య కొల్లిపోటి వి. రాయుడు	21.06.2023	12-12-2023	26.08.2023 నాటికి **రూ.5,42,41,202/-** (రూపాయలు ఐదు కోట్ల నలభై రెండు లక్షల నలభై ఒక వేల రెండు వందల రెండు మాత్రమే)
		షెడ్యూలు ఆస్తి: కృష్ణా జిల్లా, ఎస్.ఆర్.ఒ.పటమట పరిధుల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో పటమట అసెస్మెంట్ నం. ఆశ్రమం రోడ్, మున్సిపల్ వార్డు నం.28/3, ఆర్.ఎస్.నం.71/1 లో నీటి నల్లా కనెక్షన్, మెట్లు మొ॥వాటితో ఇతర ఉమ్మడి ఈజిమెంటరీ హక్కులు మరియు సదుపాయాలన్నింటితోపాటు 5వ అంతస్తులో సింగిల్ రూమ్‌తో 3100చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు 300.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 4వ అంతస్తులో ఏదైతే డ్యూప్లెక్స్ ఫ్లాట్ నం.టి-1లో "అన్నపూర్ణ టవర్స్" పేరు& స్టైల్ క్రింద నిర్మించిన ఏదైతే అపార్టుమెంట్లలో 1700చ.అ.లు లేదా 1421.42చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నిర్మించిన 141.6చ.గ.లు లేదా 118.45చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. **సరిహద్దులు: షెడ్యూలు "ఎ" (పూర్తి ల్యాండ్ సరిహద్దులు):** తూర్పు: కె. నాగేశ్వర రావు& ఇతరుల ఆస్తులు, దక్షిణం: రోడ్డు, పడమర: 33.0 అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కాకర్ల వాణి కుమారి& ఇతరుల ఆస్తులు. **షెడ్యూలు "బి" (ఫ్లాట్ సరిహద్దులు):** తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ స్పేస్ బి/డబ్ల్యు ఈ ఫ్లాట్ & ఫ్లాట్ నం. టి2.			
3	ATVJVI00710	1. మెసర్స్ శ్రీ వరలక్ష్మి ఏజెన్సీస్, 2. శ్రీ సప్పా వీర వెంకట సత్యనారాయణ, 3. శ్రీమతి సప్పా శ్యామల	26.08.2023	12-12-2023	26.08.2023 నాటికి **రూ.11,33,50,440/-** (రూపాయలు పదకొండు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై వేల నాలుగు వందల నలభై మాత్రమే)
		ఆస్తి యొక్క షెడ్యూలు: ఆస్తి-1: కృష్ణా జిల్లా, ఎస్.ఆర్.ఓ.గుడివాడ పరిధుల్లో గుడివాడ మున్సిపాలిటీ పరిధుల్లో వార్డు నం.16 లో గల ఆర్.ఎస్.నం.134/2, డోర్ నం.16/330-3, అసెస్మెంట్ నం.1068014486 లో 150చ.గ.లు లేదా 125.41చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ + 3 పై అంతస్తులుతో కలిగియున్న ఎ.ఆర్.సి.సి. రూఫ్డ్ భవనము. **సరిహద్దులు:** తూర్పు: కొ-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యొక్క ప్రహారీగోడ 37.6అ.లు, దక్షిణం: మున్సిపల్ బజార్ 33.6అ.లు, పడమర: నారెడ్ల ఝాన్స్ ఆస్తి 38.6అ.లు, ఉత్తరం: సంగిరెడ్డి దుర్గా రావు ఆస్తి 38.6అ.లు. **ఆస్తి-2:** షాప్ నం.1-ఆర్.ఎస్.నం.189/2, డాక్యుమెంట్ నం.6193/2012 తేది: 16.10.2012 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా శ్యామల, భర్త వీర వెంకట సత్యనారాయణకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.1, అసెస్మెంట్ నం.1068020075 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.1 కొరకు 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.1 సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై& మున్సిపల్ రోడ్డు, దక్షిణం: షాప్ నం.2, పడమర: షాప్ నం.27, ఉత్తరం: ఎస్కలేటర్, ఓపెన్ టు స్కై, మున్సిపల్ రోడ్. **ఆస్తి:3: షాప్ నం.26:** ఆర్.ఎస్.నం.189/2, దీని డాక్యుమెంట్ నం.6194/2012 తేది: 16.10.2012 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా శ్యామల, భర్త వీర వెంకట సత్యనారాయణకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.26, అసెస్మెంట్ నం.1068020105 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 6.50చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.26 కొరకు 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.26 సరిహద్దులు:** తూర్పు: షాపు నం.2, దక్షిణం: షాప్ నం.25, పడమర: 9.0అ.ల వెడల్పు కారిడార్, ఉత్తరం: షాపు నం.27. **ఆస్తి:4: షాప్ నం.2:** దీని డాక్యుమెంట్ నం.6198/2012 తేది: 16.10.2012 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి కోటేశ్వర రావు కు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.2, అసెస్మెంట్ నం.1068020076 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.2 కొరకు 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.2 సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై& మున్సిపల్ రోడ్, దక్షిణం: షాప్ నం.3, పడమర: షాపు నం.26, ఉత్తరం: షాపు నం.21. **ఆస్తి:5: షాప్ నం.3:** దీని డాక్యుమెంట్ నం.6199/2012 తేది: 16.10.2012 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా వీర వెంకట సత్యనారాయణ తండ్రి కోటేశ్వర రావుకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.3, అసెస్మెంట్ నం.1068020077 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.3 కొరకు 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.3 సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై& మున్సిపల్ రోడ్, దక్షిణం: షాప్ నం.4, పడమర: షాపు నం.25, ఉత్తరం: షాపు నం.22. **ఆస్తి:6: షాప్ నం.25:** దీని డాక్యుమెంట్ నం.6200/2012 తేది: 16.10.2012 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా వీర వెంకట సత్యనారాయణ తండ్రి కోటేశ్వర రావుకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.25, అసెస్మెంట్ నం.1068020104 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 6.50చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.3 కొరకు 6.50చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.25 సరిహద్దులు:** తూర్పు: షాపు నం.3, దక్షిణం: షాప్ నం.24, పడమర: 9.0అ.ల వెడల్పు కారిడార్, ఉత్తరం: షాపు నం.26. **ఆస్తి:7: షాప్ నం.4:** దీని డాక్యుమెంట్ నం.1158/2017 తేది: 20.03.2017 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా వీర వెంకట సత్యనారాయణ తండ్రి కోటేశ్వర రావుకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.4, అసెస్మెంట్ నం.1068020078 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.4 కొరకు 15.0చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 510.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.4 సరిహద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై& మున్సిపల్ రోడ్, దక్షిణం: షాప్ నం.5, పడమర: షాపు నం.24, ఉత్తరం: షాపు నం.3. **ఆస్తి:8: షాప్ నం.24:** దీని డాక్యుమెంట్ నం.1158/2017 తేది: 20.03.2017 ఆధారంగా రిజిస్టర్డు సేల్ డీడ్ ద్వారా శ్రీమతి సప్పా వీర వెంకట సత్యనారాయణ తండ్రి కోటేశ్వర రావుకు చెందిన డోర్ నం.16/330-1-షాప్ నం.24, అసెస్మెంట్ నం.1068020103 గల అన్ని ఇతర ఉమ్మడి వసతులతోపాటు 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2797.7/9చ.గ.లకుగాను 6.50చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగంతో. **1వ ప్రతి: 2797.7/9చ.గ.లకుగాను షాప్ నం.24 కొరకు 6.50చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని భాగం. సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దాసిక జగన్నాథం, వురిటి నాగయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: మున్సిపల్ బజార్. **2వ ప్రతి: 215.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాప్ నం.24 సరిహద్దులు:** తూర్పు: షాపు నం.4, దక్షిణం: షాప్ నం.23, పడమర: 9.0అ.ల వెడల్పు కారిడార్, ఉత్తరం: షాపు నం.25.			
4	ATVJV100966	1. మెసర్స్ పద్మజా ట్రేడర్స్, 2. మెసర్స్ కార్తిక ఏజెన్సీస్, 3) శ్రీ చెరుకూరి కామ ప్రసాద్ & 4) శ్రీమతి చెరుకూరి పద్మజా	25.08.2023	12-12-2023	22.08.2023 నాటికి **రూ.4,67,40,686/-** (రూపాయలు నాలుగు కోట్ల అరవై ఏడు లక్షల నలభై వేల ఆరు వందల ఎనభై ఆరు మాత్రమే)
		ఆస్తి యొక్క షెడ్యూలు: ఆస్తి-1: ఎస్ఆర్ఓ గుంటూరు జిల్లా పరిధుల్లో గుంటూరు లో గల టి.పి.నం.12, పాత అసెస్మెంట్ నం.17416/బి, ప్రస్తుత అసెస్మెంట్ నం.58920 ప్రకారం ప్లాట్ నం.లు 45&46గల గుంటూరు గ్రామం యొక్క డోర్ నం.438 లో 293.1/2చ.గ.లు లేదా 245.83చ.మీ.ల విస్తీర్ణంలో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఏ.ఆర్.సి.సి. రూఫ్డ్ భవనము. **డోర్ నం.8-21-8/3 సరిహద్దులు:** తూర్పు: 40'.0" వెడల్పు బజార్, దక్షిణం: పాటిమల్లా ఊర్మిలకు చెందిన ల్యాండ్, పడమర: బొడ్డపాటి ఇందిరా దేవికు చెందిన ల్యాండ్, ఉత్తరం: లగాదాస్ని లింగయ్యకు చెందిన ల్యాండ్.			

తేది: 12.12.2023
ప్రదేశం: విజయవాడ& గుడివాడ
మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్ఎల్ఎఫ్) తరపున అధీకృత అధికారి.

తల్లి తరువాత తల్లి

- వండటం, తినిపించడం అన్నీ వారే
- అయినా కనికరం లేని ప్రభుత్వం
- అంగన్‌వాడీలపై మొండి వైఖరి
- రికార్డులు స్వాధీనం చేసుకోవాలని సూపర్‌వైజర్ల ఆదేశాలు
- వెంటనే సమస్యను పరిష్కరించాలని సిఐటియు డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పిల్లలను కనీ పెంచడం తల్లి బాధ్యత అని చెబుతారు. అటువంటి తల్లి కుటుంబ జీవనం కోసం కూలీ పనులకు వెళుతూ పిల్లలను వదిలేసి వెళితే వారి మంచీ చెడు చూసుకుని వారికి తిండిపెట్టడం, తినకపోతే బతిమిలాడి, కథలు చెప్పి సొంత బిడ్డల్లా కంటికి రెప్పలా కాపాడుతూ వారి కడుపు నింపేది అంగన్‌వాడీలు. ఇప్పటికీ ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పిల్లలు అంగన్‌వాడీలు పెడితేనే అన్నం తినేంతగా అలవాటుపడ్డారు. అలా కడుపునింపే అంగన్‌వాడీలు నేడు వారు కడుపు నింపుకోవడం కోసం సమ్మెలోకి వెళ్లారు. అయినా ప్రభుత్వానికి కనికరం లేదు. మొండిగా వ్యవహరిస్తోంది. ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరితే విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతోంది. దీనిపై అంగన్‌వాడీలు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని నాయకులు చెబుతున్నారు. మరోవైపు సెంటర్లలో రికార్డులు స్వాధీనం చేసుకోవాలని సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీచేశారు. వారు సెంటర్లకు చేరుకుని తాళాలు పగులకొట్టించి రికార్డులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ చర్యను చాలా ప్రాంతాల్లో ప్రజలే అడ్డుకుంటున్నారు. సెంటర్లలో వస్తువులేమైనా పోతే దానికి సూపర్‌వైజర్లు, అందులోకి వెళ్లినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని అంగన్‌వాడీలు హెచ్చరిస్తున్నారు.

12వ తేదీ నుండి అంగన్‌వాడీ సంఘాలు సమ్మెలోకి వెళ్లినా ప్రభుత్వంలో చలనం లేదు. చర్చించినా గ్రాట్యుటీ, మెరుగైన వేతనం వంటి ప్రధాన అంశాలను దాటేస్తున్నారు. దీంతో సెంటర్లకు తాళాలు పడ్డాయి. వాటిని వెంటనే తెరవాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కలెక్టర్ల ఆదేశాల మేరకు వాటిని వార్డు, విలేజ్ సెక్రటేరియట్ సిబ్బంది తాళాలు పగులగొట్టి తెరుస్తున్నారు. దీనిపై గ్రామాల్లో ప్రజల నుండి ప్రతిఘటన వస్తోంది. వార్డు సెక్రటరీలు కూడా కలిసిమెలిసి పనిచేయాల్సిన వాళ్లం ఇలా ఘర్షణ పెట్టుకోలేమని తేల్చిచెబుతున్నారు. సిఐడిఎస్ ప్రాజెక్టు అధికారులు మాత్రం బలవంతంగా తాళాలు పగులకొట్టించి తెరిపిస్తున్నారు. డ్వాక్రా సంఘాల మహిళలను పిలిపించి పిల్లలకు భోజనం వండాలని కోరగా రోజుకు రూ.500 కూలీ ఇస్తేనే చేసి పెడతామని వారు తేల్చిచెప్పారు.

వారి పని వెలకట్టలేనిది

అంగన్‌వాడీ సెంటర్లలో వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు ఉదయం 8.30 గంటలకల్లా సెంటర్‌కు చేరుకుని శుభ్రం చేస్తారు. అనంతరం పిల్లలకు వంట మొదలుపెడతారు. మరోవైపు ఇంటింటికీ తిరిగి పిల్లలను తీసుకురావడం, తల్లులు పనికి వెళితే చిన్న పిల్లలను చంకనేసుకుని తీసుకెళ్లడం అన్నీ అంగన్‌వాడీలే చేస్తుంటారు. మారాం వేస్తే వారికి సర్దిచెప్పడం, సమయానికి మెనూ ప్రకారం భోజనం తినిపించడం చేస్తుంటారు. 12 గంటలకు నిద్రపుచ్చుతారు. సాయంత్రం మరలా పిల్లలందరినీ వెంటబెట్టుకుని వెళ్లి ఇళ్లదగ్గర వదలిపెట్టి వస్తుంటారు. నిజంగా వారు చేసే సేవలు వెలకట్టలేనివి. అంగన్‌వాడీ విధుల్లో ఉన్న వారిలో ఎక్కువ మంది దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులవారే. అలాగే ఒంటరి మహిళలు ఎక్కువే.

ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలి సిఐటియు డిమాండ్

అంగన్‌వాడీలకు సిఎం ఇచ్చిన హామీని అమలు చేయాలని మాత్రమే కోరుతున్నారని, వేతనాలు పెంపు, గ్రాట్యుటీ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావు కోరారు. సమ్మె అనేది కార్మికుల హక్కు సుప్రీం కోర్టు కూడా ఐసిడిఎస్ పరిధిలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆదేశించిందని, గౌరవ వేతనమా, ఇంకోటా అనేది పేరు ఏది పెట్టినా వాళ్లూ కార్మికులేనని 15 రకాల పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. వారికీ సర్వీసు కండిషన్లు ఉన్నాయని వివరించారు. నోటీసు ఇచ్చి మరీ సమ్మెకు వెళ్లారని, దీన్ని భగ్నం చేయాలనే పేరుతో కొంతమంది దుందుడుకు చర్యలకు దిగుతున్నారని, వారిని స్ట్రైక్‌బ్రేకర్స్ అంటారని అటువంటివారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశమూ ఉంటుందని వారు తెలిపారు. ఈ ఏడాది మే 10వ తేదీ నుండి అంగన్‌వాడీలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. నాలుగున్నరేళ్ల తరువాత అంగన్‌వాడీలతో చర్చలు జరిపిన మంత్రులు ఇప్పుడు సిఎంతో మాట్లాడాలని చెబుతున్నారని, దీనిపై ఎవరికీ ఎటువంటి అభ్యంతరమూ లేదని, మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు న్యాయం చేయాలంటే వారిపట్ల ఏ మాత్రమూ గౌరవం ఉన్నా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లక్షా మూడువేల మంది మొత్తం మహిళలే సమ్మెలో ఉన్నారని పేర్కొన్నారు.

ఎక్కువమంది పిల్లలు అంగన్‌వాడీ సెంటర్లలోనే బాల్యాభ్యాసం చేస్తున్నారని, దీన్ని సక్రమంగా నడపడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో పోట్లాడి మహిళలకు న్యాయం చేయాలన్నారు. సమస్య పరిష్కార దిశగా కాకుండా మొండిగా వ్యవహరిస్తే రాష్ట్రం అంతా స్తంభించే విధంగా కార్యక్రమాలు తీసుకుంటామని, ఇప్పటికే అన్ని కార్మిక సంఘాలు, పార్టీలూ మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. ఆలస్యం చేయడం వల్ల ప్రభుత్వానికే నష్టమని హెచ్చరించారు. అంగన్‌వాడీలతోపాటు చాలామందికి వేతనాలు పెంచడం లేదని, విద్యుత్ సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న వారికీ, మూడు లక్షల మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచడం లేదని తెలిపారు. కరువు భత్యమే రూ.3600 ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

జీతాల చెల్లింపులో జాప్యంపై నిరసన

- ప్లకార్డులతో నిరసన చేపట్టిన ఉక్కు ఉద్యోగులు

ప్రజాశక్తి-ఉక్కునగరం

ఈనెల 15వ తేదీ వచ్చినప్పటికీ తమకు జీతభత్యాలు చెల్లించకపోవడంపై ఉక్కు కార్మికులు, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు రోడ్డుపైకొచ్చి నిరసన చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో ఉక్కునగరం పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు వేలాదిమంది ప్లకార్డులు పట్టుకుని రోడ్డు పొడుగునా ఆందోళన చేపట్టారు. కార్మికులు, ఎగ్జిక్యూటివ్స్ వేతనాల చెల్లింపులో యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే సొంత గనుల్ని కేటాయించకపోవడంతో ముడి ఖనిజం లేమితో బ్లాస్ట్ ఫర్నిచర్‌ను మూసేశారని, ఉత్పత్తి జరిగి అమ్మకాలు చేస్తూ లాభాలు గడిస్తున్నప్పటికీ కార్మికుల సకాలంలో జీతాలు చెల్లించకుండా వారిలో నైరాశ్యం నింపుతున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అటు యాజమాన్యం కానీ ఇటు స్టీల్ ప్లాంట్ డైరెక్టర్లు కానీ సహకరించడం లేదని విమర్శించారు. దీంతో యువ ఎగ్జిక్యూటివ్స్ ఇప్పటికే చాలామంది ఈ ప్లాంట్‌ను విడిచిపెట్టి వేరే ఉద్యోగాల బాట పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కళ్ళు తెరిచి సకాలంలో జీతాలు చెల్లింపు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

తెల్లరాయికి రెక్కలు

- అనుమతుల్లేకుండా తవ్వకాలు
- ముడుపుల మత్తులో పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-చింతూరు (అల్లూరి జిల్లా)

తెల్ల క్వార్ట్జ (తెల్లరాయి)ను తెల్ల బంగారంగా పిలుస్తారు. బంగారు గనులు ఉండడం ఎంత అరుదో.. తెల్లరాయి నిక్షేపాలు కూడా అంతే అరుదుగా ఉంటాయి. చింతూరు మన్యంలో రెవెన్యూ, అటవీ, అసైన్మెంట్, ప్రభుత్వ భూములలో అత్యంత నాణ్యమైన తెల్లరాయి నిక్షేపాలు ఉన్నాయి. ఈ నిక్షేపాలపై తెల్లరాయి అక్రమార్కుల కన్ను పడింది. కోట్లు విలువ చేసే తెల్లరాయిని ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమార్కులు కొండలను పిండి చేస్తూ కాసులు పంట పండించుకుంటున్నారు. అక్రమార్కులు మూడు గుట్టలు - ఆరు లారీలుగా తెల్లరాయిని తరలిస్తూ చింతూరు ఏజెన్సీని ఏలుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా తెల్లరాయి తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా వారు ఇచ్చే మామూళ్ళ మత్తులో మైనింగ్ అధికారులు ఊగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. రెవెన్యూ, అటవీ, పోలీస్ అధికారులు సైతం ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.

మంజు భార్గవికి పురస్కారం అందజేస్తున్న లక్ష్మీపార్వతి తదితరులు

మంజు భార్గవికి స్వరలయ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

ప్రముఖ సినీనటి మంజు భార్గవికి స్వరలయ వేదిక జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించి సత్కరించింది. గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలోని రామకష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం రాత్రి స్వరలయ వేదిక నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవ సభలో తెలుగు భాషా చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా స్వరలయ వేదిక సామాజిక బాధ్యతతో సాంస్కతిక రంగాలలోని కళాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పురస్కార గ్రహీత మంజు భార్గవి మాట్లాడుతూ కలల కాణాచి తెనాలిలో అరుదైన పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులకు ఆమె కతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర రావు తదితరులు ప్రసంగించారు. స్వరలయ వేదిక 25 ఏళ్లుగా నిర్వహించిన కార్యక్రమాలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సాయి లక్కరాజు వివరించారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంక్ విశ్రాంత సిఇఒ సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి సురేష్ బాబు, కె సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

27న ఉక్కు రక్షణకు మహా ప్రదర్శన, సభ

- విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖ)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన దీక్షలు ఈ నెల 27కు వెయ్యి రోజులకు చేరుతున్న సందర్భంగా ఆ రోజు ఉదయం 10 గంటలకు రైల్వే డిఆర్‌ఎం ఆఫీస్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దనున్న దీక్షా శిబిరం వరకు ప్రదర్శన, అనంతరం సభ నిర్వహిస్తున్నట్టు విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి వెల్లడించింది. ఈ ప్రదర్శనలో ప్రజలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరింది. జగదాంబ వద్దగల ఎన్‌పిఆర్ భవన్‌లో జెఎసి ఆధ్వర్యాన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి, జెఎసి వైస్ ఛైర్మన్ బోగవిల్లి నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గు నాయుడు మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న ఆశా, అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సచివాలయం సిబ్బందిని పంపించి తాళాలు పగలగొట్టే చర్యలకు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులపై మండిపడ్డారు. కార్మికోద్యమంపై నిర్బంధానికి దిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కార్యాచరణను వివరించారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె అచ్యుతరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉద్యమం సుదీర్ఘకాలంగా జరుగుతుంటే బిజెపి ఎంపీ జివిఎల్ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టేంచుందుకు ప్రజలను మోసగించే ప్రకటనలు చేయడం సరైంది కాదన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని మోడీయే పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌లో ఐదు వేల ఖాళీపోస్టులు తక్షణమే భర్తీచేయాలని, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని, మూతపడిన బ్లాస్ట్‌ఫర్నేస్‌ను తెరవాలని, సొంతగనులు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని కోరారు. ఐఎఫ్‌టియు, హెచ్‌ఎంఎస్, టిఎన్‌టియుసి నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, డి.అప్పారావు, కెవిఎన్.నాగార్జున రావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉండబట్టే విశాఖ ఇంతలా అభివృద్ధి అయ్యింద ్నారు. కార్యక్రమంలో ఎఐసిటియు నాయకులు శంకరరావు, సిఎఫ్‌టియుఐ నాయకులు కె.లక్ష్మి, రైతు సంఘం నాయకులు జి.నాయనబాబు, ఐద్వా, డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, కెవిపిఎస్, పిఎన్‌ఎం నాయకులు జి.ప్రియాంక, యుఎస్ ఎన్.రాజు, జి.పల్లవి, సుబ్బన్న, వై.రాజు, ఎం.చంటి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు కె.దాలినాయుడు, ప్రజారోగ్యవేదిక నాయకులు టి.కామేశ్వరరావు, ఇతర జెఎసి నాయకులు కె.మల్లయ్య, పి.కృష్ణ, కె.ఈశ్వరరావు, టి.చిరంజీవి పాల్గొన్నారు.

సలార్‌తో నా కల నెరవేరింది

'సెట్‌లో ప్రతి ఒక్కరి మంచి కోసం మాత్రమే ప్రభాస్ చూస్తారు. అందరికీ సౌకర్యంగా ఉండేలా చూస్తారు. మంచి భోజనం తెప్పిస్తారు. అందుకే ఆయన అభిమానులు తనను డార్లింగ్ అని పిలుస్తారని ఈ షూటింగ్ సమయంలో నాకు అర్థమైంది. ఈ సినిమాతో నా కల నెరవేరింది' అని మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అన్నారు. ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సలార్'. ఈనెల 22న ఈ సినిమా విడుదల కానుంది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హీరో ప్రభాస్, సలార్ సినిమా గురించి వివరించారు. 'సలార్ సినిమా కథను నేను వినలేదు.. స్క్రిప్ట్ కూడా చదవలేదు. ఈ ప్రాజెక్ట్‌లోకి నాకు అవకాశం దక్కడం చాలా సంతోషం. ఇందులో నా పాత్ర సెకండరీ అయినప్పటికీ మంచి సినిమాలో నటించటం చాలా గొప్పగా భావిస్తున్నాను. వరదరాజ మన్నార్ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. అది ఫలించిందని నమ్ముతున్నాను' అని వివరించారు.

ఫస్ట్ టికెట్ కొన్న రాజమౌళి

ప్రభాస్ 'సలార్' చిత్రం ఫస్ట్ టిక్కెట్‌ను రాజమౌళి కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫొటోను షేర్ చేసింది. 'ప్రైడ్ అఫ్ ఇండియన్ సినిమా. ఎస్ఎస్ రాజమౌళి నైజాంలో ఇండియన్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ 'సలార్' ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాం విడుదల బుకింగ్‌లు అతి త్వరలో గ్రాండ్‌గా ఓపెన్ అవుతాయి' అని చెబుతూ ఫొటో షేర్ చేశారు. హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని సంధ్య 70 ఎంఎంలో 7 గంటల ఆట కోసం రాజమౌళి టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. ఈ చిత్రం ఈ నెల 22న విడుదల కానుంది.

'శేష్ ఎక్స్ శృతి' శృతిహాసన్

అడవి శేష్, శృతిహాసన్ నటిస్తున్న తాజా చిత్రం 'శేష్ ఎక్స్ శృతి'. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్, షానీల్ డియో కలిసి కథ, స్క్రీన్ ప్లే సమకూర్చారు. తాజాగా శృతి హాసన్ ఫస్ట్ గ్లింప్స్‌ని శనివారం విడుదల చేశారు. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహ పలు తెలుగు చిత్రాలకు డీవోపీగా పనిచేసిన షానీల్‌కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన 'లైలా' అనే షార్ట్ ఫిల్మ్‌కు ఆయన దర్శకత్వం వహించారు. ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న ప్రకటిస్తామని చిత్రబృందం తెలిపింది.

ఎల్ఐసి టైటిల్ వివాదం

ఏడాది విరామం తర్వాత మెగాఫోన్ పట్టారు నయనతార భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్. ఎల్ఐసీ (లవ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్). ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవం చెన్నైలో జరిగింది. కాగా, ఈ సినిమా టైటిల్ విషయంలో ప్రస్తుతం వివాదం నెలకొంది. 2015లోనే తాను 'ఎల్ఐసీ' టైటిల్‌ను రిజిస్టర్ చేయించుకున్నానని సంగీత దర్శకుడు, దర్శకుడు ఎస్.ఎస్.కుమారన్ పేర్కొన్నారు. ఆ పేరుపై పూర్తి హక్కులు తనకే ఉన్నాయని తెలిపారు.

హిందీలో 'సహదేవ్'



రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న విడుదల చేస్తున్నట్టు గతంలోనే ప్రకటించారు. ఈ మూవీని హిందీలో 'సహదేవ్' పేరుతో విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. హిందీ వెర్షన్‌కు సంబంధించిన టీజర్‌ను శనివారం విడుదల చేశారు. నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల వంటి నటీనటులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

'ఇండియన్ పోలీస్ ఫోర్స్' టీజర్ విడుదల



సిద్ధార్థ్ మల్హోత్ర, శిల్పాశెట్టి, వివేక్ ఒబెరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'ఇండియన్ పోలీస్ ఫోర్స్' టీజర్ విడుదలైంది. దర్శకుడిగా రోహిత్ శెట్టి తొలిసారి రూపొందించిన వెబ్ సిరీస్ ఇది. జనవరి 19 నుంచి ఈ యాక్షన్ డ్రామా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. టీజర్ విడుదల సందర్భంగా రోహిత్‌శెట్టి మాట్లాడుతూ, 'మన పోలీసు అధికారుల పరాక్రమం, త్యాగం, ధైర్యాన్ని ఇందులో చూపించనున్నాం. దీనికోసం అంకితభావంతో పనిచేసిన టీమ్‌ని చూస్తుంటే గర్వంగా ఉంది. నా మొదటి సిరీస్ అమెజాన్‌లో ప్రసారం కావడం ఆనందంగా ఉంది' అన్నారు.

హర్మన్‌ప్రీత్ సేన రికార్డు గెలుపు

- ఇంగ్లండ్‌తో ఏకైక టెస్ట్‌లో 347 పరుగుల తేడాతో విజయం

ముంబయి: ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలిచి రికార్డు నెలకొల్పింది. మహిళల క్రికెట్ టెస్ట్ చరిత్రలో ఓ జట్టు ఇన్ని పరుగుల తేడాతో గెలుపొందడం ఇదే ప్రథమం. ఓవర్ నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 186పరుగులతో శనివారం రెండో ఇన్నింగ్స్‌కొనసాగించిన భారత్.. అదే స్కోర్ వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. దీంతో 479పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 131పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 136 పరుగులకే ఆలౌట్ కాగా.. భారతజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 438పరుగుల భారీ స్కోర్ చేసిన సంగతి తెలిసిందే. దీప్తిశర్మ మరోసారి సత్తా చాటి 4 వికెట్లు తీయగా, పేసర్ పూజా వస్త్రాకర్ 3, రాజేశ్వరి గైక్వాడ్ 2, రేణుకా సింగ్ 1 వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ జట్టులో కెప్టెన్ హీదర్ నైట్ అత్యధికంగా 21 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మకు లభించింది.

మహిళల టెస్ట్ క్రికెట్ చరిత్రలో రికార్డు విజయాలు..
- 347 : భారత్ (ఇంగ్లండ్‌పై), ముంబయి-2023
- 309 : శ్రీలంక (పాకిస్తాన్‌పై), కొలంబో-1998
- 188 : న్యూజిలాండ్ (దక్షిణాఫ్రికాపై), డర్బన్-1972
- 186 : ఆస్ట్రేలియా (ఇంగ్లండ్‌పై), ఆడిలైడ్-1949
- 185 : ఇంగ్లండ్ (న్యూజిలాండ్‌పై), అక్లాండ్-1949

స్కోర్‌బోర్డు...

భారత్ మహిళల తొలి ఇన్నింగ్స్ : 428

ఇంగ్లండ్ మహిళల తొలి ఇన్నింగ్స్: 136

భారత్ మహిళల రెండో ఇన్నింగ్స్: 186/6

ఇంగ్లండ్ మహిళల రెండో ఇన్నింగ్స్: డంక్లే (సి)హర్లిన్ డియోల్ (బి)పూజ వస్త్రాకర్ 15, బ్యుమౌంట్ (బి)రేణుక సింగ్ 17, హీథర్ నైట్ (సి)యాస్టికా భాటియా (బి)పూజ వస్త్రాకర్ 21, స్కీవర్ బ్రంట్ (బి)పూజ వస్త్రాకర్ 0, డానిల్లె వాట్ (సి)స్నేహ్ రాణా (బి)దీప్తి శర్మ 12, అమీ జోన్స్ (సి)షెఫాలీ వర్మ (బి)దీప్తి శర్మ 5, సోఫియా ఎక్లేస్టోన్ (బి)గైక్వాడ్ 10, ఛార్లెట్ డీన్ (నాటౌట్) 20, క్రాస్ (బి)దీప్తి శర్మ 16, లారెన్ ఫిల్లర్ (బి)దీప్తి శర్మ 0, లారెన్ బెల్ (సి)రోడ్రిగ్స్ (బి)గైక్వాడ్ 8, అదనం 7. (27.3ఓవర్లలో ఆలౌట్) 131పరుగులు. **వికెట్ల పతనం:** 1/27, 2/37, 3/37, 4/68, 5/68, 6/83, 7/83, 8/108, 9/108, 10/131 **బౌలింగ్:** రేణుక సింగ్ 6-1-30-1, స్నేహ్ రాణా 4-0-19-0, పూజ వస్త్రాకర్ 4-1-23-3, దీప్తి శర్మ 8-2-32-4, రాజేశ్వరి 5.3-1-20-2.

హర్యానాకు టైటిల్

- ఫైనల్లో రాజస్తాన్‌పై 30పరుగుల తేడాతో గెలుపు
- విజయ్ హజారే వన్డే టోర్నీ

అహ్మదాబాద్: విజయ్ హజారే వన్డే టోర్నీ టైటిల్‌ను హర్యానా జట్టు చేజిక్కించుకుంది. సౌరాష్ట్ర క్రికెట్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో హర్యానా జట్టు 30 పరుగుల తేడాతో రాజస్తాన్‌పై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన హర్యానా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 287పరుగులు చేసింది. అంకిత్ కుమార్(88), కెప్టెన్ అశోక్ మేనరియా(70) అర్ధసెంచరీలకి తోడు రోహిత్ శర్మ(20), నిషాంత్ సింధు(29), రాహుల్ తెవాటియా(24), సుమిత్ కుమార్(28) బ్యాటింగ్‌లో రాణించారు.

రాజస్తాన్ బౌలర్లు అంకిత్ చౌదరికి నాలుగు, అష్రాఫ్ ఖాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో రాజస్తాన్ జట్టు 48ఓవర్లలో 257పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ అభిజిత్ థోమర్(106) సెంచరీకి తోడు కునాల్ సింగ్ థోమర్(79) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. రాజస్తాన్ జట్టు ఓ దశలో 201పరుగుల 5వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించినా.. థోమర్ ఔటయ్యాక వరుసగా వికెట్లు చేజార్చుకొని పరాజయంపాలైంది. హర్యానా బౌలర్లు హర్షల్ పటేల్, సుమిత్ కుమార్‌కు మూడేసి, రాహుల్ తెవాటియా, అంకుల్ కంబోజ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విశాఖపట్నం హాకీ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్

బాలురు విభాగంలో కడప, బాలికల విభాగంలో విశాఖ జట్లు విజయం

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ - 19 బాల, బాలికల 67వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఆదివారంతో ముగిశాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. బాలురు విభాగంలో ప్రథమ స్థానంలో కడప, బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్నం జట్లు నిలిచాయి. బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో విశాఖపట్నం, తృతీయ స్థానంలో చిత్తూరు, బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో చిత్తూరు, తృతీయ స్థానంలో తూర్పుగోదావరి జట్లు నిలిచాయి. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్‌పిటిసి సభ్యులు గోసల కాసులమ్మ, వైస్ ఎంపిపి సభ్యులు వీసం నానాజీ, సర్పంచ్ జయ రత్నకుమారి చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గేమ్స్ స్టేట్ అబ్జర్వర్ సుధీర్, బలిరెడ్డి సత్యవతి, హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, రామచంద్రరావు, నానాజీ, కోసూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అదానీ నుంచి ధారావిని రక్షించండి

- పునరాభివద్ధి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భారీ కవాతు

ముంబై : గౌతమ్ అదానీ పేదల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రూ.23 వేల కోట్లతో చేపట్టిన దారావి పునరాభివృద్ధి ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అదానీ ముంబై కార్యాలయాల వైపు ప్రతిపక్షాల నేతృత్వంలో వేలాదిమంది నిరసనకారులు కవాతు నిర్వహించారు. ఆసియాలోనే అతిపెద్ద స్లమ్ క్లస్టర్‌లలో ఒకటైన ధారావిలోని 590 ఎకరాల పునరాభివృద్ధి ప్రాజెక్టును గత ఏడాది నవంబర్‌లో అదానీ ప్రాపర్టీస్ దక్కించుకుంది. తమ భూములను లాక్కునేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. "అదానీని తొలగించండి, ధారావిని రక్షించండి" నినాదంతో జెండాలు, బ్యానర్లను పట్టుకుని ముంబైలోని కలంగర్ నుంచి అదానీ గ్రూప్ కార్యాలయం ఉన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ వరకు భారీ కవాతు చేశారు. మార్చ్‌కు నాయకత్వం వహించిన శివసేన (యుబిటి) నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ తాను అభివృద్ధికి వ్యతిరేకం కాదని చెప్పారు. తన నాయకత్వంలోని మహా వికాస్ అఘాడి ప్రభుత్వ హయాంలో బిల్డర్‌కు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటే, తీర్మానాలు చేసుంటే ప్రజల ముందుంచాలని బిజెపికి సవాల్ చేశారు. బిల్డర్‌కు అనుకూలంగా తమ ప్రభుత్వం లేకపోవడం వల్లే తమ ప్రభుత్వం కూలిపోయిందని, అందుకు ఎవరు ఆర్థిక సహాయం చేశారో ఇప్పుడు ఎవరికైనా అర్థమవుతుందని అన్నారు.

ధారావి కోవిడ్ 19పై పోరాడిందని, ఏ బిల్డర్ ముందు లొంగిపోదని తేల్చిచెప్పారు. ఈ ప్రాజెక్టులో వంద కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి హక్కుల బదిలీ (టిడిఆర్), అక్రమాలు ఉన్నాయని విమర్శించారు. ముంబై కాంగ్రెస్ చీఫ్, ధారావి ఎమ్మెల్యే వర్షా గైక్వాడ్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. పునరాభివృద్ధి సమయంలో ధారావి నివాసితులకు 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లు, పోలీసు సిబ్బంది, కన్సర్వెన్సీ కార్మికులు, మిల్లు కార్మికులతో పాటు ఆ ప్రాంతంలో ఆర్థిక కేంద్రం కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పునరాభివృద్ధిని ప్రభుత్వమే చేపట్టాలని కోరుతున్నారు.

ముంబైలో ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ చేపట్టిన కవాతులో మహారాష్ట్ర ప్రతిపక్ష నాయకులు, కార్మికులు.

మేనిఫెస్టోలో సామాజిక సమస్యలు చేర్చాలి

- ఢిల్లీలో వివిధ పార్టీలకు వ్యవసాయ కార్మిక, దళిత, స్వచ్ఛంద సంఘాల విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో సామాజిక ప్రధానంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు చేర్చాలని రాజకీయ పార్టీలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు. శనివారం నాడిక్కడ దళిత సమస్యలపై ఏర్పడ్డ కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధులు మల్లేపల్లి లక్ష్మయ్య, బి. వెంకట్, రాజ్యసభ ఎంపి వి.శివదాసన్, నిర్మల్, విక్రమ్ సింగ్, సాయిబాలాజీ, నటుప్రసాద్ తదితరులు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి డిమాండ్ చార్టర్ అందజేశారు. గతంలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాలను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బి.వెంకట్ ఎపి, తెలంగాణ భవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, దళితుల సమస్యలపై హైదరాబాద్‌లో వంద సంఘాలు, నాయకులు కలిసి దళిత్ సమ్మిట్ నిర్వహించామన్నారు. ఈ నెల 4న "మార్చ్ టూ పార్లమెంట్" కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. దేశంలో బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న రాజకీయ పార్టీలను కలిసి దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరాలని నిర్ణయించామన్నారు. అందులోభాగంగా బిజెపికి వ్యతిరేకంగా పని చేసే రాజకీయ పార్టీలతో సమావేశాలు జరుపుతున్నామన్నారు.

ఖర్గేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దళిత మహిళపై దారుణం!

- బాధితకు మహిళా కమిషన్ పరామర్శ

హుబ్లీ : బెలగావి జిల్లా వంతమూరిలో మధ్య వయస్కురాలైన దళిత మహిళపై జరిగిన దారుణ ఘటన నేపథ్యంలో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) బృందం శనివారం బెలగావి జిల్లా ఆస్పత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలి కుమారుడు ఓ అమ్మాయితో పారిపోయాడు. ఆ యువతి వేరొకరితో నిశ్చితార్థం చేసుకోబోతుండగా ఈ ఘటన జరిగింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బాలిక కుటుంబానికి చెందిన కొందరు ఈ నెల 10న బాధితురాలి ఇంటిపై దాడి చేశారు. ఆమె దుస్తులు వూడదీసి, స్తంభానికి కట్టి కొట్టారు. మహిళా కమిషన్ సభ్యురాలు డెలీనా ఖాంగ్‌డప్ నేతృత్వంలో బృందం బాధితురాలితో మాట్లాడి, వివరాలు సేకరించింది. బెలగావి డిప్యూటీ కమిషనర్ నితీష్ పాటిల్, పోలీసు కమిషనర్ రోహన్ జగదీష్‌లు కూడా బృంద సభ్యులతో పాటు వున్నారు. ఈ సంఘటనకు సంబంధించి మైనర్‌తో సహా మరో ముగ్గురిని బెలగావి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత 13మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా మరో ముగ్గురిని అరెస్టు చేయడంతో మొత్తంగా అరెస్టయిన వారి సంఖ్య 11కి చేరింది. మరో ఇద్దరు పరారీలో వున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వున్నందుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ కాకటి విజయకుమార్ సిన్నూర్‌ను బెలగావి పోలీసు కమిషనర్ సస్పెండ్ చేశారు.

రష్యా అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్ పోటీ

మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రభుత్వ మద్దతు కలిగిన రియా వార్తా సంస్థ తెలిపింది. ప్రజల్లో విస్తృతమైన మద్దతు కలిగిన పుతిన్ పార్టీ టికెట్‌పై కాకుండా స్వతంత్రంగా పోటీ చేస్తారని ఆయన మద్దతుదారుడైన ఓ సీనియర్ సభ్యుడు శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా లేదా ప్రధానిగా రెండు దశాబ్దాలకు పైగా పుతిన్ అధికారంలో కొనసాగుతూ వస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీ చేస్తానని పుతిన్ స్వయంగా ప్రకటించారు. పాలక యునైటెడ్ రష్యా (యుఆర్) పార్టీ తరపున కాకుండా స్వతంత్ర అభ్యర్థిగానే బరిలోకి దిగుతారని పుతిన్ అనుయాయుడు ఆండ్రి తుర్చక్ అన్నారు. పుతిన్‌కు మద్దతునిచ్చే జస్ట్ రష్యా పార్టీకి చెందిన సీనియర్ రాజకీయ నేత సెర్గి మిరొనొవ్ కూడా ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఆయనకు మద్దతుగా సంతకాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.

69 వేల మంది న్యాయమూర్తులు అవసరం

- ఇప్పుడున్నది 25వేల మంది మాత్రమే
- న్యాయవ్యవస్థ స్థితిగతులపై నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ: పది లక్షల మంది జనాభాకు 10 మంది న్యాయమూర్తుల నుండి 50 మంది న్యాయమూర్తులకు పెంచాలని ముప్పయ్యేళ్ల క్రితమే లా కమిషన్ సిఫార్సు చేసినా ఇంతవరకు అది కార్య రూపం దాల్చలేదని ఓ నివేదిక వెల్లడించింది. మంజూరైన మొత్తం 25,081 మంది న్యాయమూర్తుల పోస్టులకు గాను జిల్లాల న్యాయ స్థానాల్లో 5,300 మంది జడ్జిల కొరత ఉంది, ఉత్తరప్రదేశ్ (1,204), బీహార్ (460) రాష్ట్రాల్లో గరిష్టంగా ఖాళీలు ఉన్నాయని 'న్యాయ వ్యవస్థ స్థితి' పేరుతో విడుదలైన నివేదిక పేర్కొంది. ఈ 5,300 ఖాళీల్లో 1,788 ఖాళీలు (21శాతం) జిల్లా జడ్జి కేడర్ స్థాయిలో ఉన్నాయి , మొత్తం మంజూరైన 16,694 మంది సివిల్ జడ్జీల పోస్టులకు గాను 8,387 సివిల్ జిల్లా జడ్జీలకు గాను 3,512 ఖాళీలు (21 శాతం) ఉన్నాయని ఆ నివేదిక పేర్కొంది. జడ్జీల రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ఆవశ్యకతను ఇది ఎత్తి చూపింది. "హైకోరుల్లో 1,114 మంది న్యాయమూర్తులకు గాను 347 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం సుప్రీంకోర్టు 34 మంది న్యాయమూర్తులతో పని చేస్తోంది. 2002లో ఆల్ ఇండియా జడ్జీల సంఘం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియాలో సుప్రీంకోర్టు లా కమిషన్ సిఫార్సును ఆమోదించింది .

న్యాయమూర్తుల సంఖ్యను మిలియన్ జనాభాకు 13 మంది న్యాయమూర్తులుగా ఉన్న నిష్పత్తి నుండి 50కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరింది. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ప్రస్తుతం, మిలియన్ జనాభాకు 14.2 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. పెరిగిన జనాభాను పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతం 1,392 మిలియన్ల జనాభా కలిగి ఉన్న భారతదేశానికి మొత్తం 69,600 మంది న్యాయమూర్తులు అవసరమని నివేదిక పేర్కొంది.

కలవరపరుస్తున్నాయి

- దేశంలో ఘటనలపై జస్టిస్ నారిమన్
- బిబిసిపై దాడులు, ఆర్టికల్ 370పై సుప్రీం తీర్పు ప్రస్తావన
- ఇసి బిల్లు, గవర్నర్ల వైఖరిని తప్పుపట్టిన సుప్రీం మాజీ న్యాయమూర్తి

న్యూఢిల్లీ : ఈ సంవత్సరం దేశంలో నాలుగు 'అత్యంత కలవరపరిచే' ఉదంతాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రోహింటన్ ఎఫ్ నారిమన్ తెలిపారు. రాజ్యాంగ తనిఖీ వ్యవస్థలు, మానవ హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని మండిపడ్డారు. గుజరాత్ అల్లర్లలో ప్రధాని నరేంద్ర మోడీ పాత్రకు సంబంధించి బిబిసి డాక్యుమెంటరీ వెలువడిన తర్వాత దేశంలో ఆ సంస్థపై ఆదాయపన్ను శాఖ అధికారుల దాడులు పెరిగాయని నారిమన్ చెప్పారు. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఓ మంత్రికి ఎలా స్థానం కల్పిస్తారని ప్రశ్నించారు. కేరళ గవర్నర్ తన వద్దకు వచ్చిన బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతికి ఎలా పంపుతారని నిలదీశారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. ఇవన్నీ ఈ సంవత్సరంలో తీవ్ర కలవరపాటుకు, ఆందోళనకు గురిచేసిన ఉదంతాలని తెలిపారు. జస్టిస్ నారిమన్ శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ప్రధానికి వ్యతిరేకంగా డాక్యుమెంటరీని ప్రసారం చేసిన బిబిసిని ఐటి దాడులతో వేధింపులకు గురిచేశారని చెప్పారు. మీడియాపై జరుగుతున్న దాడులను కూడా ఆయన ప్రస్తావిస్తూ 'మీడియాపై దాడుల విషయంలో న్యాయస్థానాలు జాగరూకతతో వ్యవహరించాలి. స్వతంత్ర మీడియా ఏదో ఒక విషయాన్ని బయటపెడితే ఆ సంస్థపై ఆదాయపన్ను అధికారులు దాడులు చేస్తున్నారు. ఇలాంటి దాడులు చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం' అని అన్నారు. మీడియాను నిర్వీర్యం చేస్తే ఇంకేం మిగులుతుందని ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లుపై కూడా నారిమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఓ చట్టాన్ని చేసే వరకూ ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని అంటూ సిజెఐ స్థానంలో కమిటీలో కేంద్ర మంత్రిని చేరుస్తూ బిల్లు ప్రవేశపెట్టడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

'ఈ విధంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను ఎంపిక చేస్తే స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపడమనేది ఓ ఫార్సుగా మారుతుంది. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీస్తుంది. ఇలాంటి చట్టాలను కోర్టులు తోసిపుచ్చాలి' అని అన్నారు. తన వద్దకు ప్రభుత్వం పంపిన బిల్లులను కేరళ గవర్నర్ 'హోల్‌సేల్'గా రాష్ట్రపతికి పంపడాన్ని జస్టిస్ నారిమన్ తప్పుపట్టారు. ఇలాంటివి జరిగినప్పుడు రాష్ట్ర పాలనా వ్యవస్థ స్తంభించిపోతుందని అన్నారు. 'సంప్రదాయకంగా మైనారిటీలు అధిక సంఖ్యలో నివసించే రాష్ట్రం కేరళ. గవర్నర్ 23 నెలల పాటు బిల్లులను తన వద్దే అట్టి పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు మందలించినప్పుడు ఆయన ఏం చేశారు? అలాంటి బిల్లులు ఎనిమిది ఉంటే ఒక దానిని ఆమోదించి, ఏడింటిని రాష్ట్రపతికి నివేదించారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా వ్యవహరించే వారినే గవర్నర్లుగా నియమించాలని సుప్రీంకోర్టు సూచించే రోజు కోసం ఎదురు చూస్తున్నానని వ్యాఖ్యానించారు.

ఫెడరలిజంపై తీవ్ర ప్రభావం

ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫెడరలిజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని జస్టిస్ నారిమన్ అభిప్రాయపడ్డారు. 'అప్పటికే రాష్ట్రపతి పాలన అమలులో ఉన్న జమ్ముకాశ్మీర్ రాష్ట్రాన్ని విభజించడం వెనుక కీలకమైన ఉద్దేశం ఉంది. రాష్ట్రపతి పాలనను సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగించరాదన్న ఆర్టికల్ 356లోని ఓ క్లాజును నీరుకార్చడమే దీని ఉద్దేశం. సుప్రీంకోర్టు తన నిర్ణయంలో కీలక ప్రశ్నను వదిలేసింది. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని సొలిసిటర్ జనరల్ ఇచ్చిన హామీని పరిగణనలోకి తీసుకుంది. ప్రభుత్వం తరపున హామీ ఇచ్చే అధికారం సొలిసిటర్ జనరల్‌కు లేదు. శ్రేయా సింఘాల్ కేసులో ఇచ్చిన తీర్పులో అలాంటి హామీని నేను అంగీకరించలేదు' అని నారిమన్ వివరించారు.

నాలుగు సంవత్సరాల సమయం ఎందుకు?

ఆర్టికల్ 370పై నిర్ణయం తీసుకోవడానికి సుప్రీంకోర్టు సుమారు నాలుగు సంవత్సరాల సమయం తీసుకోవడాన్ని కూడా నారిమన్ తప్పుపట్టారు. 2019లో కేంద్రం నిర్ణయం తీసుకున్నదని, అప్పుడే కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయని, ఆ సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కూడా లేదని ఆయన గుర్తు చేశారు.

నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణం

- పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై రాహుల్

న్యూఢిల్లీ : పార్లమెంటులో చోటుచేసుకున్న పరిణామాలు, భద్రతా వైఫల్యంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి ప్రభుతాన్ని తప్పుపట్టారు. ఈ వైఫల్యానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణమని మండిపడ్డారు. 'లోక్‌సభలో భద్రతా లోపం కన్పించింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగాయి. సభలో చోటుచేసుకున్న పరిణామాలకు ఇవే కారణం' అని ఆయన చెప్పారు. రాహుల్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'ఉద్యోగాలు ఎక్కడున్నాయి? దేశంలో యువత తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనయ్యారు. మనం ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలి. పార్లమెంటులో జరిగింది కచ్చితంగా భద్రతా వైఫల్యమే. జరిగిన ఘటన అవాంఛనీయమే. కానీ, దీని వెనుక ఉన్న కారణం దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య.. .నిరుద్యోగం' అని తెలిపారు.

మధుమేహ బాధితులకు అవసరమైన ఆహారాన్ని అందుబాటులోకి తెండి

- సుప్రీంకోర్టులో పిటిషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మధుమేహ బాధితులకు ఉపయోగపడే ఆహారాన్ని దేశవ్యాప్తంగా అన్నిచోట్లా అందుబాటులో ఉంచాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సుప్రీంకోర్టులో పొత్తూరి భారతీ ఫౌండేషన్ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ కేసు జనవరిలో విచారణకు రానుంది. మధుమేహ బాధితులకు అవసరమైన ఆహారం బహిరంగ ప్రదేశాల్లోనూ, రెస్టారెంట్లలోనూ అందుబాట్లో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్లు కోరారు.

సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష తేదీ మార్పు...

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సైనిక పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఇచ్చిన పరీక్ష తేదీని ఎన్‌డిఎ మార్చింది. వచ్చే విద్యా సంవత్సరం (2024-25)లో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు ఆలిండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్ దరఖాస్తులకు గడువు శనివారంతో ముగియనుండగా ... ఆ గడువును పొడిగించింది. గతంలో డిసెంబర్ 16 వరకు దరఖాస్తులకు గడువు ఉండగా.. దాన్ని డిసెంబర్ 20 వరకు ఎన్‌డిఎ పెంచింది. ఈ పరీక్ష తేదీని జనవరి 21 నుంచి జనవరి 28(ఆదివారం)కి మార్పు చేసింది. పరీక్ష ఫీజును ఈ నెల 20వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు చెల్లించవచ్చని తెలిపారు. దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు సవరించుకొనేందుకు అవకాశం కల్పించారు. పూర్తి సమాచారం కోసం https://exams.nta.ac.in/AISSEE/ లో తెలుసుకోవచ్చు.

ఇజ్రాయిల్ మొసాద్ ఏజెంట్‌కు ఉరి

- రహస్య సమాచారం అందజేసినందుకే : ఇరాన్

టెహరాన్ : ఇజ్రాయిల్ మొసాద్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌కి చెందిన ఏజెంట్‌ను ఆగ్నేయ ఇరాన్‌లో సిస్తాన్-బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో శనివారం ఉరి తీసినట్లు అధికార వార్తా సంస్థ ఇర్నా తెలిపింది. ఆ వ్యక్తి విదేశీ సర్వీసులతో ముఖ్యంగా మొసాద్‌కు రహస్య సమాచారాన్ని అందజేస్తున్నాడని ఆ వార్తా సంస్థ పేర్కొంది. అయితే, ఆ వ్యక్తి పేరు వెల్లడించలేదు. నిందితుడు తన వద్ద గల రహస్య సమాచారాన్ని మొసాద్ ఆఫీసర్‌కు అందచేశాడని, ఇస్లామిక్ రిపబ్లిక్‌ను వ్యతిరేకించే గ్రూపుల, సంస్థలకు ప్రచారం కోసం ఈ పని చేశాడని తెలిపింది. ఆ వ్యక్తి చేసుకున్న విజ్ఞప్తి తిరస్కరించబడిందని ఇర్నా తెలిపింది. సిస్తాన్ - బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో జహెదాన్ జైల్లో ఈ ఉరిశిక్ష అమలైంది. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌తో సరిహద్దులు కలిగిన సిస్తాన్ - బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో తరచూ భద్రతా బలగాలు, సున్నీ తీవ్రవాదులకు మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటూ వుంటాయి. ఇరాన్ ప్రజల్లో ఎక్కువమంది షియా ముస్లింలు కాగా, ఈ ప్రావిన్స్‌లో వుండేవారు సున్నీ ముస్లింలు.

తీవ్రవాదులకు సహకరిస్తున్న దేశాలపై చర్యలు తీసుకోవాలి

- యుఎన్‌లో రుచిరా కాంబోజ్

న్యూయార్క్: సీమాంతర ఉగ్రవాదం, హింస కారణంగా ఎంతో నష్టపోయామని ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ అన్నారు. తీవ్రవాదులకు కొన్ని దేశాలు సహకారం అందిస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ ఉగ్రవాద గ్రూప్‌లు సరిహద్దుల మీదుగా అక్రమంగా ఆయుధాలను తరలిస్తున్నాయని.. ఇందులో డ్రోన్లు సైతం ఉన్నాయన్నారు. ఏ దేశం సహాయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలను సేకరించలేరన్నారు. సరిహద్దు ఉగ్రవాదం, అక్రమ ఆయుధాలను ఉపయోగించి ఉగ్రవాద గ్రూపులు చేస్తున్న హింసతో భారతదేశం ఇబ్బంది పడుతుందన్నారు. డైవర్షన్ పాయింట్లు, ట్రాఫికింగ్ మార్గాలను గుర్తించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని అన్నారు.

ప్రమాదానికి గురైన కారు, ట్రక్కు

నాగ్‌పూర్‌లో ఘోర ప్రమాదం

- ట్రక్కు, కారు ఢీకొని ఆరుగురు మృతి

నాగ్‌పూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కటోల్‌లోని సోంఖంబ్ గ్రామ సమీపంలో ట్రక్కు, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. శనివారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు కటోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్ మెశ్రామ్ తెలిపారు. నాగ్‌పూర్‌లోని కటోల్ తాలూకా మెంధేపత్తర్ బజార్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ చిఖాలే కుమార్తె వివాహం నాగ్‌పూర్‌లో జరిగింది. పెళ్లి అనంతరం ఇంటికి పయనమైన వారి కారును అతి వేగంగా వచ్చిన ట్రక్కు బలంగా ఢీకొట్టింది. రెండు వాహనాల వేగం ఎక్కువగా ఉండడం వల్లే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని సుశాంత్ తెలిపారు.

పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై దర్యాప్తు

- సిపిఎం ఆధ్వర్యాన నిరసన

మధురై : పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మధురై జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేసిన ఎంపిలను సస్పెండ్ చేయడంపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం

న్యూఢిల్లీ : ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కు శనివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రక్షణ దళాలు ఆయనకు గౌరవ వందనం చేశాయి. హైతం బిన్ తారిక్ భారత్ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ ఆయనను స్వాగతించారు. శనివారం ఆయన రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ మాట్లాడుతూ.. ఒమన్ సుల్తాన్ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహం, సహకారాన్ని మరింత పెంచుతుందని అన్నారు. తారిక్ పర్యటన ఒమన్, భారత్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ శుక్రవారం దేశ రాజధానిలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్‌ను సందర్శించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ నాయకత్వ మార్పు

జితు పట్వారీ, చరణ్ దాస్ మహంత్

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జితు పట్వారీ నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఆ బాధ్యతలను నిర్వహిస్తున్న కమల్ నాథ్ స్థానంలో జితును నియమిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఉమంగ్ సింఘార్‌ను మధ్యప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సిఎల్‌పి) నాయకుడిగా, ఎమ్మెల్యే హేమంత్ కటారేను ఉప నాయకుడిగా నియమితులయ్యారు. మాజీ మంత్రి జితు పట్వారీ, మాల్వా-నిమార్ ప్రాంతంలోని ఇండోర్ జిల్లా రౌ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇటీవల ఎన్నికలలో ఓటమి పాలైనప్పటికీ, రాష్ట్ర విభాగానికి నాయకత్వం వహించే బాధ్యతను కాంగ్రెస్ అప్పగించడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌కు బదులుగా మాజీ స్పీకర్ చరణ్ దాస్ మహంత్‌ను శాసనసభా పక్ష నేతగా నియమించారు. ఛత్తీస్‌గఢ్‌లో దీపక్ బైజ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతారని ఖర్గే పేర్కొన్నారు.

సరకు రవాణా సేవలకు కల్పిస్తున్న అనుకూల పరిస్థితుల్లో ఏపి

- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ విడుదల లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో ప్రగతి సాధిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. సరకు రవాణాలో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతల పనితీరుపై రూపొందించిన లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్ 2023ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం విడుదల చేసింది. లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్ 2023లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, చండీగఢ్, గుజరాత్ తొలి స్థానాల్లో ఉన్నాయి. సరకు రవాణా రంగంలో దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఎగుమతులు, ఆర్థిక వృద్ధికి అవసరమైన లాజిస్టికల్ సేవల్లో ఆయా రాష్ట్రాల సామర్థ్యాన్ని ఈ సూచిక తెలియజేస్తోంది. లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్ అచీవర్స్ తరువాత ఫాస్ట్ మూవర్స్ కేటగిరిలో కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్రాలు నిలిచాయి. గోవా, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు ఆస్పైరర్స్ కేటగిరీలో ఉన్నాయి. రాష్ట్రాల్లో సరకు రవాణా సేవలకు కల్పిస్తున్న అనుకూల పరిస్థితుల ఆధారంగా ఈ ర్యాంకింగ్ ఇచ్చింది.

కువైట్ అమీర్ షేక్ నవాఫ్ ఇక లేరు

దుబాయ్ : కువైట్ పాలక అమీర్ షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సాబా (86) శనివారం మరణించారు. చమురు సంపన్న దేశమైన కువైట్‌లోని అంతర్గత రాజకీయ వివాదాలను పరిష్కరించేందుకు ఆయన మూడేళ్లుగా కృషి చేస్తూ వచ్చారు. అధికారికంగా మృతి ప్రకటన వెలువడిన వెంటనే కువైట్ టెలివిజన్‌లో ఖురాన్ పఠించే కార్యక్రమాలు ప్రసారం చేశారు. ఈ విషాద వార్త తెలియగానే అరబ్, ఇస్లామిక్ దేశాలు, ఆయన మృతికి సంతాపం ప్రకటించగా, ప్రభుత్వం సంతాప దినాలు పాటిస్తోంది. ఆయన మృతికి కారణమేంటో అధికారులు వెల్లడించలేదు. కువైట్ యువరాజు షేక్ మిషాల్ అల్ అహ్మద్ అల్ జబర్ అల్ సాబాను కొత్త పాలకుడిగా ప్రకటించారు. నవంబరు చివరిలో షేక్ నవాఫ్‌ను ఆస్పత్రిలో చేర్చారు. అప్పటి నుండి ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగానే వుంది. రాజభవనంలో అంతర్గత అధికారిక పోరు సాగుతున్నందున కువైట్ నేతల ఆరోగ్యం ఎప్పుడూ సున్నితమైన విషయంగానే వుంటుంది.

సందడి చేద్దాం..!

పూల వనంలో పువ్వుల్లా
రండోయ్.. సందడి చేద్దాం

నాట్యం చేసే నెమళ్ళుల్లా
రండోయ్.. సందడి చేద్దాం

గానం చేసే కోయిలల్లా
రండోయ్.. సందడి చేద్దాం

మాటలు నేర్చిన చిలుకల్లా
రండోయ్.. సందడి చేద్దాం

పూలపై వాలే తుమ్మెదల్లా
రండోయ్.. సందడి చేద్దాం
చిటపట కురిసే చినుకుల్లా
రండోయ్..సందడి చేద్దాం

మిలమిల మెరిసే తారల్లా
రండోయ్..సందడి చేద్దాం

గలగల పారే సెలయేరుల్లా
రండోయ్..సందడి చేద్దాం

గబగబ బడికెళ్ళే పిల్లల్లా
రండోయ్..సందడి చేద్దాం

- కయ్యూరు బాలసుబ్రమణ్యం,
77802 77240.



కనిపెట్టండి చూద్దాం

పిల్లలూ, ఇక్కడ కొన్ని జంతువులు ఇచ్చాం. వాటి ఇంగ్లీషు పేర్లు, పక్కనే ఉన్న గజిబిజి అక్షరాల్లో ఉన్నాయి. ఆ వరుసల్లో నిలువు, అడ్డం, వంకరగా ఉన్న వాటి పేర్లను మీరు కనిపెట్టండి.

నేను గీసిన బొమ్మ

అశోక్,
8వ తరగతి,
జెడ్‌పిహెచ్ హవేళి ఘణపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఎన్‌టిఆర్ జిల్లా భవానీపురంలో తాళాలు పగులగొడుతున్న సిబ్బందిని అడ్డుకుంటున్న ఐద్వా నాయకులు

తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఒంటికాలిపై నిలుచుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మంత్రి మాటలు బేఖాతరు

- పలుచోట్ల ప్రతిఘటన
- కేసులు పెట్టిన అంగన్‌వాడీలు
- నాల్గవరోజూ కొనసాగిన ఆందోళనలు

తాళాలు పగలకొట్టడం మానని అధికారులు

ప్రజాశక్తి- యంత్రాంగం

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె నాల్గో రోజూ కొనసాగింది. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వ ప్రయత్నాలపై సర్వతా నిరసన వ్యక్తమవుతోంది. అంగన్‌వాడీల కేంద్రాల తాళాలు పగులగొట్టే చర్యలను అధికారులు శనివారం కూడా కొనసాగించారు. దీనికి ఎక్కడికక్కడ ప్రతిఘటన ఎదురైంది. దీంతో, పలు ప్రాంతాల్లో అధికారులు వెనుదిరిగారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టాలని ప్రభుత్వం చెప్పలేదని అంగన్‌వాడీ యూనియన్లతో చర్చల సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పినా దీనికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దీనిపై అంగన్‌వాడీలు పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు తగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలు తావిస్తోంది. మంత్రి ప్రకటనలో నిజమే ఉంటే చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని చోట్ల గ్రామ సచివాలయ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచినా తమ పిల్లలను తల్లిదండ్రులు ఎవరూ పంపలేదు. సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రజలు కోరుతున్నారు. అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో అందోళన కొనసాగించారు. వినూత్న రీతుల్లో నిరసన తెలిపారు. అనంతపురం కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరం వద్ద రోడ్డుపై బైటాయించి అమ్మోరుతల్లి వేషధారణలో నోట్లో వేపాకు పెట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మద్దతు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస మండలం మాకన్నపల్లి అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగులకొట్టేందుకు వెళ్లిన సచివాలయం మహిళా పోలీస్ రేఖారాణికి గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో, చేసేదిలేక కేంద్రం వద్ద చిన్న గది వద్దకు వెళ్లి తలుపులు తీసినట్లు ఫొటో తీసుకొని మహిళా పోలీసు వెనుదిరిగారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతుండగా స్థానికులు, సిఐటియు నాయకులు అడ్డుకున్నారు. గంపలగూడెం మండలం పెనుగొలనులోని మధ్య అంగన్‌వాడీ కేంద్రం తాళాన్ని అధికారులు పగలగొట్టారు. ఈ విషయం తెలిసి తిరువూరులో తహశీల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న ఆందోళనలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్త కె.లింగమ్మ స్పృహ కోల్పోయారు. ఆమెను సహచర కార్యకర్తలు, సిఐటియు నాయకులు తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 44వ డివిజన్ పరిధిలోని 221 నెంబర్ అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగులకొడుతున్న సచివాలయ సెక్రటరీ అధికారులను ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షులు కుండనాల శేషమణి ఆధ్వర్యంలో మహిళలు అడ్డుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బంగ్లా సర్కిల్ వద్ద గంటన్నరసేపు మానవహారంగా ఏర్పడ్డారు. దీంతో, కడప, పీలేరు, రాయచోటి బస్టాండ్ మూడు వైపులా సుమారు రెండు కిలో మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి.

లోకేష్ సంఘీభావం

అనకాపల్లి జిల్లాలో యువగళం పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మునగపాక లోని అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దాదాపు 15 నిమిషాల పాటు శిబిరంలో కూర్చొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. మరో మూడు నెలల్లో టిడిపి ప్రభుత్వం రాబోతుందని, అంగన్‌వాడీలకు పక్క రాష్ట్రంలో ఉన్న వేతనాలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

స్పీకర్‌కు వినతి

శ్రీకాకుళం జిల్లా పొందూరులో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను అంగన్‌వాడీలు కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తోన్న అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యతన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. పొన్నూరులో అంగన్‌వాడీ దీక్షా శిబిరాన్ని మాలమహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి.రాజారావు, తెనాలిలో బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, పల్నాడు జిల్లా నరసరావుపేట, చిలకలూరిపేటలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టీ, చిలకలూరిపేటలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ సందర్శించి మద్దతు తెలిపారు.

అంగన్‌వాడీ బాధ్యతలు మాకొద్దు

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇప్పటికే పనిభారంతో ఇబ్బంది పడుతున్న తమపై అంగన్ వాడీ కార్యాలయాల నిర్వహణ బాధ్యతలు కూడా మోపపవద్దని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు కె.అనూరాధ, ఎం.గురుస్వామి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే బిఎల్ఓ డ్యూటీలతో ఇబ్బంది పడుతున్నారని, అధికారుల వత్తిడి తట్టుకోలేక కొందరు ఉద్యోగాలకు రాజీనామా కూడా చేసి వెళ్తున్నారని తెలిపారు. దీనికితోడు అంగన్‌వాడీ కార్యాలయాల నిర్వహణ చూడా లనడం మరింత భారమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగల కొట్టి, నిర్వహణ బాధ్యతలు చూడాలంటూ అధికారులు తాజాగా జారీ చేసిన ఉత్తర్వులతో క్షేత్ర స్థాయిలో కలిసి పనిచేయాల్సిన అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.ఈ పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య కోరింది.

ప్రభుత్వ నిరంకుశ చర్యలు ఆపాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడి ఉద్యోగులకు జీతాలు పెంపు, గ్రాట్యూటీ వంటి న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా మొండి వైఖరి అవలంభిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిరంకుశ చర్యలు ఆపాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, ప్రధాన కార్యదర్శి కె ఉమమహేశ్వరరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడి కేంద్రాల తలుపులు బద్దలు కొట్టడాన్ని సచివాలయాల సిబ్బందితో తెరిపించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలుజీతం పెంచుతామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించడం భావ్యం కాదన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నాలుగేళ్లుగా అంగన్‌వాడీలు అందోళన చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఇప్పుడు ఏకంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడి ఉద్యోగుల పోరాటానికి అండగా మున్సిపల్ కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

Registrations open from **01 December 2023** till **30 December 2023**

ENTRY	AFCAT Entry	NCC Special Entry
BRANCHES	Flying/ Technical/ Weapon Systems/ Administration/ Logistics/ Accounts/ Education/ Meteorology	Flying (NCC Air Wing 'C' certificate is mandatory)

AFCAT Entry: Registration mandatory and online exam/ NCC Special Entry registration mandatory and no online exam
Aadhaar card is mandatory for online registration
Registrations starts from **01 December 2023**
For more details, refer to Employment News dated **25 November 2023** and for detailed notification visit our website **careerairforce.nic.in** and **afcat.cdac.in**

For updates, follow us on DISHA by Indian Air Force | careeriniaf | CareerinIAF

'DISHA' Cell, Air Headquarters, Vayu Bhawan, Motilal Nehru Marg, New Delhi - 110106 | Tel: 011-23013690 | Toll-free No.: 1800-11-2448 | E-mail: career.iaf@nic.in

cbc 10801/13/0015/2324

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68